PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 296 | విజయవాడ, శుక్రవారం 30 మే 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 30 May 2025 | Rs

వీసాల నిలిపివేతపై జోక్యం చేసుకోండి

- ముఖ్యమంత్రికి వి. శ్రీనివాసరావు లేఖ

2

ఎనిమిదేళ్ల తర్వాత ఫైనల్‌కు బెంగళూరు

- క్వాలిఫయర్-1లో పంజాబ్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపు

8

మహానాడు ముగింపు సభకు హాజరైన టిడిపి శ్రేణులు, ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న నారా చంద్రబాబునాయుడు

యువత బాధ్యత నాదే

- అందరి సంక్షేమమే లక్ష్యం
- వచ్చే మహానాడుకు భూ సమస్యలు పరిష్కారం
- మహానాడు ముగింపు సభలో చంద్రబాబు
- భారీగా తరలి వచ్చిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-ప్రత్యేక ప్రతినిధి (మహానాడు ప్రాంగణం, కడప)

రాష్ట్రంలోని యువతను అభివృద్ధిలోకి తీసుకువచ్చే బాధ్యత తనదే అని తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. మూడు రోజుల పాటు కడపలో జరిగిన మహానాడు గురువారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు పెద్దసంఖ్యలో టిడిపి శ్రేణులు తరలివచ్చాయి. బహిరంగ సభ నిర్వహించిన ప్రాంగణం కిక్కిరిసి పోయింది. సభా వేదికకు దారి తీసే రోడ్లన్నీ టిడిపి కార్యకర్తలతో నిండిపోయాయి. ప్రసంగంలో ఈ విషయాన్ని చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా ప్రస్తావించారు. 'అన్ని దారులు కడపకే దారి తీశాయి. తరలివచ్చిన శ్రేణులతో కడప దిగ్బంధమైంది. కడపలోని ప్రతి గడపలోనూ మార్పు కనిపిస్తోంది' అని అన్నారు. మహానాడు నిర్వహణ లోనూ, విజయవంతం చేయడంలోనూ యువతే కీలకపాత్ర పోషించారని చెప్పిన ఆయన యువతే తన బలమని, వారిని అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని చెప్పారు. యువశక్తికి అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేస్తారని తాను బలంగా నమ్ముతానని చెప్పారు. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్ది యువతకు ఉపాధి కల్పించడంతో పాటు వర్క్ ఫ్రమ్ హోం అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. మహానాడులో తీర్మానించిన ఆరు శాసనలతో నూతనత్వాన్ని, కొత్త నాయకత్వాన్ని ముందుకు తీసుకువచ్చినట్లు చెప్పారు. వచ్చే మహానాడు నాటికి రాష్ట్రంలో భూ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం భూమిని కేంద్రంగా చేసుకుని పెద్దఎత్తున దుర్మార్గాల కు పాల్పడిందన్నారు. . పేదలను దోచుకునేందుకు 22ఎను అస్త్రంగా చేసుకున్నారని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను తెచ్చామన్నారు. అభివృద్ధి సంక్షేమం- సంపద సృష్టి నిరంతరం చేస్తూ మెరుగైన జీవన ప్రమాణాలు అందిస్తామని చెప్పారు.

64 లక్షల మందికి రాష్ట్రంలో పింఛన్లు ఇస్తున్నామని, ఏడాదికి రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లు తెరిచామన్నారు.

క్లీన్, పాజిటివ్, ప్రోగ్రెసివ్ పాలిటిక్స్

ఆపరేషన్ సిందూర్ స్ఫూర్తితో రాష్ట్రంలో క్లీన్, పాజిటివ, ప్రోగ్రెసివ్ పాలిటిక్స్‌కు నాంది పలకాలని అన్నారు. ఉగ్రవాదులు దేశానికి ఎంత ప్రమాదమో, రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక ఉగ్రవాదులు సమాజానికి అంతకంటే ప్రమాదమని చెప్పారు. అటువంటి వారిని రాష్ట్రనుండి తరిమికొట్టాలన్నారు. అధికారం కోసం టిడిపి పుట్టాలేదని, ప్రజల జీవితాలు మార్చాలనేదే మన సిద్ధాంతమన్నారు. ఒక్కో ఇటుకా పేర్చుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మించే యజ్ఞం చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సి వర్గీకరణకు ఉమ్మడి రాష్ట్రంలో నాంది పలికింది తామేనన్నారు. టిడిపి అంటేనే బిసిల పార్టీ అని, వారే పార్టీకి వెన్నుముక అని పేర్కొన్నారు. వారి రాజకీయ,ఆర్థిక, సామాజిక, అభ్యున్నతికి ఎప్పుడూ పెద్దపీట వేస్తామన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఢిల్లీలో పరపతి పెరిగిందని చెప్పారు. కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. 2027 డిసెంబర్‌లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత తనదేనని ప్రకటించారు. విశాఖస్టీల్ సెంటిమెంట్ మిగతా 2లో

జనాభా కోసం జనాభిప్రాయం

- 1 నుండి 20 రోజుల పాటు నిర్వహణ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

జనాభా విధానాన్ని రూపొందించేందుకు ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు టిడిపి కూటమి నేతలు రాష్ట్రంలో జనాభాను పెంచాల్సిన అవసరం ఉందని చెబుతున్న సంగతి తెలిసింది. ఎక్కువ మంది పిల్లల్ని కనాలని సిఎం ప్రజలకు పిలుపునిస్తున్నారు. అదే సమయంలో, రాష్ట్రంలో మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం, పిల్లల భవిష్యతు తదితర అంశాలపై అనేక ప్రశ్నలు ముందుకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జనాభా పెరుగుదల ఆవశ్యకతపై విస్తృతంగా ప్రచా రం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిసోంది. దీనిలో భాగంగా ఇప్పటికే ఒక సెమినార్‌ను నిర్వహించిన ప్రణాళికశాఖ ఇప్పుడు ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు నిర్ణయించింది. జూన్ ఒకటి నుంచి ఇరవై రోజులపాటు వివిధ స్థాయిల్లో అభిప్రాయాలను సేకరించేందుకు కసరత్తు చేస్తోంది, వీలయినంత వరకుమొబైల్ ఫోన్లకు సంక్షిప్త సమాచార మెసేజ్‌ల ద్వారా కూడా అభిప్రాయాలను కోరాలని నిర్ణయించింది. దీనికోసం ప్రత్యేకంగా ఏడెనిమిది ప్రశ్నలతో ఒక ప్రశ్నావళిని కూడా సిద్ధం చేశారు. ఈ మొత్తం అంశాలను క్రోడీకరించే బాధ్యతను వైద్య ఆరోగ్యశాఖ, మహిళా సంక్షేమ శాఖలకు అప్పగించినట్లు అధికారులు చెబుతున్నారు. కుటుంబంలో ఒకరు తప్పితే ఇద్దరు మాత్రమే పిల్లలు ఉన్న నేపథ్యంలో జనాభా పెంపు ప్రయత్నాల వల్ల నెలకొనే ప్రభావాలపై ప్రశ్నావళిలో తెలుసుకోవాలని భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితి, ఎక్కువ మంది పిల్లలు ఉంటే వారికి కలిగే ఇబ్బందులు, వాటిని పరిష్కరించాలంటే ప్రభుత్వం నుంచి వారు కోరుకునే సౌకర్యాలు వంటివి ప్రశ్నావళిలో ఉన్నట్లు తెలిసింది.

క్యూఆర్ కోడ్‌లతో సేకరణ

ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు కూఆర్ కోడ్‌లతో కూడిన పోస్టర్లను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. మొబైల్ ద్వారా వీటిని స్కాన్ చేసి తమతమ అభిప్రాయాలను వెల్లడించాలని ప్రజలకు పిలుపునిస్తున్నారు. అలాగే గ్రూప్ మెసేజ్ విధానం ద్వారా ప్రజల సెల్‌ఫోన్లకు సంక్షిప్త సమాచారం పంపించాలని కూడా నిర్ణయించారు. దీనికోసం వివిధ నెట్‌వర్క్ ఆపరేటర్లతో కూడా సంప్రదించినట్లు సమాచారం. ఈ అభిప్రాయ సేకరణ తరువాత మరో వర్క్‌షాపును నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

పిఎస్ఆర్‌కు కఠిన షరతులతో బెయిల్

- ఉత్తర్వులు వెలువరిస్తామన్న హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

సినీనటి కాదంబరి జత్వానీ ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు పెట్టిన కేసులో సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులుకు బెయిల్ మంజూరుకు కఠిన షరతులు విధిస్తామని హైకోర్టు ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు చెప్పారు. జత్వానీపై వ్యాపారవేత్త విద్యాసాగర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసు తప్పుడు కేసని పోలీసులు చెప్పడాన్ని తీవ్రంగా ఆక్షేపించింది. పోలీసులు కేసు నమోదు వరకే వాళ్ల విధి అని, ఏది తప్పుడు కేసో, ఏది అసలైన కేసో తేల్చాల్సింది కోర్టులని చెప్పింది. ఒక నిందితుడు తమపై పోలీసులు కేసు పెట్టినందుకు, తిరిగి ఆ పోలీసులపై కేసు పెట్టుకుంటూపోతే అంతే ఉండదని అభిప్రాయపడింది. వందల సంఖ్యలో సాక్షులను విచారించేందుకు ఇదేమీ రాజీవ్ గాంధీ హత్య కేసు కాదని వ్యాఖ్యానించింది. జత్వానీ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిఎస్ఆర్ ఆంజనేయులు దాఖలు చేసిన వ్యాజ్యాన్ని గురువారం హైకోర్టు విచారించింది.

ట్రంప్ సర్కారుకు షాక్!

- సుంకాలు చట్ట విరుద్ధమన్న అమెరికా ఫెడరల్ కోర్టు
- టారిఫ్ పెంపును తక్షణం నిలిపివేస్తూ ఆదేశాలు

న్యూయార్క్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వాణిజ్య న్యాయస్థానంలో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. పలు దేశాలపై ఆయన ప్రభుత్వం విధించిన సుంకాలు చట్టవిరుద్ధమైనవంటూ ఫెడరల్ కోర్టు బుధవారం తీర్పు చెప్పింది. వాణిజ్య భాగస్వాములపై ఏకపక్షంగా దిగుమతి సుంకాలు విధించి అధికారాలను అతిక్రమించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. సుంకాల పెంపును తక్షణమే నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై పది రోజులలో స్పందించాలంటూ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాలకు సంబంధించిన సివిల్ దావాలను చేపట్టే న్యూయార్క్‌లోని అమెరికా ఫెడరల్ కోర్టు ఈ కీలక తీర్పునిచ్చింది. ఇతర దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించడానికి అమెరికా రాజ్యాంగం ప్రతినిధి సభకు విస్తృత అధికారాలు కట్టబెట్టిందని, అధ్యక్షుడు తన అత్యవసర అధికారాలను ఉపయోగించి వాటిని తోసిపుచ్చలేరని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సుంకాల విషయంలో అధ్యక్షుడు తన విశేషాధికారాన్ని ఉపయోగించుకోవడాన్ని చట్టం అనుమతించదని ముగ్గురు న్యాయమూర్తులతో ఏర్పడిన ప్యానెల్ స్పష్టం చేసింది. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఐఇఇపిఎ) కింద జనవరి నుండి ట్రంప్ విధించిన టారిఫ్ ఆదేశాలను న్యాయస్థానం కొట్టివేసింది. సుంకాలను ఎదుర్కొంటున్న దేశాల నుండి వస్తువులను దిగుమతి చేసుకుంటున్న ఐదు చిన్న వ్యాపార సంస్థల తరపున లిబర్టీ జస్టిస్ సెంటర్ ఒక వ్యాజ్యాన్ని, అమెరికాలోని 12 రాష్ట్రాలు రెండో వ్యాజ్యాన్ని దాఖలు చేశాయి. మరో ఐదు వ్యాజ్యాలు కోర్టులో పెండింగులో ఉన్నాయి.

ట్రంప్ సర్కార్ అప్పీల్

వాణిజ్య న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై ట్రంప్ ప్రభుత్వం వెంటనే స్పందిస్తూ దానికి వ్యతిరేకంగా అప్పీలు చేసింది. వాణిజ్య అసమానతలు సంక్షోభానికి దారి తీస్తాయని శ్వేతసౌధం ప్రతినిధి కుష్ దేశాయ్ వ్యాఖ్యానించారు.

పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు

- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, నెల్లూరు, వైఎస్ఆర్ కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. మరోవైపు ఉపరితల ద్రోణి ప్రభావంతో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమలో ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ పేర్కొంది. ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల పడే అవకాశం ఉందని, మరికొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది.

కూల్చివేతలు ఆపాలి

- బుల్డోజర్ విధానానికి వ్యతిరేకంగా వామపక్షాల ఆందోళన
- ఇది రాజ్యాంగం, మానవ హక్కుల ఉల్లంఘన : బృందాకరత్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీలో బలవంతపు కూల్చివేతలు ఆపాలని వామపక్షాల నేతలు డిమాండ్ చేశారు. గురువారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద వామపక్ష పార్టీలు, ప్రజా సంస్థల ఉమ్మడి వేదిక 'ఆవాస్ అధికార్ జన్ ఆందోళన్' ఆధ్వర్యాన ఆందోళన నిర్వహించారు. బిజెపి నేతృత్వంలోని ఢిల్లీ, కేంద్ర ప్రభుత్వాలు చేపడుతున్న బలవంతపు కూల్చివేత, తొలగింపు డ్రైవ్‌పై ఢిల్లీ కార్మికవర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సిపిఎం సీనియర్ నాయకులు బృందా కరత్ మాట్లాడుతూ.. 'ఢిల్లీలోని శ్రామిక పేదలకు బిజెపి 'జహాన్ ఝుగ్గీ, వాహాన్ మకాన్ (గుడిసె ఎక్కడ ఉందో, అక్కడే ఇళ్లు)' హామీ ఇచ్చింది. ఇళ్లు ఇవ్వలేదు, ఇప్పుడు పునరావాసం లేకుండా మురికివాడలను కూల్చేస్తున్నారు. ఇది బిజెపి ప్రభుత్వ పేదల వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాన్ని బహిర్గతం చేస్తుంది' అని విమర్శించారు. 'లక్షలాది మందిని నివాసాలు నుండి బయటకు గెంటివేయడం ద్వారా వారిని అభద్రత, నిరుద్యోగం, నిరాశ్రయుల వైపు నెట్టివేస్తున్నారు. ఇది రాజ్యాంగం, మానవ హక్కుల ప్రత్యక్ష ఉల్లంఘన. అక్రమ కూల్చివేతలు, బలవంతపు తొలగింపులను వెంటనే ఆపాలి' అని ఆమె డిమాండ్ చేశారు. పునరావాసం లేకుండా నిర్వాసితులైన కుటుంబాలకు పరిహారం లేదా ప్రత్యామ్నాయ వసతి కల్పించాలని అన్నారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సుందరీకరణ పేరుతో ప్రభుత్వాలు మురికివాడలను కూల్చివేసే పనిని సిపిఎం ఢిల్లీ కార్యదర్శి అనురాగ్ సక్సేనా తీవ్రంగా ఖండించారు. వారి డిమాండ్లను అంగీకరించకపోతే, మురికివాడలను కూల్చివేసే పనిని వెంటనే ఆపకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె నారాయణ (సిపిఐ), కేహర్ సింగ్, సుచేతా డే (సిపిఐఎంఎల్), శత్రుజిత్ సింగ్ (ఆర్ఎస్‌పి), బిర్జు నాయక్ (సిజిపిఐ), హరికృష్ణ (ఫార్వర్డ్ బ్లాక్), సామాజిక సంస్థల కార్యకర్తలు, వామపక్షాల నాయకులు పాల్గొన్నారు.

బాధితురాలితో కరచాలనం చేస్తున్న బృందాకరత్

వృద్ధి 6.5 శాతమే..

- టారిఫ్‌లతో మార్కెట్లలో అస్థిరత
- ఆరేళ్ల గరిష్టానికి నకిలీ నోట్లు
- ఆర్‌బిఐ వార్షిక నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 6.5 శాతంగా ఉండొచ్చని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) అంచనా వేసింది. మార్కెట్ అస్థిరతలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య ఆందోళనలు, సరఫరా గొలుసుల అంతరాయాలు, వాతావరణ ప్రేరిత అనిశ్చితులు తదితర అంశాలు ద్రవ్యోల్బణంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపింది. అయినప్పటికీ 2025-26లో భారత ఆర్థిక వ్యవస్థ దృక్పథం ఆశాజనకంగానే ఉందని పేర్కొంది.

ఆర్‌బిఐ నివేదిక ప్రకారం... 2024-25లో దేశంలో అనేక ఆర్థిక ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ.. ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉంది. 2025-26లో వ్యవసాయ రంగానికి సానుకూల అవకాశాలు కనిపిస్తున్నాయి. నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ముందుగా రావడం అనుకూలించే అవకాశముంది. టారిఫ్ విధాన పరిణామాలు ఆర్థిక మార్కెట్లలో అప్పుడప్పుడు అస్థిరతలకు దారితీయవచ్చు. నేషనల్ మాన్యుఫ్యాక్చరింగ్ మిషన్, మేక్ ఇన్ ఇండియా వంటివి తయారీ రంగాన్ని బలపర్చడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

విదేశీ మారకం నిల్వలు రూ.57 లక్షల కోట్లు

గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో రిజర్వ్ బ్యాంక్ రికార్డ్ స్థాయిలో 57 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయడం ద్వారా మిగతా 7లో

లోకేష్‌కు పార్టీ పగ్గాలు?

టిడిపిలో పెరుగుతున్న డిమాండ్

త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించే అవకాశం

ప్రజాశక్తి-మహానాడు ప్రాంగణం

టిడిపి పగ్గాలు లోకేష్‌కు అప్పగించాలని ఆ పార్టీలో డిమాండ్ పెరుగుతుంది.. టిడిపి స్థాపించిన ఎన్టీఆర్ 1995 వరకు అధ్యక్షులుగా ఉన్నారు. 1995 నుంచి చంద్రబాబు కొనసాగుతున్నారు. కడపలో జరిగిన మహానాడులో కూడా మరోసారి ఎన్నికయ్యారు. మూడోతరంలో పార్టీ పగ్గాలు లోకేష్‌కు అప్పగించాలనే డిమాండ్ పార్టీలో పెరుగుతోంది. దీంతో మహానాడు ముగిసిన తరువాత పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేసే సమయంలోనే లోకేష్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఈ మేరకు బాబు నుండి సంకేతాలు అందాయని, మహానాడులో ఆయన లోకేష్ పోషించిన పాత్రకూడా దీనికి సంకేతమని టిడిపి సీనియర్లు చెబుతున్నారు. చంద్రబాబు ఎక్కువగా ప్రభుత్వ కార్యాకలాపాల్లో నిమగ్నమవుతున్నారని, పార్టీకి సమయం కేటాయించలేకపోతున్నారనే భావన పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఉంది.పార్టీ కార్యకర్తలను పట్టించుకోకపోవడం వల్లే 2019 ఎన్నికల్లో ఓడిపోయామనే అభిప్రాయం ఉంది. 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీకి కచ్చితంగా సమయం కేటాయిస్తామని చెప్పిన చంద్రబాబు ఆచరణలో చూపించలేకపోతున్నారని అంటున్నారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో ప్రతి శనివారం పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. తొలి నాళ్లల్లో ఇది నడిచినా తరువాత సమయం కేటాయించలేకపోతున్నారు. దీంతో పార్టీకి, ఆయనకు దూరం పెరుగుతుందనే భావన నేతల్లో ఉంది.దీంతో పార్టీ పగ్గాలు లోకేష్‌కు అప్పగించాలనే డిమాండ్ పెరుగుతోంది. ఇప్పటికే లోకేష్ ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ కీలకంగా

మహానాడులో లోకేష్ అభివాదం..

వ్యవహరిస్తున్నారు. పార్టీ వ్యవహారాలను చంద్రబాబు పర్యవేక్షిస్తున్నప్పటికీ, క్రియాశీల వ్యవహారాలన్నీ లోకేష్‌కు అప్పగిస్తే పార్టీ పటిష్టంగా ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం లోకేష్ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాతో పాటు కార్యకర్తల సంక్షేమ నిధి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ మహానాడులో నా తెలుగు కుటుంబం పేరుతో ఆరు శాసనాలను లోకేష్ ప్రతిపాదించారు. ఈ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మహానాడులో కూడా తీర్మానించారు. ప్రతిపక్షంలో చేసిన యువగళం పాదయాత్ర పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఉపయోగపడిందని భావన పార్టీలో ఉంది. కడపలో జరుగుతున్న మహానాడులో లోకేష్‌కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగిస్తారని అందరూ ఎదురుచూశారు. అయితే మహానాడులో అధ్యకుడి ఎన్నిక మాత్రమే ఉంటుందని, మిగిలిన నియమాకాలు పార్టీ అధ్యక్షుడు చేస్తారని నేతలు చెబుతున్నారు.

మోడీ.. బాబు.. పవన్‌లు అభివృద్ధి చేస్తున్నారు

- మహానాడులో నారా లోకేష్

ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహకారంతో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మహానాడు ముగింపు సందర్భంగా గురువారం కడపలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఈ కృషి ఆగదని చెప్పారు. రాష్ట్ర ప్రజల ముఖాల్లో చిరునవ్వు, సంతోషమే లక్ష్యంగా సాగుతున్న ఈ కృషికి చిన్న చిన్న సమస్యలు ఆటంకం కాకూడదని అన్నారు కూటమి అన్న తరువాత ఆ తరహా సమస్యలు ఉంటాయని, కాని అందరిని కలుపుకుపోవాలని సూచించారు. ఇగోలు పక్కన పెట్టి పనిచేయాలని అన్నారు. సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కరించుకోవాలని, కుదరని పక్షంలో తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. నామినేటెడ్ పదవులన్నీ ఒక్క పద్ధతి ప్రకారం ఇస్తున్నామని చెప్పారు. పార్టీలో సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తూనే పనిచేసేవారిని ప్రోత్సాహిస్తానని అన్నారు. మహానాడులో ఏకగ్రీవంగా ఆమోదించిన ఆరుశాసనాలను ప్రతి కార్యకర్త శ్వాసగా భావించి చిత్తశుద్ధితో అమలుకు కృషి చేయాలన్నారు. వైసిపి నేతలు చేసిన తప్పులు చేయకూడదని చెప్పారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలు అమలులోకి వస్తాయన్నారు.

స్తంభించిన ట్రాఫిక్

ట్రాక్టర్ పై కార్యకర్తల జోష్...

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మహానాడు నుంచి ప్రత్యేక ప్రతినిధి

ప్రజల ఆకాంక్షలు, ఆశలకు అనుగుణంగా రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ పాలన సాగుతుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ నా తెలుగు కుటుంబం పేరుతో రూపొందించిన ఆరు శాసనాలు రాష్ట్ర భవిష్యత్ మార్పునకు దోహదం చేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి మూల సిద్ధాంతాల నుంచి రూపొందించినవే ఆరు శాసనాలు అని పేర్కొన్నారు వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి అవినీతి కేసులో శిక్షలు పడకుండా తప్పించుకునేందుకు తన రాజకీయ అధికారాన్ని అడ్డంపెట్టుకుని ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అయితే న్యాయవ్యవస్థపైన తమకు పూర్తి స్థాయి నమ్మకముందని చెప్పారు. న్యాయం జరగడంలో ఆలస్యం జరగవచ్చునేమోగాని శిక్ష తప్పదని చెప్పారు. గాలి జనార్ధన్‌రెడ్డికి జరిగిన శాస్తే వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి జరుగుతుందని తెలిపారు.

సిమ అంటే శ్రీ సిటీ.. కియా : వంగలపూడి అనిత

రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాయలసీమ అంటే బాంబులు, కత్తులు అనే అపవాదును పొగొట్టే విధంగా టిడిపి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. రాయలసీమ అంటే శ్రీ సిటి, కియా అనే విధంగా మార్పు తీసుకొస్తోందన్నారు. వైసిపి హయంలో ఈ ప్రాంతంలో పచ్చచొక్కా వేసుకుంటే కూడా కక్ష సాధింపు ఉండేదని చెప్పారు. అటువంటి చోటనే నెగ్గి ఇంత పెద్దఎత్తున మహానాడును విజయవంతంగా నిర్వహించి చూపించారన్నారు. యువనాయకుడు నారాలోకేశ్‌ను అనేక అవమానాలు చేయడమే కాకుండా ఆయన తండ్రి నారా చంద్రబాబునాయుడును జైలుకు పంపించి భయపెట్టే ప్రయత్నం చేసారని చెప్పారు. అయితే వాటన్నింటినీ భరించి ఎదురించి నిలబడటం జరిగిందన్నారు.

హామీలు అమలు చేస్తున్నాం : సవితమ్మ

వైఎస్ఆర్ కడప జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మాట్లాడుతూ తన పార్టీ పని అయిపోందని అర్ధమై, పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని యెద్దేవ చేశారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతోందన్నారు. సూపర్ సిక్స్‌యే కాకుండా ఇవ్వనటువంటి హామీలను అమలు చేయబోతున్నట్లు తెలిపారు.

కడప జిల్లా అభివృద్ధికి అడుగులు : రాంప్రసాద్ రెడ్డి

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి హయంలో భూకబ్జాలు, హింసే ఉండేదని చెప్పారు. వైఎస్.కుటుంబాన్ని నమ్ము కున్న ఇంతకాలం ఉన్న వరరాజులరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, తమ కుటుంబాలకు మిగిలింది హింసేనని చెప్పారు. నమ్మకానికి ప్రతీక చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ఆయన హయంలో కడప జిల్లా అభివృద్ధి అడుగులు పడుతున్నాయని తెలిపారు.

ప్రజల నమ్మకంతో ... రెడప్పగారి మాధవి

కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తాను మహిళను అని కూడా చూడకుండా అనేక రకాల మాటలతో అవమానపరిచే విధంగా వైసిపి నేతలు మాట్లాడారని గుర్తుచేశారు. ఇంటికొస్తామని బెదిరించారన్నారు. ఇప్పుడు ఒక్క టిడిపి కార్యకర్తను టచ్ చేసినా ఫలితం వేరే విధంగా ఉంటుందని హెచ్చరించారు. ఇక్కడి ప్రజలు తమపైనా టిడిపిపైనా నమ్మకంతో గెలిపించారని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. కడప నగరంలో దాహార్తిని తీర్చేందుకు నిధులు విడుదల చేయాలని ఈసందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కోరారు.

బాలుడి ఉత్సాహం...

బహిరంగ సభలో ఆసక్తికర దృశ్యాలు

- వేదికపై ఉన్న జలీల్ ఖాన్ మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో ఎండదెబ్బకు నీరసించడంతో అక్కడే ఉన్న వాలంటీర్లు ఆయన ఆస్పత్రికి తరలించారు.
- టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మధ్యాహ్నం 3.02 గంటలకు కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ వేదికపైకి వచ్చారు. అదే సమయంలో వేదికపై ఉన్న నాయకులందరి దగ్గరకు వెళ్లి పేరుపేరునా పలకరించారు.
- మహానాడు విజయవంతంగా ఏర్పాటు చేశావని చంద్రబాబు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు రెడ్డిని అభినందించారు. దీంతో శ్రీనివాసులు రెడ్డి చంద్రబాబును హత్తుకొని భావోద్వేగానికి గురయ్యారు. వేదికపై ఉన్న లోకేష్‌తో పాటు పాటు మిగిలిన నాయకులు ఆయన్ను ఓదర్చారు.
- చంద్రబాబు వేదికపై ఉన్న సమయంలో డ్రోన్ ఆయనకు దగ్గరగా వెళ్లింది. అనంతరం భద్రత సిబ్బంది డ్రోన్‌ను వేదిక దగ్గరలోకి రానివ్వకుండా చర్యలు తీసుకున్నారు.
- సభకు వచ్చిన కార్యకర్తలకు జిల్లాల వారీగా భోజనాలు ఏర్పాటు చేశారు.
- సభ జరుగుతున్న సమయంలో ఒక మహిళ కార్యకర్త సమస్యలతో కూడిన అర్జీని వేదికపై ఉన్న చంద్రబాబు, లోకేష్‌కు ఇచ్చేందుకు ప్రయత్నం చేశారు. అక్కడ ఉన్న భద్రత సిబ్బంది లోకేష్‌కు చెప్పడంతో వారి ద్వారా అర్జీని తెప్పించుకున్నారు.
- ప్రతి మహానాడు కూడా అనుకున్న సమయానికి కొంత ఆలస్యంగా ప్రారంభమై, ఆలస్యంగా ముగిసేది. అయితే ఈ సారి అనుకున్న సమయానికే ప్రారంభించి సకాలంలో ముగించారు. చంద్రబాబు నాయుడి ఢిల్లీ పర్యటన ఉండటం కూడా దీనికి కారణం.
- కార్యక్రమం చివరలో కోడూరు నుంచి సైకిల్‌పై వచ్చిన టిడిపి కార్యకర్తలను చంద్రబాబు సన్మానించారు.

దేశ సార్వభౌమత్వం.. మతసామరస్యం కాపాడాలి

- కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని 'జక్కా' ఆచరణలో పెట్టారు: వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

దేశ సార్వభౌమత్వం...మత సామరస్యం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టిన గొప్ప నాయకుడు జక్కా వెంకయ్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి.వి. శ్రీనివాసరావు అన్నారు. 'పహల్గాం ఉగ్రదాడి– తదనంతర పరిణామాలు' అనే అంశంపై గురువారం నెల్లూరులోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జక్కా వెంకయ్య ఏడవ వర్ధంతి సందర్భంగా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి , అనేక పోరాటాలు నిర్వహించిన గొప్ప వ్యక్తి జక్కా వెంకయ్య అని కొనియాడారు. ఒకప్పుడు ఒకరో, ఇద్దరో ఉన్న పార్టీని వందలాది మంది నాయకులు, కార్యకర్తలను తయారు చేయడంతో ఆయన చేసిన కృషి మరవలేనిదన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న వి. శ్రీనివాసరావు, పక్కన రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు

వ్యవసాయ కార్మికులు, కార్మికులు, కర్షకులు, మతసామరస్యం, సారా ఉద్యమంలో ఆయన నిర్వహించిన పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. మన మధ్య ఆయన లేకపోయినా అనేక మంది నాయకులను తయారుచేసి, కమ్యూనిస్టు పార్టీని బలమైన రాజకీయపార్టీగా తీర్చిదిద్దారన్నారు. పహల్గాంలో ఉగ్రదాడి తరువాత దేశంలో మతవిద్వేషాలు రెచ్చగొట్టాలని బిజెపి, మోడీ చూశారని వివరించారు. దాడి జరిగిన వెంటనే పాట్నా వెళ్లి రాజకీయ ఉపన్యాసం చేశారని, ఉగ్రదాడిలో మృతి చెందిన ఒక్క కుటుంబాన్ని కూడా మోడీ పరామర్శించలేదన్నారు. ఉగ్రదాడి జరిగిన తర్వాత మే 2న అమరావతి వచ్చారని, ఉగ్రదాడి గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు. దేశం అంతా కులం, మతంతో నిమిత్తం లేకుండా ఐక్యంగా ఉండాలని కోరుతుంటే, ఆర్ఎస్ఎస్, బిజెపి మాత్రం మతసామరస్యాన్ని విచ్ఛినం చేయడానికి చూస్తున్నాయని విమర్శించారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నది అమెరికా అని , అఫ్ఘానిస్తాన్‌లో కమ్యూనిస్టు ప్రభుత్వం ఉన్న సమయంలో పాకిస్తాన్ ఉగ్రవాదాలను ఉసిగొలిపి కమ్యూనిస్టు పార్టీని అమెరికా దెబ్బతీసిందన్నారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఒక్క ఉగ్రవాదిని కూడా పట్టుకోలేదన్నారు. పాకిస్తాన్‌పై ఒత్తిడి తీసుకురావాలని, ప్రపంచంలో ఒంటరి చేయాలని పార్లమెంట్‌ను ప్రత్యేకంగా సమావేశ పరిచి ఉగ్రదాడి విషయం గురించి మాట్లాడాలని సిపిఎం చెప్పిందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ.. జక్కా వెంకయ్య నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి పునాది వేశారన్నారు. ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పార్టీని నిర్మించారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కె. అజయ్‌కుమార్, గోగుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

యువత బాధ్యత నాదే

మొదటిపేజీ తరువాయి

కాపాడినట్లు, రైల్వేజోన్ ఏర్పాటయ్యేలా చూసినట్లు చెప్పారు. జూన్ 21న విశాఖలో 5 లక్షలతో యోగా చేయబోతున్నారని, ఇది ప్రపంచ రికార్డు అని వెల్లడించారు.

రాష్ట్రానికి మణిహారంగా రాయలసీమ

రాయలసీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తానని చంద్రబాబుచెప్పారు. సీమ అభివృద్ధికి ప్రత్యేక బ్లూప్రింట్ తన దగ్గర ఉందన్నారు. విద్యాసంస్థలు, ఇరిగేషన్, హార్టికల్చర్, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, టూరిజం, పారిశ్రామిక కారిడార్లులతో సీమలో ఏ జిల్లాకు ఏం చెయ్యాలో పక్కా ప్రణాళిక తన వద్ద ఉందన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్‌కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామన్నారు. జూన్ 12లోపు కడపలో స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభిస్తామన్నారు. సీమలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తామన్నారు. కడప హజ్‌హౌస్‌ను 6 నెలల్లో పూర్తిచేస్తామన్నారు.అన్నమయ్య ప్రాజెక్టును కట్టే బాధ్యత తీసుకుంటామన్నారు.

కడప టిడిపి అడ్డా

కడప టిడిపి అడ్డా అని నిరూపించడానికే ఇక్కడకు వచ్చామని, ఈ మహానాడు విజయవంతమైందన్నారు. జనసముద్రంతో కడప నిండిపోయిందని, ఎక్కడ చూసినా తెలుగు తమ్ముళ్లు, ఆడబిడ్డలేనని చెప్పారు. తన జీవితంలోఎన్నడూ చూడని మహానాడును ఈ రోజు చూశానని చెప్పారు. ఇప్పటి నుంచి కష్టపడితే ఉమ్మడి కడప జిల్లాలో పది నియోజకవర్గాలు గెలవడం సాధ్యమవుతుందన్నారు.

గండికోటను పర్యాటకంగా తీర్చిదిద్దుతాం

- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్ (వైఎస్ఆర్ కడప జిల్లా)

అమెరికాలోని గ్రాండ్ కెన్యాన్ కంటే అద్భుతమైన కట్టడం గండికోట, గండికోట లోయ అని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. వైఎస్ఆర్ కడప జిల్లాలోని గండికోటను స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి ఆయన గురువారం సందర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మాధవరాయ స్వామి దేవాలయంలో విగ్రహం లేదని తనకు ఇప్పుడే తెలిసిందని, అవసరమైతే విగ్రహం తెప్పిస్తానని, లేకుంటే విగ్రహ పునఃప్రతిష్ట చేయిస్తానని తెలిపారు. గండికోటను దృష్టిలో పెట్టుకొని టూరిజం అభివృద్ధికి రూ.78 కోట్లు విడుదల చేయించామన్నారు. ఆ మేరకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. అమెరికాలోని గ్రాండ్ కెన్యాన్‌కు కూడా ఇలాంటి నది లోయ లేదన్నారు. గండికోట టూరిజంతో రాయలసీమ అభివద్ధి చెందుతుందని తెలిపారు. ఐదేళ్లకాలంలో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఈ ప్రాంతానికి ఏమైనా చేశారా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు టిడిపి కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులను గుర్తుపెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ఆదిమూలపు సాయిశ్రీ, గండికోట సర్పంచ్ కె.గురు ఈశ్వర్, ఆర్కియాలజీ అధికారులు, రెవెన్యూ అధికారులు, పాల్గొన్నారు.

మద్దతు ధరలు కంటి తుడుపు చర్యే

- ఎపి కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం పంటలకు ప్రకటించిన మద్దతు ధరలు రైతులకు కంటి తుడుపు చర్యగా ఉన్నట్లు భావిస్తున్నట్లు ఎపి కౌలు రైతు సంఘం పేర్కొంది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేరళ, చత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కొంత వివిధ పంటలకు బోనస్ ఇచ్చేటట్లు కొంత చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ ఏడాది పెట్టుబడులు 10 నుంచి 15 శాతం పెరిగాయని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు పెరిగిన పెట్టుబడులను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించలేదన్నారు. ప్రధానమైన వరి పంట క్వింటాకు రూ.69 అంటే 3 శాతం పెంచడం అన్యాయమన్నారు. మిగిలిన అనేక పంటలకు కేవలం 5, 6 శాతం పెంచగా, కొన్ని పంటలకు ఒక్క శాతం కూడా పెంచలేదన్నారు.

స్పౌజ్ కేటగిరిలో 71,380 మందికి పెన్షన్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో స్పౌజ్ కేటగిరిలో 71,380 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సిఇఒ కరుణ గురువారం ఆదేశాలు జారీ చేశారు.

ఎన్‌టిఆర్ పెన్షన్ స్కీంలో భాగంగా కుటుంబంలో భార్యాభర్తల్లో ఒకరు పెన్షన్ తీసుకుంటూ మరణిస్తే, ఆ కుటుంబంలో మరొకరికి పెన్షన్ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం గతేడాది నవంబరులో ప్రకటించిన విషయం విధితమే. ఈ క్రమంలో వచ్చే నెల నుంచి 71,380 మందికి పెన్షన్ మంజూరు చేశారు. ఈ పెన్షన్లు జూన్ 12వ తేదీన అందజేయనున్నట్లు సెర్ప్ ప్రకటించింది.

అణచివేతతో పోరాటాలను ఆపలేరు

- సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్
- పదో రోజుకు ఉక్కు కాంట్రాక్టు కార్మికుల సమ్మె
- నాయకులపై అక్రమ కేసులు బనాయించిన ప్రభుత్వం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

పోరాటాలను అణచివేయాలన్న దుర్మార్గపు ఆలోచనలతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తోన్న కుట్రలకు భయపడేది లేదని, ఉక్కు సమ్మెను ఆపలేరని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ అన్నారు. అక్రమ తొలగింపులను నిరసిస్తూ స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె గురువారానికి 10వ రోజుకు చేరుకుంది. విధులను బహిష్కరించి కూర్మన్నపాలెం కూడలికి చేరుకున్న కాంట్రాక్టు కార్మికులు దీక్షా శిబిరం వద్ద తమ ఆందోళనను కొనసాగించారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తొలగించిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకునే వరకూ, కొత్తగా ఎవరినీ తొలగించబోమని స్పష్టమైన ప్రకటన చేసే వరకూ పోరాటం ఆగదన్నారు. కార్మికుల పక్షాల పోరాడుతున్న వారిపై అక్రమ కేసులు బనాయించడాన్ని ఖండించారు. కార్యక్రమంలో విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు, 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, పబ్లిక్ సెక్టార్ కో ఆర్డినేషన్ కమిటీ కో-కన్వీనర్ కుమారమంగళం, స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ తదితరులు పాల్గొన్నారు. ఉక్కు కాంట్రాక్టు కార్మికుల పోరాటానికి ఎస్‌ఎఫ్ఐ నాయకులు సాయి తేజ, ఎపిఎఫ్‌టియు నాయకులు దేవా తదితరులు సంఘీభావం తెలిపారు.

నాయకులపై అక్రమ కేసులు బనాయింపు

స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపునకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారిపై పోలీసులు అక్రమ కేసులు బనాయించారు. జివిఎంసి 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్, స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ, నాయకులు ఆర్‌టి.రాజు, వివి.రమణ, సిపిఐ నాయకులు సత్యనారాయణపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ప్రభుత్వ, పోలీసు తీరును సిఐటియు, ఉక్కు కార్మిక సంఘాలు ఖండించాయి.

వీసాల నిలిపివేతపై జోక్యం చేసుకోండి

- సిఎంకు వి. శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమెరికా వెళ్లే విద్యార్థుల వీసాలు తాత్కాలికంగా నిలిపేయడం, సోషల్ మీడియా అకౌంట్ల తనిఖీ తదితర నిబంధనలను తొలగించేలా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని కేంద్రంపై ఒత్తిడిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు గురువారం ఆయన లేఖ రాశారు. భారతదేశం నుండి ఏటా మూడు లక్షల మంది చదువుకునేందుకు అమెరికా వెళ్తున్నారని లేఖలో తెలిపారు. అందులో ఎపి నుండి వెళ్లేవారు గణనీయంగా ఉన్నారని, అమెరికా అధ్యక్షులు ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల అనేక మంది విద్యార్థులకు వీసాలు రాకుండా నిలిపేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ మీడియా ఎకౌంట్లను పూర్తిగా తనిఖీ చేసిన తరువాతనే అనుమతిస్తున్నారని వివరించారు. ఈ సంవత్సరం సుమారు 38 శాతం మందికి తిరస్కరించారని, ఈ నిర్ణయంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వివరించారు. భారతదేశంలో వివిధ యూనివర్శిటీల్లో వివిధ అభిప్రాయాలు కలిగిన విద్యార్థులుంటారని, తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా సోషల్ మీడియాలో తెలుపుకునే అవకాశం ఉందని శ్రీనివాసరావు

పేర్కొన్నారు. అమెరికా గురించి దానికి వ్యతిరేకంగా ఉండే దేశాల గురించి భారత్‌లో ఉండే విద్యార్థులు తమ అభిప్రాయాలు పోస్ట్ చేయకుండా ఉండాలనడం అప్రజాస్వామికమని తెలిపారు. ఇప్పుడు ఆ పేరుతో విద్యార్థుల వీసాలు తిరస్కరించడం సరైంది కాదన్నారు.. అంతర్జాతీయ సహజ న్యాయ సూత్రాలకు, ప్రోటోకాల్స్‌కి ఇది విరుద్ధమని వివరించారు. అమెరికా నుండి వచ్చే వారికి మన ప్రభుత్వం ఇలాంటి ఆంక్షలు విధించడం లేదని గుర్తుచేశారు.

అప్పులు చేసి మరీ విద్యార్థుల తల్లిదండ్రులు వీసాలకు దరఖాస్తు చేసి ఎదురు చూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కూడా విదేశీ విద్యకు సహాయమందిస్తోందని, ఈ పరిస్థితుల్లో సోషల్ మీడియా పోస్టుల పరిశీలన చేసి, దాని ఆధారంగా వీసాలివ్వడం అంటే భారతదేశం పట్ల వివక్షతను చూపడమే అవుతుందని వివరించారు. ఈ పక్షపాత ధోరణి వల్ల విద్యార్థులు తీవ్ర వివక్షకు గురై నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జోక్యం చేసుకుని కేంద్ర ప్రభుత్వం ద్వారా అమెరికా కొత్తగా పెట్టిన నిబంధనలు ఉపసంహరించుకునేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. అదే సమయంలో అమెరికాతో పోటీపడగలిగిన నాణ్యత కలిగిన విద్యను దేశంలో ప్రభుత్వ రంగంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

సి2ప్లస్50 శాతం కంటే తక్కువే ఎంఎస్‌పి

- మోడీ సర్కార్ మోసపూరిత వాదనలను బహిర్గతం చేయాలి : ఎఐకెఎస్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రైతులకు మోడీ ప్రభుత్వం మరోసారి ద్రోహం చేసిందని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) విమర్శించింది. కేంద్ర మంత్రివర్గం ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించిన నేపథ్యంలో గురువారం ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూ కృష్ణన్ ప్రకటన విడుదల చేశారు. సి2ప్లస్50 శాతం కంటే తక్కువే ఖరీఫ్ పంటల ఎంఎస్‌పి ప్రకటించారని విమర్శించారు. 2025-26 ఖరీఫ్ సీజన్ కోసం రూ.2.07 లక్షల కోట్ల విలువైన ఎంఎస్‌పి ప్యాకేజీని ఆమోదించడంతో రైతులకు పెద్ద ప్రోత్సాహాన్ని ఇచ్చామని బిజెపి ప్రభుత్వం పెద్దయెత్తున ప్రకటించుకుందని, ఈ వాదనలో నిజం లేదని పేర్కొన్నారు. ఎంఎస్ స్వామినాథన్ నేతృత్వంలోని జాతీయ రైతు కమిషన్ 2006 నివేదికలో వ్యవసాయ సంక్షోభం నుండి రైతులను రక్షించడానికి, వారికి సమగ్ర సాగు ఖర్చు సి2 కంటే కనీసం 50 శాతం ఎక్కువ గిట్టుబాటు ధర చెల్లించాలని స్పష్టంగా పేర్కొందని గుర్తు చేశారు. అయితే, 19 ఏళ్ల తరువాత కూడా అవి ఖాళీ వాగ్దానాలుగానే ఉన్నాయని, హామీ ఇచ్చిన సేకరణ లేనందున ప్రకటించిన ఎంఎస్‌పి కూడా ఎక్కువగా కాగితాలకే పరిమితమైంది. విమర్శించారు. పంటలకు న్యాయమైన ధర డిమాండ్ చేస్తూ ఉద్యమాన్ని రూపొందిస్తామని పేర్కొన్నారు. మోడీ సర్కార్ మోసపూరిత ఎంఎస్‌పి వాదనలను బయటపెట్టాలని అన్ని కమిటీలకు పిలుపునిచ్చారు.

కారు బోల్తా

- ముగ్గురు తోడికోడళ్లు మృతి

ప్రజాశక్తి - మేదరమెట్ల, బాపట్ల జిల్లా

కారు బోల్తా పడిన ప్రమాదంలో ముగ్గురు తోడికోడళ్లు మృతిచెందారు. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన బాపట్ల జిల్లా మేదరమెట్ల జాతీయ రహదారిపై గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తెనాలికి చెందిన ముగ్గురు తోడికోడళ్లు కన్నెగంటి ఝాన్సీరాణి (60), కన్నెగంటి సూర్యకుమారి (62), కన్నెగంటి సరస్వతికుమారి (65), పర్చూరుకు చెందిన కృష్ణంశెట్టి పార్వతితో కలిసి కారులో అరుణాచలం బయలుదేరారు.

కారును పార్వతి కుమారుడు నాగార్జున డ్రైవ్ చేస్తున్నారు. మేదరమెట్ల భ్రమరా వెంచర్ వద్దకు రాగానే వీరి కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొని పల్టీలు కొట్టింది. ఝాన్సీరాణి, సూర్యకుమారి, సరస్వతికుమారి అక్కడికక్కడే మృతి చెందారు. పార్వతి, నాగార్జున తీవ్రంగా గాయపడ్డారు. ఘటన స్థలాన్ని అద్దంకి రూరల్ సిఐ డి.మల్లికార్జునరావు, మేదరమెట్ల ఎస్ఐ షేక్ మహమ్మద్ రఫీ, పోలీస్ సిబ్బంది పరిశీలించి.. కేసు నమోదు చేశారు. క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

అధికారులను అప్రమత్తం చేసిన కరణం వెంకటేష్

రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో అదే మార్గంలో ప్రయాణిస్తున్న చీరాల వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ తన వాహనాన్ని ఆపి 108కు, నేషనల్ హైవే వారికి సమాచారం ఇచ్చారు. అధికారులను అప్రమత్తం చేసి క్షతగాత్రులను త్వరగా రిమ్స్‌కు తరలించేలా చూశారు.

జర్నలిస్టుల అక్రిడిటేషన్లు మరో 3నెలల పొడిగింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలోవాటి కాల పరిమితిని మరో మూడు నెలలు ప్రభుత్వం పొడిగించింది.

ఈ మేరకు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనరు హిమాన్షుశుక్లా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న జర్నలిస్టులకు మాత్రమే పొడిగింపు వర్తిస్తుందన్నారు. 2025 జూన్1 నుంచి ఆగస్టు31 వరకు లేదా కొత్త కార్డుల జారీ ప్రక్రియ ఏది ముందు జరిగితే అప్పటి వరకు పొడిగింపు ఉత్తర్వులు అమల్లో ఉంటాయన్నారు.

మున్సిపాలిటీల హోదా మార్పు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మున్సిపాలిటీలు, నగర పంచాయతీల హోదా మారుస్తూ పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేడ్-1 మున్సిపాలిటీలుగా ఉన్న నరసరావుపేట, ఎమ్మిగనూరును సెలక్షన్ గ్రేడ్‌కు, గిద్దలూరు, ఎర్రగుంట్ల నగర పంచాయతీలను గ్రేడ్-2కు మార్చారు.

ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సిపై ప్రభుత్వ తీరు దారుణం

- పాడేరులో కళ్లకు గంతలతో నిరసన

ప్రజాశక్తి - పాడేరు, అరకులోయ రూరల్ (అల్లూరి జిల్లా)

పాడేరులో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ నాయకులు

ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ జారీపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ ఆధ్వర్యాన అల్లూరి జిల్లా పాడేరులోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కళ్లకు గంతలు కట్టుకొని గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ జిల్లా చైర్మన్ కుడుములు కాంతారావు, జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పడాల్, కో-కన్వీనర్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో మెగా డిఎస్‌సి నుంచి ఏజెన్సీ టీచర్ పోస్టులను మినహాయించి స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టకపోవడం దారుణమన్నారు.

ప్రభుత్వ తీరుతో ఆదివాసీ ప్రాంతంలోని నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. కడపలో జరుగుతున్న టిడిపి మహానాడులోనూ కనీసం చర్చ లేకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ జిల్లా కన్వీనర్ కె.కోటి జయప్రసాద్, కో-కన్వీనర్ జి.భాను, నాయకులు పాల్గొన్నారు.

జీపు జాతా పోస్టర్ ఆవిష్కరణ

ఆదివాసీ ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ ఈ నెల 31 నుంచి జూన్ 4వ తేదీ వరకూ జరగనున్న జీపు జాతా పోస్టర్‌ను అరకులోయలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31న సీతంపేటలో ఉదయం 11 గంటలకు జాతా ప్రారంభమై ఏజెన్సీ అంతటా సాగి జూన్ 4న కెఆర్.పురం ఐటిడిఎ వద్ద ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

స్పెషల్ డిఎస్‌సి సాధన కోసం రంపచోడవరం ఐటిడిఎ వద్ద ఆదివాసీ జెఎసి ఆధ్వర్యాన తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 15వ రోజుకు చేరాయి. దీక్షలకు మద్దతు తెలిపి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు మాట్లాడారు.

ఇళ్లను కూల్చిన కుట్రదారులను వెంటనే అరెస్టు చేయాలి

- అఖిలపక్షం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఇళ్లను కూల్చివేసిన ఫోటోలను చూపుతున్న అఖిలపక్ష నేతలు

తిరుపతి జిల్లా మంగళం పరిధి తిరుమల నగర్ గ్రామపంచాయతీ వేణుగోపాల కాలనీనిలోని ఇళ్లను నేలమట్టం చేయడం వెనుక ఉన్న కుట్రదారులను పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. వేణుగోపాల కాలనీలోకి సోమవారం అర్ధరాత్రి 300 మంది గుండాలు వెళ్లి ఇళ్లను కూల్చివేసి, నానా బీభత్సం సృష్టించిన ఘటన విదితమే. ఈ నేపథ్యంలో ఇళ్ల కూల్చివేతను ఖండిస్తూ గురువారం అఖిలపక్ష నేతలు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బాధితులు కూల్చివేసిన చిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులందరూ కుమ్మక్కై ఇళ్ల కూల్చివేతకు కారణమయ్యారని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో ఏ చిన్న ఘటన జరిగినా విశ్వవ్యాప్తంగా చేరవేసే కొంతమంది ఈ సంఘటనపై ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. ఆర్‌డిఒ సెలవుపై వెళ్లడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ తిరుపతిలో ఇలాంటి ఘటన మునుపెన్నడూ జరగలేదని, ఇల్లు కూల్చిన ప్రాంతానికి వెళ్లి పరిశీలిస్తే భయానక వాతావరణం సృష్టించినట్లుగా పక్కా ప్రణాళికతో ఇళ్లను కూల్చివేసినట్లుగా స్పష్టమవుతోందన్నారు. జిల్లా కలెక్టర్‌ను కలసి ఈ ఘటనలో రోడ్డున పడ్డ బాధితులకు పునరావాసం కల్పించి ప్రభుత్వపరంగా వారికి న్యాయం చేయాలని కోరామన్నారు. సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగే వరకూ అఖిలపక్ష నేతల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతున్నామని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ టిడిపి కూటమి హయాంలో చాప కింద నీరులా పెరుగుతున్న రౌడీలను, గూండాలను అణచివేసే వరకూ పోరాటం చేస్తామన్నారు. భూ ఉగ్రవాదుల్లా మారిపోయి భూ కబ్జాలకు తెగబడుతున్నారని అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఎం నాయకులు బుజ్జి, వేణుగోపాల కాలనీ బాధితులు పాల్గొన్నారు.

పటిష్టంగా పూలింగ్ నిబంధనలు

- సమస్యలు తలెత్తకుండా మార్పులు చేర్పులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని పరిధిలో పూలింగ్ నిబంధనలు మరింత జాగ్రత్తగా రూపొందించేం దుకు సిఆర్‌డిఎ చర్యలు తీసుకుంటోంది. భవిష్యత్‌లో న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేలా మార్పులు చేర్పులు చేస్తోంది. దీనికోసం న్యాయనిపుణుల కోసం టెండర్లను ఆహ్వానించింది. 2015లో వచ్చిన పూలింగు నిబంధనల అమల్లో అనేక సమస్యలు తలెత్తాయి. ఈ పద్ధతిని రైతులు వ్యతిరేకించారు. కోర్టులనూ ఆశ్రంచారు. పూలింగు జరుగుతున్న కాలంలో అనేక సమస్యలు ఎదురయ్యాయి. కోర్టుల నుండి నిరంతరం పిలుపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో వాటిల్లో స్వల్ప మార్పులు చేర్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. సమీకరణ ప్రక్రియలో ప్రభుత్వానికి స్వాధీనమైన భూములను బ్యాంకుల్లో కదువపెట్టుకునే విషయంలో మార్పులు చేయనున్నారని సమాచారం. అలాగే రైతులకు తిరిగి ఇచ్చే భూముల విషయంలో రైతులు ఉమ్మడిగా కోరినా, వేర్వేరుగా కోరినా ఇస్తామని నిబంధన పెట్టారు. తరువాత వాటి అమల్లో సమస్యలు ఉత్పన్నమయ్యాయి. ప్లాను ప్రకారం ఏర్పాటు చేసిన ప్లాట్ల విస్తీర్ణం అధారంగా రైతులు భూములు ఇచ్చారు. వారు కోరిన స్థాయిలో అక్కడక్కడా ఇవ్వలేకపోయారు. దీనిలోనూ మార్పులు చేసే అవకాశం ఉంది. మాజీ సైనికులకు ఇచ్చిన భూములను తీసుకునే విషయంలో గతంలో వివాదాలు తలెత్తాయి. కుటుంబ వారసత్వ సమస్యలూ ముందుకు వచ్చాయి. గతంలో చేసిన అనుభవంతో వాటన్నిటినీ పరిష్కరించాలనే ఉద్దేశంతో పూలింగు నిబంధనల్లో మార్పుల చేర్పులు చేయనున్నారు. రెండోదశ పూలింగు చేపడుతున్న నేపథ్యంలో గతంలో వచ్చిన అనుభవనాలను పరిగణనలోకి తీసుకుని అడ్డంకులు లేకుండా నిబంధనలు మార్చే ఆలోచనలో సిఆర్‌డిఎ ఉంది. ఈ నెల 17వ తేదీన ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లు పిలిచింది. జూన్ మూడుతేదీతో వాటి గడువు ముగుస్తుంది.

ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలుశిక్ష

- రూ.9 లక్షల చొప్పున జరిమానా
- ఎర్రచందనం కోర్టు న్యాయమూర్తి తీర్పు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

తిరుపతి డివిజన్ నాగపట్ల బీటు పరిధిలో పట్టుబడిన ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, ఒకొక్కరికి రూ. తొమ్మిది లక్షలు చొప్పున జరిమానా విధిస్తూ ఎర్రచందనం స్పెషల్ కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి గురువారం తీర్పునిచ్చారు. ఎర్రచందనం అక్రమ రవాణాను నియంత్రించేందుకు టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా విచారణలో ఉన్న కేసులకు టాస్క్ ఫోర్స్ ఎస్‌పి పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాక్ష్యాధారాలను సేకరించి కోర్టు సమర్పించారు. ఈ నేపథ్యంలో 2017 జనవరిలో నాగపట్ల బీటు పరిధిలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడిన చంద్రగిరి మండలానికి చెందిన గౌస్ బాషా, శివకు నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి గురువారం శిక్ష విధించారు. కోర్టు ఆదేశాల మేరకు ఇద్దరు నిందితులను నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. దీనిపై ఎస్‌పి శ్రీనివాస్ మాట్లాడుతూ శేషాచలం రిజర్వు ఫారెస్టులోని విలువైన సహజ సంపద ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడే నేరస్తులకు ఇది ఒక హెచ్చరిక అని తెలిపారు.

26 అంశాలతో థీమ్ యోగా

- రెండు కోట్లమందికి యోగాసనాలు సాధన
- సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 26 అంశాలతో థీమ్ యోగాను నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిఎస్ విజయానంద్ తెలిపారు. విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డు (యోగాంధ్ర స్ట్రీట్)లో గురువారం నిర్వహించిన పోలీస్ థీమ్ యోగా కార్యక్రమంలో సిఎస్ పాల్గొని యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మందికి యోగాసానాలు నేర్పడం లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకోసం ప్రతి జిల్లాలో నాలుగైదు చొప్పున పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లుతెలిపారు. రాష్ట్రప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య, ఆరోగ్యం)ఎమ్‌టి కృష్ణబాబు మాట్లాడుతూ ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన యోగాంధ్రకు విశేషస్పందన లభిస్తోందన్నారు. సిసిఎల్‌ఎ జి.జయలక్ష్మీ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి అందించిన విలువైన యోగా సంపదపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్రలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు యోగాసానాల కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్నీ సొంతం చేసే ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించి ఆచరించేలా ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహస్తున్న యోగాంధ్రలో పోలీస్ శాఖ భాగస్వామ్యం కావడం ఆనంతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య , కుటుంబ సంక్షేమ కమిషనరు వీరపాండియన్, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్‌కుమార్ , విజయవాడ మునిసిపల్ కమిషనరు ధ్యానచంద్ర, హెచ్ఎం ఇనెస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజకుమారి, ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ, పాల్గొన్నారు.

సీనియర్ రెసిడెంట్స్ పోస్టులకు 6న ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయవాడలోని ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో సీనియర్ రెసిడెంట్స్ పోస్టుల భర్తీకి జూన్ 6న నిర్వహించే ఇంటర్వ్యూలకు ఆసక్తి ఉన్నవారు హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపల్ కొలసాని శ్రీనివాసరావు కోరారు. పెడొడొంటిక్స్, పెరియోడొంటిక్స్ విభాగాల్లో పోస్టులను వాక్ ఇన్ ఇంటర్వ్యూ విధానంలో భర్తీ చేసేందుకు 6న ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇతర వివరాలకు http://gdchvja.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

కె.ఎస్.లక్ష్మణరావు,
మాజీ శాసనమండలి సభ్యులు,
సెల్ : 8309965083

డిఎస్సీ ప్రత్యేకం -ఎస్ఎ/ఎస్‌జిటి

విద్యా దృక్పథాలు-జాతీయ విద్యా విధానం - 1986

జాతీయ విద్యా విధానం - 1986
(National Policy On Education - 1986)

కేంద్ర ప్రభుత్వం రెండో జాతీయ విద్యా విధానాన్ని రూపొందించి 1986లో అమలులోకి తెచ్చింది. జాతీయ విద్యా విధానం (National Policy on Education -NPE) అమలు చేయడానికి వీలుగా 1986లో కార్యాచరణ పథకం (Programme of Action - POA) ను కూడా అమల్లోకి తెచ్చింది. 1986 జాతీయ విద్యా విధానం 1992లో రివైజ్ చేయబడింది.

జాతీయ విద్యా విధానంలోని ముఖ్యాంశాలు

1.ప్రస్తుత కాలంలో, భవిషత్తులో విద్యను ఒక పెట్టుబడిగా పరిగణించాలి. జాతీయ విద్యా విధానానికి ఈ సూత్రమే కీలకం.
2.10+2+3 విద్యా విధానం అన్ని రాష్ట్రాల్లోనూ ఆమోదించబడింది. +2 ను పాఠశాల విద్యలో ఉంచడానికి తగిన ఏర్పాట్లు చేయబడతాయి.
3.ప్రతి విద్యార్థికి కనీస అభ్యసన స్థాయిలు (Minimum Levels of Learning) నిర్ణయించబడతాయి.
4.కుల, మత, వర్గ విచక్షణ లేకుండా అందరికీ విద్య అందించబడుతుంది.
5.జాతీయ పాఠ్యప్రణాళికా చట్రం (National Curriculum Framework) ఆధారంగా కామన్ కోర్ కరిక్యులం రూపొందించబడుతుంది.
6.షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల వారికి అనేక సౌకర్యాలు కల్పించబడతాయి.
7.శారీరక, మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక పాఠశాలలు, ఉపాధ్యాయ శిక్షణ, ఇతర సౌకర్యాలు కల్పించబడతాయి.
8.ప్రాథమిక పాఠశాల్లో వసతులను అభివృద్ధి పరచడంతోపాటు శిశు కేంద్ర విధానం అమలు చేయబడుతుంది.
9.వృత్తి విద్యా కోర్సులు లేదా సంస్థలు అమల్లోకి తేబడతాయి.
10.ఓపెన్ యూనివర్సిటీలు, ఓపెన్ స్కూళ్ల స్థాపన ద్వారా దూర విద్యకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
11.ఉపాధి కల్పనా కోర్సుల నిర్వహణకు తగినంతమంది ఉపాధ్యాయుల తయారీకి తగిన ఏర్పాట్లు చేయబడతాయి.
12.అన్ని విద్యా స్థాయిల్లో సామర్థ్యం, ప్రతిభ పెంపుదలకు కృషి సల్పబడుతుంది.
13.పాఠ్యప్రణాళికలు మన సంస్కృతికి అనుగుణంగా రూపొందించబడతాయి.
14. నైతిక విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబడతుంది.
15. విద్యా బోధనలో, ఉపాధ్యాయ శిక్షణలో ఆధునిక సాంకేతిక విజ్ఞానం ఉపయోగించబడుతుంది.
16.పని అనుభవానికి ప్రాధాన్యత శాస్వత ఇవ్వబడుతుంది.
17. పర్యావరణం గురించి అవగాహన పెంపొందించ బడుతుంది.
18. గణితం, శాస్త్ర విద్య, యోగ, వ్యాయామ విద్య, స్పోర్ట్స్‌కు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
19. సామాజిక, జాతీయ కార్యక్రమాల్లో పాల్గొనడానికిగాను యువతకు తగిన అవకాశాలు కల్పించబడతాయి.
20. పరీక్షల మూల్యాంకన కోసం నేషనల్ ఎగ్జామినేషన్ రిఫార్మ్ ఫ్రేమ్ వర్క్ తయారు చేయబడుతుంది.'

2009 జాతీయ విద్యా విధానం రివ్యూ కమిటీ (ఆచార్య రామమూర్తి కమిటీ, 1990)
(Review Committee on National Policy the Education)

జాతీయ విద్యా విధానం అమలును పరిశీలించి, పాలసీ రివిజన్‌కు సూచనలు చేయడానికి, రివైజ్ చేసిన పాలసీని ఒక కాలపరిమితిలో అమలు పరచడానికి తగిన యాక్షన్ ప్లాను తయారుచేయడానికి ఆచార్య రామమూర్తి అధ్యక్షతన భారత ప్రభుత్వం 1990 మే 7న రివ్యూ కమిటీని ఏర్పాటు చేయగా ఆ కమిటీ 1990 డిసెంబర్ 26న తన నివేదికను సమర్పించింది.

నివేదికలోని ముఖ్యాంశాలు

1.ప్రాథమిక విద్యను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుగా పొందుపర్చాలి.
2.శిశు సంరక్షణ, శిశు విద్యలను రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో చేర్చాలి.
3.మనిషిని జాతీయ వనరు లేదా ఆస్థిగా చూడక ఉదాత్తమైన వ్యక్తిగా తీర్చిదిద్ది సమాజం పట్ల, దేశం పట్ల బాధ్యత కలిగి ఉండేలా చేయాలి.
4. ప్రతిభగల విద్యార్థులకోసం ప్రత్యేక పాఠశాలలు స్థాపించే కంటే అందరికీ సమాన విద్యావకాశాలుండేలా విద్యా విధానాన్ని అభివృద్ధి చేయడం మంచిది.
5. దేశమంతటా ఒకేవిధమైన కామన్ స్కూల్ సిస్టమ్‌ను అమలు చేసి 10 సం॥ల్లో పూర్తి చేయాలి
6.ఆడపిల్లలను స్కూలుకు వచ్చేలా ఆకర్షించే విధానాలను అమలు చేయడం తోపాటు స్త్రీ విద్యకు అడ్డంకిగా ఉన్న సమస్యలను తొలగించడానికి ప్రయత్నం చేయాలి.
7.వెనుకబడిన ప్రాంతాలపై అధిక శ్రద్ధ చూపాలి.
8.షెడ్యూలు తెగలు, కులాలు, ఇతర వెనుకబడిన వర్గాల వారు విద్య గరిపే పరిస్థితుల్ని కల్పించాలి.
9.వార్షిక పరీక్షా విధానం స్థానే నిరంతర మూల్యాంకన విధానాన్ని అమలు చేయాలి.
10. విద్యా సంస్థల్లో నైతిక ప్రమాణాలు పెంపొందించు కోవాలి.
11.మాతృభాష లేదా ప్రాంతీయ భాషలోనే విద్యా బోధన జరగాలి.
12. విద్యార్థి ఉపాధ్యాయ సంబంధాల అభివృద్ధి కోసం ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంతో పాటు విధాన నిర్ణయాలు తీసుకోవడంలో ఇద్దరినీ భాగస్వామ్యులను చేయాలి.

సిఎబిఇ కమిటీ ఆన్ పాలసీ (జనార్ధన రెడ్డి కమిటీ, 1991-92)
(CABE Committee on Policy)

ఆచార్య రామమూర్తి కమిటీ చేసిన సూచనలను అమలు పరచడానికి గల అవకాశాలను పరిశీలించి సూచనలు చేసేందుకు భారత ప్రభుత్వం అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి (ఎన్.జనార్ధన రెడ్డి) అధ్యక్షతన సెంట్రల్ ఎడ్వయిజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కమిటీ ఆన్ పాలసిని 1991 జూన్ 31న నియమించగా ఆ కమిటీ తన నివేదికను 1992 జనవరి 22న అప్రూవ్ చేసి ప్రభుత్వానికి సమర్పించింది.

కమిటీ ముఖ్య సూచనలు

1.దేశంలోని ప్రతి వ్యక్తి దేశం 21వ శతాబ్దం లోనికి అడుగిడే లోపే అక్షరాస్యుడు కావాలి.
2.ప్రతి విద్యార్థి ఇంటికి ఒక కిలో మీటరు దూరంలో ప్రాథమిక పాఠశాల ఉండాలి.
3.14 సంవత్సరాల లోపు బాలబాలికలందరికీ నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యను అందించాలి.
4.మధ్యలో చదువు మానేసిన వారికి, విద్యకు దూరంగా పనిపాటల్లో నిమగ్నమైన వారికి అనియత విధానం ద్వారా విద్యనందించాలి.
5.ప్రతి పాఠశాలలోను కనీస బోధనా ప్రమాణాలు ఉండేలా చూడాలి.
6.ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకాన్ని ప్రాథమికోన్నత స్థాయికి విస్తరించాలి.
7.సంపూర్ణ అక్షరాస్యత సాధనకై కృషి జరపాలి.
8.ప్రతి జిల్లాలో ఒక నవోదయ పాఠశాలను సమీక్షించాలి.
9.విద్యాసంస్థలన్నింటినీ ఒక చోట చేర్చి విద్యా ప్రాంగణాలు ఏర్పాటును ప్రయోగాత్మకంగా అమలు చేసి ఫలితాలను సమీక్షించాలి.
10.గురుకుల పాఠశాల వ్యవస్థ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నడిచే వ్యవస్థగా రూపుదిద్దాలి.
11.షెడ్యూల్డు తెగల, షెడ్యూల్డు కులాల, వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధి కొరకు కేంద్ర సలహా విద్యా మండలికి ఒక స్థాయీ సంఘాన్ని జతపరచాలి.
12.మౌలిక వృత్తి కోర్సులను కనీసం 10 శాతం పాఠశాలల్లో అమలు చేయాలి.
13.విద్యార్థులు సమాజాభివృద్ధి కార్యక్రమాల్లో తర్ఫీదు పొందాలి.
14.విద్యారంగంలోని సమస్యల పరిష్కారానికి రాష్ట్రాల్లో ఎడ్యుకేషనల్ ట్రిబ్యునళ్ల ప్రారంభించాలి.

కార్యాచరణ పథకం 1992
(NPE-Programme of Action 1992)

1.సమీకృత శిశు వికాస సేవలు (ICDS) 2000 నాటికి సార్వత్రికం చేయబడతాయి.
2.2000 నాటికి ఏడు లక్షల అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి.
3.పూర్వ ప్రాథమిక విద్యలో తల్లిదండ్రుల, సముదాయం యొక్క భాగస్వామ్యం తీసుకోబడుతుంది.
4.పాఠశాలలు లేని ప్రాంతాల్లో స్వచ్ఛంద పాఠశాలల (voluntary schools) పథకాన్ని ప్రత్యామ్నాయంగా ఉపయోగించ బడుతుంది
5.అధిక సంఖ్యలో ప్రాథమిక విద్యార్థులున్న పాఠశాలల్లో ముగ్గురు ఉపాధ్యాయులు, మూడు తరగతి గదులు ఉండేలా ఆపరేషన్ బ్లాక్ బోర్డ్ పథకం సవరించ బడుతుంది.
6.ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు చేపట్టబడతాయి.
7.ఉపాధ్యాయులుగా నియమించబడే వారిలో వీలైనంత వరకు 50 శాతం స్త్రీలు ఉండేలా చూడబడుతుంది.
8.స్థానిక పరిస్థితులకు సరిపడేలా కనీస అభ్యసన స్థాయిలు (Minimum Levels of Learning) సవరించబడతాయి.
9.అన్ని విద్యా స్థాయిల్లో ఆశించిన సాధన స్థాయిలను పరీక్షించే విధంగా పరీక్షలు రూపుదిద్దబడతాయి.
10.ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ప్రారంభించడంలో షెడ్యూల్డు కులాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
11.OBB, MLLs అమలులో ఉన్న పాఠశాల ఉపాధ్యాయులకు DIET\T, IASE\T, CTEలు వృత్యంతర శిక్షణా కార్యక్రమాల్ని నిర్వహిస్తాయి.
12.అనియత విద్యా కేంద్రాల (Non-formal Education Centres) పర్యవేక్షణలో సముదాయం (community) నిమగ్నం చేయబడుతుంది.
13.అనియత విద్యలో పనిచేసే సిబ్బంది శిక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
14.మాధ్యమిక పాఠశాల స్థాయి వరకు జాతీయ పాఠ్యప్రణాళికా చట్రం (National Curriculum Framework) అమలు జరపబడుతుంది.
15.సార్వత్రిక విద్య అనేది ఉపాధికి, స్వయం ఉపాధికి తోడ్పడేలా రూపొందించబడుతుంది.
16.కంప్యూటర్ విద్యను ప్రోత్సహించడానికి ప్లస్ 2 స్థాయిలో CLASS పథకం విస్తరించ బడుతుంది.
17.దేశవ్యాప్తంగా (5+3+2) +2 విద్యా స్వరూపాన్ని అనుసరించేలా చర్యలు చేపట్టబడతాయి.
18.పాఠ్యప్రణాళికలు లైంగిక వివక్షకు తావులేకుండా రూపొందించబడతాయి.
19.సంపూర్ణ అక్షరాస్యతా కార్యక్రమంలో టోటల్ లిటరసీ కాంపెయిన్ (TLC) ప్రముఖ సాధనంగా కొనసాగించ బడుతుంది.
20. అక్షరాస్యత అనంతర కార్యక్రమాల (Post-literacy Programmes)ను ట్రైసెమ్ (TRYSEM), డ్వాక్రా (DWACRA) లాంటి పథకాలతో అనుసంధానిస్తారు.
21.భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించే విధంగా అన్ని విద్యాస్థాయిల్లో పాఠ్యప్రణాళికా కార్యక్రమాలు చేపట్టబడతాయి.

భారం లేని అభ్యసనం (యశ్‌పాల్ కమిటీ, 1992-93)

పాఠశాల విద్యార్థుల భారాన్ని తగ్గిస్తూనే గుణాత్మక అభ్యసనాన్ని అభివృద్ధి చేయడంపై సలహాలనిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం 1992 మార్చి 1న ప్రొ.యశ్‌పాల్ చైర్మన్‌గా ఒక జాతీయ సలహా కమిటీని నియమించగా ఆ కమిటీ 1993 జులై 15న తన నివేదికను భారం లేని అభ్యసం (Learning Without Burden) అనే పేరుతో మానవ వనరుల మంత్రిత్వ శాఖకు సమర్పించింది.

యశ్‌పాల్ కమిటీ విద్యార్థులపై భారాన్ని తగ్గించడానికి చేసిన సూచనలు

1.పాఠశాలల్లో సహకార అభ్యసనాన్ని పెంపొందించడం కోసం సామూహిక కార్యక్రమాలకు, సామూహిక సాధనలకు స్థానం కల్పించాలి.
2.పాఠ్యప్రణాళిక రూపకల్పన, పాఠ్యపుస్తకాల తయారీలలో ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలి.
3.అనుభవం, సామర్థ్యం గల స్వచ్ఛంద సేవా సంస్థలు నియత, అనియత విద్య కోసం అవసరమైన పాఠ్యప్రణాళిక, పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయ శిక్షణ రంగాల్లో కృషి చేయడానికి తగిన స్వేచ్ఛతో పాటు సపోర్టును కూడా అందించాలి.
4.CBSE పుస్తకాల లాగా భారీ స్థాయిలో పాఠ్యపుస్తకాలుండాలని స్టేట్ ఎడ్యుకేషన్ బోర్డులు కృషితో పాఠ్యాంశాల భారం పెరిగిపోతుంది కనుక CBSE పరిధిని కేంద్రీయ, నవోదయ విద్యాలయాలకే పరిమితం చేయాలి.
5.పూర్వప్రాథమిక పాఠశాలల స్థాపనకు సరైన సూచనలు, సిఫార్సులతో కూడిన న్యాయపరమైన, పరిపాలనా పరమైన చర్యలను తీసికోవడంతోపాటు ప్రయివేట్ పాఠశాలలకి గుర్తింపునిచ్చే విషయంలో మరింత కఠినమైన నియమాలను రూపొందించాలి.
6.ప్రతిరోజూ పిల్లల్ని భారీ బ్యాగ్‌లతో వచ్చే విధంగా ఒత్తిడి చేయకుండా పుస్తకాలన్నీ పాఠశాల ప్రాపర్టీగా అభివృద్ధి చేసి వాటిని పిల్లలందరూ వినియోగించుకొనేలా చూడాలి.
7.ప్రైమరీ క్లాసుల పిల్లలకి హోమ్‌వర్క్ ఇవ్వకుండా వారు ఇంటి పరిసరాల్లో నేర్చుకొనేలా చూడాలి. అప్పర్ ప్రైమరీ, సెకండరీ క్లాసుల్లో అవసరమైనపుడే మాత్రమే, అదీ రోటేషన్ పద్ధతిలో, హోంవర్క్ ఇవ్వాలి.
8.ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:30కి తీసుకు రావాలి.
9.విద్యాపరమైన అంశాలను విద్యార్థులకి, ఉపాధ్యాయులకి, తల్లిదండ్రులకి ప్రతిరోజు టెలివిజన్లో ప్రసారం చేయాలి.
10.నర్సరీ, ఎలిమెంటరీ, సెంకండరీ టీచర్ ఎడ్యుకేషన్ కోర్సులను ప్రత్యేకంగా నిర్వహించాలి.
11.10, 12 తరగతుల చివర్లో నిర్వహించే పబ్లిక్ పరీక్షలను రివ్యూ చేసి ప్రస్తుత ప్రశ్నల స్థానంలో భావనయుత, (concept-based) ప్రశ్నలకు స్థానం కల్పించాలి.
12. ప్రతి రాష్ట్రంలోను కమిటీలను ఏర్పాటు చేసి ఉన్న పాఠ్యపుస్తకాలను సమీక్షించడంతోపాటు ప్రతి తరగతికి ఎన్ని పాఠాలుండాలి, ప్రతి పాఠంలో ఎన్ని భావనలుండాలి. వీటి బోధనకు ఎంత సమయం కావాలి అనే విషయాల్ని సూచించేలా చూడాలి.

రేపు : జనరల్ నాలెడ్జ్ అంశాలు

సంపాదకీయం

కంటి తుడుపు!

నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మళ్లీ అన్యాయం చేసింది. ఉత్పత్తి వ్యయంతో సంబంధం లేకుండా బుధవారం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలను, రైతు సంఘాల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేసి, కంటితుడుపు తతంగంగా ధరల నిర్ణయం చేసింది. రైతులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తుందని స్వీయభజన చేసుకునే బిజెపి దగాకోరుతనానికి కనీస మద్దతులో కొరవడ్డ చిత్తశుద్ధే ఒక ఉదాహరణ.

ఏటేటా పెరుగుతున్న పెట్టుబడికి, మద్దతు ధరకీ లంగరు అందక తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్న రైతాంగం దాదాపు నాలుగు దశాబ్దాలుగా రక్షణ కోసం గావుకేక వేస్తోంది. 1995 - 2022 మధ్య దేశంలో 3 లక్షల 96 వేల 438 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. వ్యవసాయం బతుకు భరోసా ఇవ్వక ప్రతిరోజూ దేశంలో 33 మంది అన్నదాతలు ప్రాణాలు తీసుకుంటున్నట్టు లెక్కలు వక్కాణిస్తున్నాయి. రైతు కన్నీరు కార్చిన చోట అభివృద్ధికి, ఆధునికతకీ అర్థమే లేదని సామాజికవేత్తలు తరచూ ఉటంకిస్తారు. మరి ఏటా ఇంతమంది రైతుల ఉసురు తీసుకుంటున్నా- పాలకులు ఏం అభివృద్ధి సాధిస్తున్నట్టు? ఎవరి సంపద సృష్టికి అహర్నిశలూ పాటు పడుతున్నట్టు?

వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడ్డానికి 2006లో స్వామినాథన్ కమిషన్ కొన్ని విలువైన సూచనలు చేసింది. పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి (సి2 + 50 శాతం) గిట్టుబాటు ధర కల్పించాలని సిఫార్సు చేసింది. పాలకులు దానిని పట్టించుకున్నదే లేదు. పదకొండేళ్ళుగా మోడీ ప్రభుత్వం కిసాన్ ఉద్ధరిణిగా గొప్పలు చెప్పుకుంటూ, ఆచరణలో తీవ్ర ద్రోహానికి పాల్పడుతోంది. ఈ ఏడాది వరి మద్దతు ధర కేవలం రూ.69 పెంచింది. సాగు వ్యయం చాంతాడులా పెరిగితే - అది అందించిన సాయం ఉంగరపు తాడంత కూడా లేదు. మొక్కజొన్న, కంది, మినుము, వేరుశనగ వంటి పంటలకు నిజమైన వృద్ధి రేటు ఒక శాతం కన్నా తక్కువగానే ఉంది. ఒక క్వింటా వరి ఉత్పత్తికి జాతీయ సగటు వ్యయం రూ.3135 కాగా, మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఘనంగా ప్రకటించిన మద్దతు ధర రూ.2369. పత్తికి రూ.16 వేల మేర కనీస మద్దతు ధర ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిపాదించింది. కేంద్రం తన మద్దతును రూ.7710కే పరిమితం చేసింది. రాగులు, జొన్న, నువ్వులు, కంది వంటి పంటల విషయంలోనూ ఇదే దుస్థితి! మోడీ ప్రభుత్వ మద్దతు ధరల ప్రహసనం కేవలం కంటితుడుపునకే తప్ప - రైతుల కష్టనష్టాలను, కన్నీరునూ అరికట్టటానికి కాదని అర్థమవుతోంది.

కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణ పథకాన్ని కొనసాగించటం గురించి గొప్పగా చెబుతూనే- దీనివల్ల ఖజానాపై రూ.15 వేల 640 కోట్ల భారం పడుతుందని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ వాపోయారు. కొన్ని లక్షల కోట్ల వ్యయప్రయాసలను నిత్యం మోస్తున్న రైతులకు అందించే రుణ సహాయాన్ని 'భారం'గా భావించటంలోనే ఈ పాలకుల మొసలి కన్నీరు బయటపడుతుంది. కేంద్ర ప్రభుత్వం అరకొరగా అందిస్తున్న రూ.6 వేల పిఎం కిసాన్‌లో నమోదైన రైతుల సంఖ్య 9 కోట్ల 70 లక్షలు మాత్రమే! కార్పొరేట్లకు ఏటా లక్షల కోట్ల లబ్ధి చేకూర్చే మోడీ ప్రభుత్వం ఈపాటి సహాయానికే గొప్పలు చెప్పుకోవడం, పెనుభారం అన్నట్టు పెడ బొబ్బలు పెట్టడం విచిత్రంగా ఉంది.

దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగం కీలకమైన భూమిక వహిస్తోంది. కోట్లాది మంది రైతుల, వ్యవసాయ కార్మికుల, కౌలుదారుల అమూల్యమైన శ్రమ తగిన ప్రతిఫలం పొందకుండానే దేశంలోని అన్ని తరగతుల ప్రజలకు ఆహారంగా సమకూరుతోంది. వ్యవసాయం కార్పొరేటీకరణ చెందితే- మధ్య తరగతి ప్రజలు సైతం ఆహార ధాన్యాలను కొనుక్కోవటానికి పెద్దఎత్తున ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. భారతదేశపు లక్షలాది గ్రామాల్లో ఉన్న రైతులను, వ్యవసాయ కార్మికులను, వారంతా ఆధారపడే వ్యవసాయరంగాన్ని కాపాడుకోవడం దేశంలోని ప్రజలందరి కర్తవ్యం. అందుకోసం ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన సిఫార్సులు అమలు చేయాలని రైతులూ, రైతు సంఘాలూ చాలా ఏళ్లుగా సాగిస్తున్న పోరాటంలో గొంతు కలపాలి. రైతుకు మద్దతు ఇవ్వడం అంటే దేశపు వెన్నెముకకు అండగా నిలబడడమే!

మంచి మాట

దూరానికి...ఆనందంగానూ,
దగ్గరికి...విషాదంగానూ
కనిపించేదే జీవితం.
- చార్లీ చాప్లిన్

నీతి ఆయోగ్ పాలక మండలి - రాష్ట్ర కూటమి ప్రభుత్వ తీరు

విశ్లేషణ

నీతి ఆయోగ్ పదవ పాలకమండలి భేటీ ఈ నెల 24న జరిగింది. దేశ ప్రధాని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి 24 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 7 కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, ముఖ్యమంత్రులు హాజరుకాని రాష్ట్రాల నుంచి వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ప్రత్యేకంగా 'వికసిత్ భారత్ 2047 కోసం వికసిత్ రాష్ట్రాలు' అనే అంశంపై ప్రత్యేక చర్చ జరిగింది. అయితే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలలోని పాలక పార్టీల ప్రతినిధులు తమ రాష్ట్రాల ఎడల బిజెపి అనుసరిస్తున్న వివక్షతపై నిలదీశారు. రాష్ట్రాలు అభివృద్ధి కాకుండా 2047 నాటికి వికసిత భారత్ ఎలా సాధ్యమౌతుందని ప్రధానిని నిలేశారు. రాష్ట్రాలకిచ్చే కేంద్ర పన్నుల వాటాపై ప్రశ్నించారు. భారత్ వంటి సమాఖ్య ప్రజాస్వామ్యంలో చట్టబద్ధంగా రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులపై దేబిరించాల్సి రావటం, చివరికి పోరాటాలు, వ్యాజ్యాలకు దిగాల్సిన అనివార్య పరిస్థితులు కల్పించటం రాష్ట్రాలకే కాదు...దేశాభివృద్ధికి కూడా తీవ్ర విఘాతం ఏర్పడుతుందని విమర్శించారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన 41 శాతం పన్నుల వాటాను కూడా రాష్ట్రాలకు తిరిగి ఇవ్వడం లేదని, కేవలం 33.16 శాతం మేరకే ఇస్తున్నారని, రాష్ట్రాలను ఈ విధంగా అణగదొక్కటం దేశ సమాఖ్య వ్యవస్థకి పెను ప్రమాదమని తేల్చి చెప్పారు. కేంద్ర ప్రాయోజిత పథకాల్లో రాష్ట్రాల వాటాను భారీగా పెంచి కేంద్రం అదనపు భారం మోపుతున్నదని ఘాటుగా స్పందించారు. రాష్ట్రాల పట్ల వివక్షను వీడి కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు కనీసం 50 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

డా. బి.గంగారావు

సమావేశానికి హాజరైన ఎ.పి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇవేవీ ప్రస్తావించకుండా కేంద్ర బిజెపి వికసిత విజన్‌కు జేకొట్టారు. రాష్ట్రంలో స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ 2047 పేర కేంద్ర విధానాలను ఎలా అమలు చేస్తున్నదీ తెలిపేలా బ్లూప్రింట్ ప్రజెంట్ చేశారు. ప్రత్యేక హోదా గానీ, రాష్ట్ర విభజన చట్టంలో ఆంధ్ర రాష్ట్రానికి చెందిన ఇంకా అమలు కాకుండా ఉన్న అంశాలు గానీ, రెవిన్యూ లోటు భర్తీ, అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణ నిధులు, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ఆగిపోయిన నిధులు/ప్యాకేజీ తదితర ఏ ఒక్క దానిని ప్రధాని ముందు ప్రస్తావించలేదు. రాష్ట్రంలో రైతాంగ పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా ఉంది. ముఖ్యంగా బర్లీ, కోకో వంటి అనేక వాణిజ్య పంటల ధరలు దారుణంగా పడిపోవడం, ఎన్నడూ లేనివిధంగా కంపెనీలు ఉత్పత్తులను కొనుగోలు చేయకపోవడం వంటి పరిస్థితులను కూడా ప్రధాని ముందుకు తీసుకెళ్లలేదు. కనీసం ఈ పంటలకు కేంద్రం మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని కూడా డిమాండ్ చేయలేదు.

> కేంద్రం అనుసరిస్తున్న ఈ నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా దేశంలో అనేక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు నిరసనలు, ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. నీతి ఆయోగ్ భేటీలో కూడా అనేక రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, ప్రతినిధులు మోడీ ప్రభుత్వాన్ని నిలదీశారు. కానీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి, కూటమి నేత చంద్రబాబు నాయుడు స్పందించక పోగా కనీసం వారికి మద్దతు కూడా ఇవ్వలేదు. మోడీ విధానాలకు పూర్తిగా గులామ్‌గిరి చేశారు. మోడీ మెప్పు కోసం తెగ ఆరాటపడ్డారు. చంద్రబాబు వ్యవహరించిన తీరు, ప్రవేశ పెట్టిన రాష్ట్ర ఆర్థిక విజన్ ... ఎ.పి ప్రయోజనాలను, హక్కులను తీవ్రంగా దెబ్బ తీస్తున్నది. కార్పొరేట్ శక్తులకు రాష్ట్ర సహజ వనరులను అప్పనంగా ధారాదత్తం చేస్తున్నది.

రెండో వైపు రాష్ట్ర ప్రభుత్వం సరిపడ ఆదాయం లేక తీవ్ర నిధుల సమస్యను ఎదుర్కొంటున్నది. పరిమితికి దాటి అప్పులు సేకరిస్తూ రాష్ట్రాన్ని అప్పులమయం చేస్తున్నది. మూలధన పెట్టుబడులకు కోతలు పెడుతున్నది. అత్యవసర మౌలిక సదుపాయాలకు కూడా అవసరమైన నిధులు కేటాయించడం లేదు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలు ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలు, యువగళం హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయకుండా దాటేస్తున్నది. రకరకాల పన్నులు పెంచి ప్రజల నుండి అధిక ఆదాయాన్ని రాబట్టే ప్రయత్నం చేస్తున్నది. ప్రజల ఆదాయాలను, కొనుగోలు శక్తిని దెబ్బతీస్తున్నది. ముఖ్యమంత్రి ఈ వాస్తవ పరిస్థితిని వివరించి, నిధులిచ్చి ఆదుకోవాల్సిన పరిస్థితిపై మోడీ ప్రభుత్వాన్ని నిలేసి ఉండాల్సింది.

వీటిలో ఏ ఒక్క అంశాన్ని సమావేశంలో లేవనెత్తలేదు. రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా విస్మరించారు. కేంద్ర బిజెపికి లొంగి వుండటం ద్వారా కనీసం అదనపు అప్పులు, కొన్ని ప్రాజెక్టులనైనా పొందవచ్చనే తలంపుతో రాష్ట్రానికి చట్టబద్ధంగా రావాల్సిన వేల కోట్ల నిధులను వదిలేసి రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను కేంద్ర మోడీ ప్రభుత్వానికి తాకట్టు పెట్టారు.

పైపెచ్చు కేంద్ర ప్రభుత్వ నయా ఉదారవాద విధానాలను రాష్ట్రాల్లో అమలు చేసేందుకు మూడు ఉపసంఘాలను కేంద్రం నియమించాలని కోరారు. రాష్ట్రాలపై కేంద్రం పెత్తనాన్ని చంద్రబాబు మరింత బలపరుస్తున్నారు. ముఖ్యంగా వచ్చే 22 ఏళ్లలో 15 శాతం వార్షిక వృద్ధిరేటు సాధించి తలసరి ఆదాయం 42 వేల డాలర్లకు తీసుకెళ్లబోతున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్ 2047కి ఆంధ్రప్రదేశ్ వాటా కింద 2.4 లక్షల కోట్ల డాలర్లు జిఎస్‌డిపి సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. వృద్ధి రేటు పెంపు ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ వ్యూహంగా ఉన్నది. ఇందుకోసం ప్రైవేట్ పెట్టుబడులను పెద్దఎత్తున ఆకర్షించాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. అలాగే పిపిపి విధానాన్ని అన్ని రంగాల్లో అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం వయబులిటి గ్యాప్ నిధులు అందించాలని కోరారు. అంటే రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రైవేటీకరణ విధానాలు చేపట్టబోతున్నట్లు, సారవంతమైన భూములు, సుదీర్ఘమైన తీర ప్రాంతం, ఖనిజ, అటవీ సంపదను కార్పొరేట్ల దారాదత్తం చేయటానికి రాష్ట్ర కూటమి ప్రభుత్వం వేగంగా అనేక చర్యలు తీసుకోబోతున్నట్లు స్పష్టం అవుతున్నది. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న నయా ఉదారవాద విధానాల అమలుకు ఎ.పి ని దేశంలో ముందు భాగాన నిలబెట్టటమే రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యంగా కనిపిస్తోంది.

వికసిత భారత్ 2047 కోసం వికసిత రాష్ట్రాల పేర నిర్వహించిన నీతి ఆయోగ్ భేటీ ముఖ్య లక్ష్యం... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలను అన్ని రాష్ట్రాల్లో వేగంగా అమలు చేయడమే. వీటి అమలుకు కేంద్ర రాష్ట్రాలు కలిసి టీమ్ ఇండియాలా పని చేయాలని ప్రధాని ఉపదేశించారు. అంతేగాక ఈ సంస్కరణలను రాష్ట్రాల నుండి నగరాలు, నగరపాలక సంస్థలు, జిల్లాలు, గ్రామ స్థాయి వరకు అమలుచేయాలని అప్పుడే అవి అభివృద్ధి చెంది వికసిత్ భారత్‌లో భాగస్వామ్యం కాగలవని పేర్కొన్నారు. అంటే ఈ సంస్కరణలు గ్రామ స్థాయి వరకు వేగంగా అమలు చేయాలనేది కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.

అంతర్జాతీయ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను భారత్‌కు తరలించటానికి సిద్ధంగా ఉన్నారని అందుకు రాష్ట్రాలు కాలం చెల్లిన చట్టాలను, పెట్టుబడులకు ఆటంకంగా ఉన్న నిబంధనలను, నియంత్రణలను రద్దు చేసి పెట్టుబడి దారులతో స్నేహపూర్వక వాతావరణం కలిగి వారికి రెడ్ కార్పెట్ పర్చాలని రాష్ట్రాలను ప్రధాని కోరారు. భూ చట్టాలను ఇంకా సరళతరం చేయడం, వ్యవసాయ రంగంలో ప్రవేశానికి కార్పొరేట్ శక్తులకు స్వేచ్ఛ కల్పించడం, విద్య, వైద్య రంగాలను మరింత సరళతరం చేయడానికి రాష్ట్రాలు పూనుకోవాలని ఆదేశించారు.

ఈ సంస్కరణలను బలవంతంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేయించటానికి కేంద్ర బిజెపి సిద్ధమైంది. అమలు చేయని ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలపై మరింత వివక్ష, ఆర్థికంగా అణిచివేత చర్యలకు పాల్పడబోతున్నది. ఆర్థిక సంఘం నిధుల్లో కోతలు, కేంద్ర ప్రాయోజిత పథకాల్లో వివక్షత, అప్పుల సేకరణపై ఆంక్షలు, పరిమితిపై కుదింపు, కేంద్ర అభివృద్ధి ప్రాజెక్టులు కేటాయింపు నిరాకరణ, మొత్తం రాష్ట్రాల ఆర్థిక కార్యకలాపాల దిగ్బంధం వంటి క్రూరమైన చర్యలకు కేంద్రం మరింత తెగబడే అవకాశం ఉంది.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత కేంద్రీకృత పద్ధతిలో రాష్ట్రాల ఆర్థిక వనరులపై వ్యవహరించిన ప్రభుత్వం మరొకటి లేదు. ఒకవైపు ప్రలోభాలు పెడుతూ మరోకవైపు రాష్ట్రాలను భయపెడుతూ, వివక్షతా దాడులు చేస్తూ లొంగదీసుకుంటూ ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నది. ఫెడరలిజం అంటే కేవలం దేశంలో ఒక పరిపాలనా విధానం మాత్రమే కాదు. ఇందులో జాతీయ స్ఫూర్తి, చైతన్యం సమ్మిళితమై ఉంటుంది. భారతీయులమనే భావనతో పాటు ప్రతి రాష్ట్ర పౌరుడు పలానా రాష్ట్రానికి చెందిన వాడినని గర్వంగా చెప్పుకుంటారు. ఈ రెండు భావాల మధ్య ఎప్పుడూ ఘర్షణ రాకూడదు. రెండింటి మధ్య సమ భావన ఉండాలి. కానీ నేడు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఫెడరల్ వ్యవస్థపై దాడి చేస్తూ ప్రజల్లో ఉన్న జాతి చైతన్యాన్ని దెబ్బతీస్తున్నది.

కేంద్రం అనుసరిస్తున్న ఈ నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా దేశంలో అనేక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు నిరసనలు, ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. నీతి ఆయోగ్ భేటీలో కూడా అనేక రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, ప్రతినిధులు మోడీ ప్రభుత్వాన్ని నిలదీశారు. కానీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి, కూటమి నేత చంద్రబాబు నాయుడు స్పందించక పోగా కనీసం వారికి మద్దతు కూడా ఇవ్వలేదు. మోడీ విధానాలకు పూర్తిగా గులామ్‌గిరి చేశారు. మోడీ మెప్పు కోసం తెగ ఆరాటపడ్డారు. చంద్రబాబు వ్యవహరించిన తీరు, ప్రవేశ పెట్టిన రాష్ట్ర ఆర్థిక విజన్ ఎ.పి ప్రయోజనాలను, హక్కులను తీవ్రంగా దెబ్బ తీస్తున్నది. కార్పొరేట్ శక్తులకు రాష్ట్ర సహజ వనరులను అప్పనంగా ధారాదత్తం చేస్తున్నది. ముఖ్యంగా కార్మికరంగంలో అమలుకు పూనుకున్న లేబర్ కోడ్లు రాష్ట్రంలోని కార్మిక వర్గానికి శరాఘాతంగా మారనున్నాయి. 'పి 4' పేర పేదరిక నిర్మూలన బాధ్యత నుండి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైదొలగి సంపన్నులు, మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తున్నది.

గత వైసిపి ప్రభుత్వం కూడా మోడీ చుట్టూ ప్రదక్షిణలు చేసి రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టింది. పైపెచ్చు కేంద్ర బిజెపి విధానాలను నిస్సిగ్గుగా బలపరిచింది. ఇంతకన్నా దారుణంగా టిడిపి కూటమి లొంగుబాటు ప్రదర్శిస్తున్నది. ఈ ధోరణి రాష్ట్ర ఆర్థిక, రాజకీయ, ప్రజల ప్రయోజనాలకు పెను ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నది. మోడీ-బాబు కూటమి ద్వయం అమలు చేస్తున్న కార్పొరేట్ విధానాలను ఐక్యంగా తిప్పికొడితేనే రాష్ట్రానికి, ప్రజలకు భవిష్యత్తు. **/ వ్యాసకర్త సెల్ : 9490098792 /**

చట్టం పోలీసుల చుట్టమా?

అభిప్రాయం

తెనాలిలో ముగ్గురు యువకులను పోలీసులు నడిరోడ్డు మీద దారుణంగా కొట్టడంపై పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. కానిస్టేబుల్‌ను కొట్టారు గనుక వారిని అందరి ముందూ కొట్టామని పోలీసు ఉన్నతాధికారులు కూడా చెప్పుకొచ్చారు. రౌడీషీటర్లను అరెస్టు చేయడం, వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం తప్పు కాదు. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంపైనా ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయరు. అలా చేయడానికి పోలీస్ స్టేషన్లు, విచారించి శిక్షలు వేయడానికి కోర్టులూ ఉన్నాయి. చట్ట ప్రకారం శిక్షించకుండా నేరుగా నడిరోడ్డుపై అదీ ఒకరు కాళ్లు నొక్కిపెడితే మరొకరు కొట్టడం. ఇది కచ్చితంగా చట్ట ఉల్లంఘన. మానవ హక్కుల హననం. అంటే పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్నట్లు ప్రవర్తించారు.

రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన టిడిపి, వైసిపి, ఇప్పుడు మరలా టిడిపి ప్రభుత్వం. అదే పోలీసులు, అదే పాలన. మరి ఇలాంటి రౌడీషీటర్లు ఎందుకు పుట్టుకొస్తున్నారు. యథేచ్ఛగా ఎందుకు తిరుగుతున్నారు. ఇవే కాదు. దోపిడీలు, దొంగతనాలు, నిరంతరం గంజాయి రవాణా ఇష్టారీతిగా సాగిపోతోంది. చిన్నారులపై అత్యాచారాలు, మహిళలు, విద్యార్థినులపై దాడులు జరుగు తున్నాయి. అంటే ఎక్కడో లోపం జరుగుతోంది. పెద్దపెద్ద దందాలు, సెటిల్‌మెంట్లు చేసేవారు పోలీసులతో కలిసే ఉంటున్నారు. మరి వారందరినీ ఇలాగే కొడుతున్నారా? తెనాలిలో కానిస్టేబుల్‌ను కొట్టారనే పేరుతో వారి జులుం ప్రదర్శించారు. ఒకవేళ వారిని శిక్షించాలి అనుకుంటే బహిరంగంగా కొట్టనవసరం లేదు.

అంటే పోలీసులు వారి వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారనేది సుస్పష్టం. పైగా చట్టం వారికి కల్పించిన హక్కులను దుర్వినియోగం చేశారు. కోర్టులను, న్యాయవ్యవస్థను అపహాస్యం చేశారు. షెడ్యూలు, వెనుకబడిన కులాలకు చెందిన వారిని విచక్షణా రహితంగా కొట్టడం అంటే పోలీసులను అడిగేవారు ఎవరూ లేరనే ధీమా అన్నా ఉండాలి.

పోలీసులు ఇలా బహిరంగంగా శిక్షించేవారు, ఎక్కువగా రౌడీషీట్లు మోపే వారందరూ దళిత, మైనార్టీ, వెనుకబడిన తరగతులకు చెందిన వారే అధికంగా ఉంటారు. ఇదొక సామాజిక సమస్య. దీని వెనుక ఒక పరిశోధనాత్మక అధ్యయనమే ఉంది. ఎన్‌కౌంటర్లకు గురయ్యేవారు, జైళ్లలో మగ్గేవారిలో ఎక్కువమంది ఎరుకల, దళిత ఇతర కులాలకు చెందినవారే ఉంటారు. ఇది చరిత్ర చెబుతున్న నిజం. వకుళాభరణం లలిత గారు రచించిన మాజీ 'నేరస్త' జాతులు- ఒక పరిశీలన అనే పుస్తకం చదివితే స్టువార్టుపురం, సీతానగరం వంటి చోట్ల సెటిల్‌మెంట్లు ఎందుకు ఏర్పాటయ్యాయో ఇట్టే అర్థమవుతుంది. ఇటీవల వచ్చిన 'జై భీమ్' సినిమాలోనూ తక్కువ కులం వాళ్లనే జైళ్లలో పెట్టడం, నేరాన్ని అంగీకరించాలని కొట్టి చంపడం వంటి చర్యలను మనం చూశాం. అలాగని గంజాయి అమ్మేవారిని, నేరస్తులను సమర్థించాల్సిన అవసరం లేదు. చట్టపరంగా శిక్షించాల్సిందే. పోలీసులు, వారిని నడిపే పాలకుల చుట్టంగా చట్టం ఉండకూడదనేది ఇక్కడ కీలకాంశం. కొన్ని పార్టీల నాయకులు అధికారంలో ఉన్నప్పుడు మాత్రం ఇలాంటి వాటిని సమర్థిస్తూ ఉంటారు. కులాలకూ అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటారు. దీంతో అసలు సమస్య పక్కకు పోయి ఒక రాజకీయ అంశంగా మారి చివరకు బాధితులకు న్యాయం జరగకపోగా వారే మరింత నేరాలకు పాల్పడిన వారుగా చిత్రీకరించబడతారు. తెనాలి ఘటనలో జరిగింది అదే.

- టి. గీతావాణి

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ : editpageps@gmail.com

పార్లమెంటరీ డిప్లమసీ ప్రాముఖ్యత

వ్యాఖ్య

పహల్గాం నేపథ్యంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిందని...ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు బృందాలు పలు దేశాలు పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ దౌత్యం ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడం ముదావహం.

రెండు దేశాల మధ్య వుండే చుట్టరికాన్ని దౌత్య సంబంధం అంటారు. ఇది రెండు ప్రభుత్వాల మధ్య నడిచే వ్యవహారం. ఈ వ్యవహారాన్ని నడపటానికి రాయబారులు, దౌత్య కార్యాలయాలు ఉంటాయి. ఇది ఒక ఎత్తైతే, రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చెయ్యటానికి అనధికార మార్గాలు చాలా ఉంటాయి. ఈ అనధికార మార్గాలు ప్రభుత్వ విధానానికి అనుగుణంగానే వుంటాయి. కానీ వీటి పరిధి విశాలంగా ఉంటుంది. ఈ మార్గాలలో పార్లమెంటరీ దౌత్యం ముఖ్యమైనది. ఒక దేశ పార్లమెంటు నెరిపే దౌత్యంతో మరో దేశం సులభంగా కనెక్ట్ అవుతుంది. ఇది ఇరు ప్రజలకు మధ్య వ్యవహారం. అందుకే పార్లమెంటరీ దౌత్యాన్ని ట్రాక్ 2 డిప్లమసి అంటారు. పార్లమెంటు సభ్యులకుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. దౌత్యవేత్తలు ఒక చట్రంలో పని చేస్తారు.

గుమ్మడిదల రంగారావు

పార్లమెంటరీ బృందాలు ఒప్పందాలు చెయ్యవు. ఒడంబడికలు కుదుర్చుకోవు. అవి చేసేదల్లా ప్రజల మధ్య సుహృద్భావ వాతావరణం కలగచెయ్యటమే. దౌత్యవేత్తలు ఒక మాట అన్నారంటే అది ప్రభుత్వ విధానం అవుతుంది. పార్లమెంటు సభ్యులు చెప్పేది ప్రజల మనోభావన. దానిలో ఒక భావోద్వేగం వుంటుంది. దానిని ప్రభుత్వ విధాన ప్రకటనగా చూడరు.

పైగా వారి భాష దౌత్య భాషకు భిన్నంగా వుంటుంది. అందుకే పార్లమెంటు సభ్యుల మాటలు వినేవారు బాగా కనెక్ట్ అవుతారు. పార్లమెంటరీ దౌత్యంలో మరో ముఖ్యమైన విషయం, స్వదేశంలో ప్రభుత్వానికి విపక్షాలకు అభిప్రాయ బేధాలున్నా, విదేశీ గడ్డ మీద అందరూ ఒకే మాట మీద నిలబడతారు. ఇది మన సంప్రదాయం. అందుకే పార్లమెంటు బృందాలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పని చేసినా, వారి మాట పార్టీ విధానంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఉంటుంది. ఇది మన పార్లమెంటరీ సంప్రదాయపు ఔన్నత్యం. విదేశాలతో సంబంధాలు పూర్తిగా ప్రభుత్వ పరిధిలోని అంశం. ఆ విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకునే పార్లమెంటు సభ్యులు వారి దౌత్యాన్ని నెరపుతారు.

పార్లమెంటరీ దౌత్యానికి ఫ్లెక్సిబిలిటీ ఉంటుంది. ఎందుకంటే దౌత్య అధికారులకు లేని స్వేచ్ఛ వీరికి ఉంటుంది. అందుకనే కొన్ని సందర్భాలలో ఒక ప్రభుత్వం మరో ప్రభుత్వానికి చెప్పటానికి వెనకాడే విషయాలను పార్లమెంటరీ దౌత్యం ద్వారా సాకారం అవుతుంది. పార్లమెంటు బృందం ఒక దేశ పర్యటనకు బయల్దేరే ముందు ఆ బృందంలో సభ్యులు ఎవరు అనేది ఆయా పార్టీల నేతలు నిర్ణయిస్తారు. ప్రస్తుత సందర్భంలో ఆ సంప్రదాయాన్ని ప్రభుత్వం పాటించలేదు. ఇటువంటి సమయంలో రాజకీయ కోణం లేకపోతే బాగుండేది. దేశ ప్రయోజనం ముఖ్యమైనప్పుడు అన్ని పార్టీలను కలుపుకొని పోవాలి కదా. అలా చేయకపోవటం అనుచితం. దానిమీద వివాదం చెయ్యటానికి ఇది సరైన సమయం కాదు.

పార్లమెంటరీ బృందం పర్యటనకు ఒక దేశం వెళ్లే ముందు చాలా కసరత్తు ఉంటుంది. అక్కడ చర్చల్లో ఏ అంశాలు ప్రస్తావనకు వస్తాయి? దానికి మన వారి స్పందన ఎలా వుండాలి? అవతలి వారితో మనం ఏ అంశాలను, ఏ మేరకు కదపాలి? అన్న విషయాల మీద విదేశాంగ శాఖ అధికారులు పార్లమెంటు సభ్యుల బృందానికి బ్రీఫింగ్ ఇస్తారు. సదరు బృందం పర్యటించే దేశానికి మనకు మధ్య వున్న సంబంధాల బలం, బలహీనత లాంటి అంశాలను అధికారులు వివరిస్తారు. ఆ అవగాహనతో పార్లమెంటు సభ్యులు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తారు.

ప్రభుత్వ అధినేతలుగానీ, మంత్రులుగానీ, దౌత్య అధికారులుగానీ వ్యవహరించటానికి కొన్ని ప్రోటోకాల్స్ వుంటాయి. పార్లమెంటు సభ్యులు ఈ ప్రోటోకాల్ చట్రంలో వుండరు. వీరికుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. పార్లమెంటు సభ్యులకు అనేక వర్గాలతో మాట్లాడుకునే స్వేచ్ఛ ఉంటుంది. ఆ వర్గాల వారు పార్లమెంటు సభ్యులతో పాటుగా, ఆ దేశ మేధావులు, కవులు, కళాకారులు, విద్యావేత్తలు, మీడియా సంస్థలు, అక్కడ స్థిరపడిన మన దేశపు సంతతి వారు... వీరందరితో కలివిడిగా మాట్లాడే అవకాశం పార్లమెంటు బృందాలకు ఉంటుంది. అందుకే 'ఆపరేషన్ సిందూర్'ను ప్రపంచానికి చెప్పటానికి, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కూడగట్టటానికి భారత ప్రభుత్వం పార్లమెంటరీ బందాలను పలు దేశాలకు పంపిస్తోంది.

ఈ మధ్యకాలంలో దేశాల ప్రజల మధ్య ద్వైపాక్షిక సత్సంబంధాలు బలోపేతం అవ్వటానికి పార్లమెంటు దౌత్యం ఒక ముఖ్యమైన ఛానల్‌గా ప్రాచుర్యంలోకి వచ్చింది. పార్లమెంటు బృందాలు మరో దేశంలో పార్లమెంటు సభ్యులకు మన దేశం పట్ల సుహృద్భావ వాతావరణం కలిగిస్తాయి. అలాగే ఇతర దేశాల పార్లమెంటు బృందాలు కూడా మన దేశంలో పర్యటించినప్పుడు వారి దేశపు విధానాలకు అవగాహనా కల్పిస్తుంటాయి. ఇది పార్లమెంటరీ వ్యవస్థలో నిరంతరం జరిగే ప్రక్రియ. పార్లమెంటరీ దౌత్యాన్ని బలోపేతం చెయ్యటానికి మన దేశంలో పార్లమెంటరీ మైత్రీ సంఘాలు వున్నాయి. అవి రష్యా, చైనా, జపాన్, దక్షిణ కొరియా, మంగోలియా, వియత్నాం, శ్రీలంక, యూరోపియన్ యూనియన్, లాటిన్ అమెరికా లాంటి ప్రాంతాలతో అనుసంధానమై మైత్రీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి.

మరోవైపు బహు పాక్షిక పార్లమెంటు సంబంధాలు నెరపటానికి కొన్ని అంతర్జాతీయ వేదికలున్నాయి. అందులో ముఖ్యమైనవి కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ), మరొకటి ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపియు). ఈ వేదికలు నిర్వహించే సమావేశాలు ఒక ఎజెండా ప్రకారం నడుస్తాయి. ఉదాహరణకు పర్యావరణ సమతుల్యం, ఆహార భద్రత, బాలల హక్కుల పరిరక్షణ, లాంటి అంశాలు.

ద్వైపాక్షిక సంప్రదింపులు ఒక ఎజెండా చట్రంలో ఇరుక్కొని వుండవు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేపట్టవలసి వచ్చిందీ ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు సభ్యులు సరైన ప్రతినిధులు. ఉగ్రవాద ఘాతుకాలకు మనం బలి అవుతున్నాం కాబట్టి మన పోరాటం మనం చెయ్యాలి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలను ఒప్పించాలి. మన పార్లమెంటు బృందాలు ఉగ్రవాదం మీద మన దేశం వైఖరిని వివరిస్తారు. ఈ వివరణ కేవలం విదేశీ పార్లమెంటులకే కాక అక్కడ ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసే పలుకుబడిగల వర్గాల వారికి కూడా వివరిస్తాయి. ఉగ్రవాదం జరిపే నరమేధానికి మన దేశం ఏవిధంగా నష్టపోయింది, ఏవిధంగా ఇప్పటివరకు సహనం వహించిందీ వివరిస్తారు. ఇవి ఇరు దేశాల ప్రజల మధ్య జరిగే సంప్రదింపులు. అవతలి వారు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వటం, సందేహాలను నివృత్తి చెయ్యటం, అమాయక ప్రజలు ఉగ్రవాదానికి ఏవిధంగా బలి అవుతున్నారో వివరించటం ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనం చేసే పోరాటానికి ప్రపంచ మద్దతు కూడగట్టటానికి గట్టి ప్రయత్నం. 'ఆపరేషన్ సిందూర్' అనే సైనిక చర్య ద్వారా పాకిస్తాన్‌లో వున్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాము. కానీ ఉగ్రవాదం ధ్వంసం కాలేదు. అది ధ్వంసం కావాలంటే ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. అందుకోసం పాకిస్తాన్ మీద ఒత్తిడి తేవాలి. ఉగ్రవాదం ముప్పు ఎప్పుడు, ఎక్కడ కాలు మోపుతుందన్న విషయంలో ప్రపంచమంతా అప్రమత్తంగా ఉండవలసిన ఆవశ్యకతను, బాధను అనుభవించిన జాతిగా మనం వివరించాలి.

> మన పార్లమెంటు బృందాలు ఉగ్రవాదం మీద మన దేశం వైఖరిని వివరిస్తాయి. ఈ వివరణ కేవలం విదేశీ పార్లమెంటులకే కాక అక్కడ ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసే పలుకుబడిగల వర్గాల వారికి కూడా వివరిస్తాయి. ఉగ్రవాదం జరిపే నరమేధానికి మన దేశం ఏవిధంగా నష్టపోయింది, ఏవిధంగా ఇప్పటివరకు సహనం వహించిందీ వివరిస్తాయి. అవతలి వారు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వటం, సందేహాలను నివృత్తి చెయ్యటం, అమాయక ప్రజలు ఉగ్రవాదానికి ఏవిధంగా బలి అవుతున్నారో వివరించటం ఇందులోని ముఖ్యమైన అంశాలు.

'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో పాకిస్తాన్ అదేపనిగా అణ్వస్త్రాల ప్రస్తావన తేవటం ఒక విఫలమైన రాజ్యం చేసే బాధ్యతారాహిత్య ప్రేలాపనగా ప్రపంచానికి మనం చూపెట్టాలి. ఉగ్రవాదాన్ని ప్రపంచం ఒకింత ఉదాసీనతతో చూసినా, అణ్వస్త్రాల విషయం అలా కాదు. 1945లో హిరోషిమా, నాగసాకి నగరాల మీద అణుబాంబులు వేసినప్పటి నుంచి నేటి వరకు అణ్వస్త్రాలను యుద్ధంలో ప్రయోగించాలన్న ఆలోచన ఎవరికీ రాలేదు, ఒక్క పాకిస్తాన్‌కి తప్ప. 1945 తరువాత ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు జరిగాయి. కానీ ఏనాడూ అణుబాంబుల ప్రస్తావన తెర పైకి రాలేదు. అణ్వాయుధాలు ప్రయోగించితే మానవాళి మొత్తం న్యూక్లియర్ నిర్యాణం ఎదుర్కోవలసి ఉంటుంది. కాబట్టి అస్థిరమైన రాజకీయ వ్యవస్థ చేతిలో అణ్వాయుధాలు ఎంత ప్రమాదమో, అలాంటి ఆయుధాలను నిర్వీర్యం చేయవలసిన అవసరం గురించి ప్రపంచానికి నొక్కి వొక్కాణించాలి. ఈ ప్రక్రియలో మన పార్లమెంటు బృందాలు అనుకున్న ఫలితాలు సాధిస్తాయని ఆశిద్దాం.

(వ్యాసకర్త లోక్‌సభ సచివాలయంలో మాజీ డైరెక్టర్)

ట్రంప్‌నకు మోడీ దాసోహం

- టిడిపి అవకాశవాద రాజకీయాలు చెల్లవు
- పాములపాడులో సిపిఎం కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో వి. మధు

బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు ఎం.ఎ.గఫూర్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి, నంద్యాల కలెక్టరేట్

ట్రంప్‌కు ప్రధాని మోడీ దాసోహం అయ్యారని, అయనకు భయపడే కాల్పుల విరమణ ప్రకటించారని సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి వి. మధు విమర్శించారు. నంద్యాల జిల్లా పాములపాడు మండల కార్యాలయాన్ని (నెమలి వెంకటరెడ్డి భవన్) గురువారం ప్రారంభించారు. తొలుత పార్టీ సీనియర్ నాయకులు రామేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. నెమలి వెంకటరెడ్డి భవన్‌ను వి.మధు, సీనియర్ నాయకులు బత్తిని సుదర్శన్, ఐరన్ మీటింగ్ హాల్‌ను సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు ఎంఎ గఫూర్, రైతు సంఘం కార్యాలయాన్ని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్ ప్రారంభించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి డి.స్వాములు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో మధు మాట్లాడుతూ.. టిడిపి మహానాడులో లౌకికవాదం గాలికి వదిలేసిందని విమర్శించారు. టిడిపి అవకాశవాద రాజకీయాలు ఇక చెల్లవని తెలిపారు. హిందూముస్లిముల మత సామరస్యం గురించి, మత వైషమ్యాల గురించి మహానాడులో మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. పహల్గాం దాడికి ప్రతిగా పాకిస్థాన్ సంగతి తేలుస్తామని బిజెపి, విశ్వహిందూ పరిషత్, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు మాట్లాడుతున్నారని, అయితే ఉగ్రవాదులను ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. రాష్ట్రాలకు హక్కులు లేకుండా చేస్తున్నారని, కేంద్రం పోకడలపై ఎపిలోని రాజకీయ పార్టీలు పోరాటం చేయాలని, ఆయన పేరుతో మహానాడు జరిపిన చంద్రబాబు మోడీకి బానిసైపోయారని విమర్శించారు. టిడిపి, వైసిపి, బిజెపిలకు ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులేనని చెప్పారు. గఫూర్ మాట్లాడుతూ.. బిజెపి విధానాలు ప్రజలకు వినాశకరమని అన్నారు. నూతన కార్యాలయం.. పాములపాడు మండలంలో కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం తేవడానికి, ప్రజా పోరాటాలకు తోడ్పడాలని సూచించారు. మోడీ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ జపాన్‌ను దాటిపోయిందని ఊదరగొడుతున్నారని, జపాన్ తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలతో పోలిస్తే భారత్ 130వ స్థానంలో ఉందని తెలిపారు. 2019లో బిజెపిని తిట్టిన చంద్రబాబు ఇప్పుడు పొగుడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రయివేటు భాగస్వామ్యంతో రూ.80 వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు కడితే రైతులపై భారం పడుతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ మాట్లాడుతూ.. కార్యాలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలి

జగన్ చేసుకున్న సెకి ఒప్పందాన్ని రద్దు చేస్తానని ఎన్నికల ముందు చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక మాట మార్చి ఒప్పందాన్ని 20 ఏళ్ల పాటు కొనసాగిస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని వి. మధు విమర్శించారు. నంద్యాల జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మహానాడులో చంద్రబాబు నాయుడు మాట్లాడిన తీరు రాబోయే కాలంలో ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గం చూపలేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీని పొగడ్తలతో ముంచెత్తడానికి మహానాడు పెట్టినట్లు ఉందని విమర్శించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులను పట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని, ట్రంప్ వ్యాపార టారిఫ్‌లకు తలొగ్గి కాల్పుల విరమణ చేశారని, ట్రంప్‌కు మోడీ దాసోహం అంటున్నారని తెలిపారు. దేశ అంతరంగిక విషయాల్లో ట్రంప్ జోక్యాన్ని నిలువరించడంలో మోడీ విఫలమయ్యారన్నారు.

కడప మేయర్‌కు ఊరట

ప్రజాశక్తి-అమరావతి

కడప మేయర్ కె సురేష్ బాబుకు హైకోర్టులో ఊరట లభించింది. మేయర్ పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను సింగిల్ జడ్జి ఆమోదించగా, డివిజన్ బెంచ్ రద్దు చేసింది. మేయర్‌గా సురేష్‌బాబు తొలగింపు ఉత్తర్వులు అమల్లోకి రానందున స్టేటస్‌కో (యథాతథ స్థితి) ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు జస్టిస్ నూనెపల్లి హరినాథ్, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావుతో కూడిన ధర్మాసనం గురువారం ప్రకటించింది. మేయర్‌గా సురేష్ బాబును కొనసాగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మొత్తం వ్యవహారంపై చట్ట ప్రకారం తిరిగి విచారణ జరపాలని, సురేష్ బాబు వాదనలు వినిపించేందుకు ప్రభుత్వం అవకాశం ఇవ్వాలంది. మేయర్ పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్రం ఈ నెల 14న జిఓ 446 జారీ చేయడాన్ని సురేష్‌బాబు హైకోర్టులో సవాల్ చేశారు. ఆ జిఓ అమలును నిలిపేసేందుకు సింగిల్ జడ్జి నిరాకరించారు. దీనిని ఆయన డివిజన్ బెంచ్ వద్ద సవాల్ చేశారు. సీనియర్ అడ్వకేట్ ఎస్ శ్రీరామ్ వాదిస్తూ, పిటిషనర్ కుటుంబ సభ్యులు చేస్తున్న కాంట్రాక్టు పనులు గురించి పిటిషనర్ సురేష్ బాబుకు తెలియదన్నారు. పదవీకాలం ఉండగానే తొలగింపు జిఓ ఏకపక్షమన్నారు. దీనిపై గవర్నమెంట్ స్పెషల్ ప్లీడర్ యతీంద్రదేవ్ స్పందిస్తూ, అన్నీ లోతుగా పరిశీలన తర్వాతే తొలగింపునకు జిఓ వెలువడిందన్నారు. జిఓ 446 విషయంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి సింగిల్ జడ్జి నిరాకరించారని చెప్పారు. వాదనల తర్వాత హైకోర్టు, మేయర్‌గా సురేష్‌బాబును తొలగింపు ఉత్తర్వులు అమల్లోకి రానందున స్టేటస్‌కో ఆర్డర్ ఇస్తున్నట్లు ప్రకటించింది.

పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ (Piramal Finance)
సిఐఎన్ : L65910MH1984PLC032639
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి భవనం, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400070-టి+91 22 3802 4000
శాఖ కార్యాలయం : డో.నం.7-1-615, 616 మరియు 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016. తెలంగాణ
సంప్రదించాల్సిన వ్యక్తి : 1. రమణారావు-9849271633, 2. రోహన్ సావంత్-9833143013.

ఇ- వేలం అమ్మకపు ప్రకటన- తదుపరి అమ్మకం

రుణగ్రహీత/ల నుండి బకాయి మొత్తాల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారిచే దిగువ పేర్కొన్న సెక్యూర్డు అసెట్ యొక్క స్వాధీనం చేసుకునేందుకు అనుగుణంగా స్వాధీనంలోని దిగువ వివరించినట్లుగా స్థిరాస్తి యొక్క కొనుగోలు కొరకు "ఎక్కడ ఎలాఉన్నది, అక్కడది అలాగే ప్రతిపాదికన" క్రింది సంతకం దారుడు ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు, వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

లోన్ కోడ్/శాఖ/ రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా- ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్ మొత్తం (ఇఎమ్‌డి) 10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (27.05.2025)
లోన్ కోడ్ నెం: 02400006229, విజయవాడ (బ్రాంచ్), రవి కుమార్ చలసాని (రుణగ్రహీత), సుష్మా చలసాని (సహ -రుణగ్రహీత 1)	తేది.12-05-2021, రూ.1692245/-, (రూపాయిలు పదహారు లక్షల తొంభై రెండు వేల రెండు వందల నలభై ఐదు మాత్రమే)	ప్లాట్ నెం.1మరియు 2, ఎల్‌పి నెం.148/2015/విజేఎ, మంగళపురం రోడ్, చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీ దగ్గర, లక్ష్మీపురం, చల్లపల్లి కృష్ణ ఆంధ్రప్రదేశ్:-520002లోని విస్తీర్ణం కలిగియున్న ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం:ప్లాట్ నెం.3, తూర్పు: ఇతర స్థలాలు, పడమర: 40' వెడల్పు రోడ్డు.	రూ. 1680000/- (రూపాయలు పదహారు లక్షల ఎనభై వేలు మాత్రమే)	రూ. 168000/-, (రూపాయలు ఒక లక్ష అరవై ఎనిమిది వేలు మాత్రమే)	రూ. 3528030/- (రూపాయలు ముప్పైఐదు లక్షల ఇరవై ఎనిమిది వేల ముప్పై మాత్రమే)
లోన్ కోడ్ నెం: 02400005624, విజయవాడ (బ్రాంచ్), ఉషా కిరణ్ కోకా (రుణగ్రహీత), వెంకట నాగ మహేష్ కోకా (సహ-రుణగ్రహీత 1)	తేది. 22-05-2021, రూ. 2469453/-, (రూపాయలు ఇరవై నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగువందల యాభై మూడు మాత్రమే)	డోర్ నెం: 18/299, వార్డ్ నెం: 18, కొక్కవారి వీధి, షాదిఖానా రోడ్డు ప్రాంతం, అప్సర లాడ్జ్ వెనుక ప్రాంతం, ఇంగ్లీష్ పల్లెం, మచిలీపట్నం కృష్ణ ఆంధ్రప్రదేశ్: 521001లోని విస్తీర్ణం కలిగియున్న ఆస్తి మొత్తం భాగం.సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల డోర్ నెం:18/278& ఇతరుల ఇల్లు, దక్షిణం: ఇతరుల ఇల్లు & డోర్ నెం: 18/299 పార్ట్, తూర్పు: దాతల భూమి లాక్ చేయబడిన ఆస్తి, పడమర: రోడ్డు & కె.ఎన్.ఎస్.ఎస్.రావు ఇల్లు.	రూ. 2070000/- (రూపాయలు ఇరవై లక్షల డెబ్బై వేలు మాత్రమే)	రూ. 207000/-, (రూ. రెండు లక్షల ఏడు వేలు మాత్రమే)	రూ. 4889737/- (రూపాయలు నలభై ఎనిమిది లక్షల ఎనభై తొమ్మిది వేల ఏడు వందల ముప్పై ఏడు మాత్రమే)

ఇ-వేలం తేది: 20-06-2025, ఉ॥11.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు (ప్రతి 5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది: 19-06-2025, సా.4.00 గం.లకు ముందు.
అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి అందించిన లింక్ www.piramalfinance.com/e-Auction.html లేదా మా ఇ మెయిల్ piramal.auction@piramal.com ను చూడవచ్చును.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు సర్ఫాసీ యాక్ట్ క్రింద చట్టబద్ద 15 రోజుల అమ్మకపు ప్రకటన
పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును ఇందుమూలంగా పేర్కొనుట ఏమనగా, వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతో పూర్తిగా సెక్షన్ 13(2)లో పేర్కొన్నట్లుగా మొత్తాలను చెల్లించవలెను, విఫలం చెందిన ఏదైతే ఆస్తిని వేలం/అమ్మకం జరుపబడుతుంది మరియు మిగతా బకాయిలను రుణగ్రహీత/హామీదారు నుండి వడ్డీ మరియు ఖర్చులతో రికవర్ చేయబడుతుంది. రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు దయచేసి గమనించ వలసింది ఏమనగా ఇక్కడ షెడ్యూల్ చేయబడిన వేలం ఏ కారణం చేతనైనా విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రైవేట్ ఒప్పందం ద్వారా దాని భద్రతను అమలు చేయవచ్చు.
తేది : 30.05.2025, ప్రదేశం : క్రిష్ణా, ఆం.ప్ర | సం/- (అధీకృత అధికారి), పిరమల్ క్యాపిటల్ మరియు హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

అసంఘటిత కార్మికులకు నిలిచిన బీమా చెల్లింపులు

- ఏడాదిగా ఎటూ తేల్చని టిడిపి కూటమి ప్రభుత్వం
- బీమా కంపెనీలతో చర్చల్లో ప్రతిష్టంభన

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో అసంఘటితరంగ కార్మికులకు ఏడాదిగా బీమా పరిహారం చెల్లింపులు నిలిచి పోయాయి. 2014 నుంచి 2019 వరకు చంద్రన్న బీమా, 2019 నుంచి 2024 వరకు వైఎస్ఆర్ బీమా చెల్లింపులు జరిగాయి. 2024లో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక శాఖ నుంచి బీమా చెల్లింపులు ఒక్క రూపాయి జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వానికీ, వివిధ బీమా కంపెనీలకూ మధ్య ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు ఒప్పందం జరగకపోవడమే ఇందుకు కారణం. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతేడాది కాలంలో వివిధ సంఘటనల్లో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 22 వేల మంది అసంఘటితరంగ కార్మికులు ప్రమాదాలకు గురయ్యారు. వీరిలో దాదాపు 5,200 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇందుకు సంబంధించిన క్లయిములన్నీ సచివాలయాల్లో పెండింగ్‌లో ఉన్నాయి. గాయపడిన వారికి మెడికల్ బోర్డు వైకల్య శాతం నిర్ధారణ ఆధారంగా ఆర్థిక సాయం అందుతుంది. కార్మికులుగానీ, వారి కుటుంబ సభ్యులుగానీ మృతి చెందినా పరిహారం ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వం కార్మికుల తరపున ప్రీమియం చెల్లించకపోవడంతో కార్మిక శాఖ ఈ క్లయిములను ఇంతవరకూ స్వీకరించలేదు. మృతుల కుటుంబాలు బీమా పరిహారం కోసం ఎదురు చూస్తున్నాయి. అసంఘటితరంగ కార్మికుల బీమా ప్రీమియం విషయంలో నేషనల్ ఇన్సూరెన్సు, యునైటెడ్, ఓరియంటల్, జనరల్ ఇన్సూరెన్సు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు జరిపిన చర్చలు కొలిక్కి రాలేదు. ప్రమాద బీమా గరిష్ట పరిమితి ప్రస్తుతం రూ.5 లక్షలు ఉంది. దీన్ని ఇప్పుడు రూ.10 లక్షలకు పెంచాలని బీమా కంపెనీలను రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు సమాచారం. కార్మికునితోపాటు కుటుంబంలో ఎంతమంది సభ్యులుంటే అందరికీ బీమా వర్తింపజేస్తామని ఇందుకుగానూ ఒక్కో కార్మికుడి తరపున ఏడాదికి వంద రూపాయల చొప్పున ప్రీమియం చెల్లించాలని బీమా కంపెనీలు కోరినట్టు, రూ.50 చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్టు కార్మిక శాఖ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కార్మిక శాఖ ముఖ్యకార్యదర్శి వాణి ప్రసాద్ బీమా కంపెనీల రాష్ట్ర అధికారులతో చర్చించినా ప్రీమియం విషయం కొలిక్కి రాలేదు. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లినా ఆమె కూడా బీమా కంపెనీలకు అనుకూలంగామాట్లాడినట్టు సమాచారం. దీంతో, ఈ అంశంపై ప్రతిష్టంభన నెలకొంది. బీమా కంపెనీలకు ప్రీమియంగా చెల్లించే సొమ్మును ప్రభుత్వం వద్దే ఉంచుకొని సిఎంఆర్ఎఫ్ ద్వారా బీమా చెల్లింపులు నేరుగా కార్మికులకు, వారి కుటుంబాలకు చెల్లిస్తే ఎలా ఉంటుందనే అంశం పై రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ అధికారుల అభి ప్రాయం కోరినట్టు తెలిసింది. కార్మికుని ప్రీమి యం కింద రూ.50 చొప్పున 80 లక్షల మందికి సంబంధించి రూ.40 కోట్ల చెల్లిస్తే సరిపోతుందని అంచనాకు వచ్చినట్లు సమాచారం. వైసిపి ప్రభుత్వ హయాంలో ఉచిత పంటల బీమా పేరుతో ఇదే విధానాన్ని అమలు చేశారని, అసం ఘటితరంగ కార్మికులకు కూడా ఇదే విధానాన్ని అమలు చేస్తే ఎలా ఉంటుందనే దానిపై టిడిపి కూటమి ప్రభుత్వం తర్జన భర్జనలు పడుతున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో గలేడాది కాలంలో జరిగిన వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబాల్లో కొందరికి సిఎం రిలీఫ్ ఫండ్ లేదా జిల్లా కలెక్టర్ల అత్యవసర నిధి నుంచి కొంతమేరకు చెల్లింపులు జరుగుతున్నాయని, బీమా క్లయిములు మాత్రం పెండింగ్‌లో ఉన్నాయని కార్మిక శాఖ వర్గాలు తెలిపాయి. కార్మికుడుగానీ, కార్మికుని కుటుంబ సభ్యులుగానీ ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు, అనారోగ్యంతో మృతి చెందితే రూ.2 లక్షలు, సహజ మరణమైతే రూ.30వేలు గతంలో అమలయ్యేది.

BEFORE THE HON BLE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

O.A. No. 441 OF 2025

BETWEEN:
Punjab National Bank, Rep. by it's Chief Manager, Circle Sastra Center, Vijayawada.
AND
M/s. Aditya Electronics and Home Appliances and others.
NOTICE TO DEFENDANT 1 & 2
1. **M/s. Aditya Electronics and Home Appliances (GST REG No. 37AQQPG4111J1ZS) Rep by it's prop. Mr. G.Seshagiri Rao,** Door No.8-7-94, Gollamudivari Street, Sattenapalli, Andhra Pradesh-522403.
2. **Mr. G.Seshagiri Rao (PAN No.AQQPG4111J),** 20-2-85/16, Nagannakunta, Rajiv gruha kalpa Apartments, Sattenapalli, A.P-522403. And also address at: Door No. 8-7-94, Gollamudivari Street, Sattenapalli, Andhra Pradesh-522403. Contact No. 9030503636. **...Defendants**

SUMMONS/NOTICE BY WAY OF PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED FOR SHOULD NOT BE GRANTED

Whereas the applicant has instituted an application u/s 19 of the Recovery of the Debts Due to Banks and Financial Institution Act, 1993 against you for the recovery of the sum mentioned therein together with the current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10.30 am** or at such time immediately thereafter according to the convince of Tribunal on **26-06-2025** to answer the claim.
2. A copy of the application is enclosed herewith. The copies of the annexure are also enclosed. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
5. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
Given under my hand and the seal of this Tribunal on this **23rd day of May 2025.**
Sd/- Assistant Registrar
Debts Recovery Tribunal, Visakhapatnam

కోర్టు ధిక్కార పిటిషన్ డిస్మిస్

ప్రజాశక్తి-అమరావతి: చత్తీస్‌గఢ్ రాష్ట్రం, నారాయణపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు నేతలు నంబాల కేశవరావు, సజ్జా వెంకట నాగేశ్వరరావు మృతదేహాలను అప్పగించాలన్న హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారంటూ దాఖలైన కోర్టు ధిక్కార పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఎన్‌కౌంటర్ జరిగింది, అంత్యక్రియలు జరిగిందీ చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కాబట్టి ఈ వ్యవహారంపై విచారణ పరిధి రాష్ట్ర హైకోర్టుకు లేదని పేర్కొంది. కనుక కోర్టు ధిక్కార పిటిషన్‌ను కొట్టేస్తున్నట్లు జస్టిస్ నూనెపల్లి హరినాథ్, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావుతో కూడిన ధర్మాసనం గురువారం ప్రకటించింది.

అన్‌ఎయిడెడ్ పాఠశాలల గుర్తింపు గడువు పదేళ్లకు పెంపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల గుర్తింపు గడువును ప్రభుత్వం పదేళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కార్యదర్శి కోన శశిధర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల్లో ఎపి బాలల నిర్బంధ విద్యా హక్కు నిబంధనలను సవరిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు.

బహిరంగ ప్రకటన

ICICI Home Finance | నమోదిత కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబాయి-400051.
కార్పొరేట్ కార్యాలయం : ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబాయి-400059
శాఖ చిరునామా : 54-20-1బి, యూనిట్ నెం.4, 3వ అంతస్తు, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డు నెం.2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి") నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారుల పేర్లు (లోన్ అకౌంట్ నెంబరు) మరియు చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	అబ్దుల్ అజీజ్ (రుణగ్రహీత), కమురున్నీసా (సహ-రుణగ్రహీత), డోర్ నెం.4 1 1సి, కొత్త మసీదు రోడ్, రాజుపేట, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్- 521001. LHVJW0 0001397246.	1వ ఐటం: వార్డు నెం.5, నూరుద్దీన్‌పేట, ఎదురుగా రాజుపేట మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్-521001 పరిధిలోని 111 మరియు 1/2 చ.గ.ల విస్తీర్ణంలోని ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్, డి.నెం.5/147-1, న్యూ డి.నెం.5/147-1 మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు:మా సరిహద్దు గోడ మరియు మొహమ్మద్ యాకూబ్ స్థలం, దక్షిణం: మా సరిహద్దు గోడ మరియు సయ్యద్ హాజీ స్థలం మరియు ఇల్లు, పశ్చిమం: మా సరిహద్దు గోడ మరియు మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: 2వ ఐటం. 2వ ఐటం: 39 మరియు 1/2 చదరపు గజాల విస్తీర్ణంలో ఆర్‌సిసి బిల్డింగ్. సరిహద్దులు: మా సరిహద్దు గోడ మరియు మొహమ్మద్ యాకూబ్ ఇల్లు మరియు స్థలం, దక్షిణం: 1వ ఐటం, పడమర: మా సరిహద్దు గోడ మరియు మున్సిపల్ రోడ్డు దాటి, ఉత్తరం: మహమ్మద్ రహమతుల్లా బేగ్ ఖాళీ స్థలం. పైన ఉన్న రెండు స్థలాలను జోడించడం ద్వారా మొత్తం విస్తీర్ణం 151 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భవనాలు మరియు నిర్మాణాలు.	21-05-2025 Rs. 19,73,329/-	10-05-2025
2.	పొనుగుమాటి వెంకటేశ్వరరావు (రుణగ్రహీత), పొనుగుమాటి వంశీ రాజ్ కుమార్ (సహ-రుణగ్రహీత), 10-51-1 పెనమలూరు, పెనమలూరు విజయవాడ, విజయవాడ ఆంధ్రప్రదేశ్-521139. LHVJW00001509910.	ప్రైమరీ హెల్త్ కేర్, పెనమలూరు గ్రామ పంచాయితీ మరియు మండలం, కంకిపాడు ఎస్ఆర్‌ఓ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర, పెనమలూరు విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్-521137 పరిధిలోని డోర్ నెం.10-51 దగ్గలోని 193.60 చ.గ.లకుగాను 135.86 చ.గ.ల విస్తీర్ణంతో ఆర్ఎస్ నెం.238 కలిగిన ఆస్తి మొత్తం. సరిహద్దులుగా: ఉత్తరం: పంచాయతీ రోడ్, దక్షిణం: కొత్తూరి లారెన్స్ ఆస్తి, తూర్పు: బొంగులూరి మోహన్ ఆస్తి, పడమర: పంచాయతీ రోడ్.	21-05-2025 Rs. 3,34,595/-	10-05-2025
3.	పొనుగుమాటి వెంకటేశ్వరరావు (రుణగ్రహీత), పొనుగుమాటి వంశీ రాజ్ కుమార్ (సహ-రుణగ్రహీత), 10-51-1 పెనమలూరు, పెనమలూరు విజయవాడ, విజయవాడ ఆంధ్రప్రదేశ్-521139. LHVJW00001509940.	ప్రైమరీ హెల్త్ కేర్, పెనమలూరు గ్రామపంచాయితీ మరియు మండలం, కంకిపాడు ఎస్ఆర్‌ఓ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర, పెనమలూరు విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్-521137 పరిధిలోని డోర్ నెం.10-51 దగ్గలోని 193.60 చ.గ.లకుగాను 135.86 చ.గ.ల విస్తీర్ణంతో ఆర్ఎస్ నెం.238 కలిగిన ఆస్తి మొత్తం. సరిహద్దులుగా: ఉత్తరం: పంచాయతీ రోడ్, దక్షిణం: కొత్తూరి లారెన్స్ ఆస్తి, తూర్పు: బొంగులూరి మోహన్ ఆస్తి, పడమర: పంచాయతీ రోడ్.	21-05-2025 Rs. 17,572/-	10-05-2025

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.
తేది: 30 మే, 2025
ప్రదేశం: మచిలీపట్నం, విజయవాడ
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

సమస్యలు పరిష్కరించాల్సిందే

గుంటూరులో జొమాటో కార్మికుల నిరసన

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు

ప్రజాశక్తి-గుంటూరు

తమ సమస్యలు పరిష్కరించాలని, తమపై ఇచ్చిన తప్పుడు పోలీసు ఫిర్యాదులు వెనక్కి తీసుకోవాలని, బ్లాక్ చేసిన జొమాటో ఐడిలను తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ గురువారం జొమాటో కార్మికులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. గుంటూరు జిల్లా బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో గిగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు సోగా బ్రహ్మయ్య మాట్లాడారు. పీక్ హవర్స్‌లో పే అవుట్ రూ.15 ఇవ్వాలని, మిగిలిన సమయంలో రూ.10 ఇవ్వాలని, రెస్టారెంట్ వెయిటింగ్ టైం నిమిషానికి ఒక రూపాయి ఇవ్వాలని, ఆర్డర్స్ టార్గెట్‌ను రూ. 22 నుండి 18కి తగ్గించాలని గత సంవత్సర కాలంగా జొమాటో కంపెనీ ప్రతినిధులను కార్మికులు కోరుతున్నారని, దీనిపై యాజమాన్యం స్పందించకపోవడంతో గురువారం పనులు నిలుపుదల చేశారని తెలిపారు. గిగ్ యూనియన్ గౌరవాధ్యక్షులు బి ముత్యాలరావు మాట్లాడుతూ కంపెనీ ప్రతినిధులు సమస్య పరిష్కరించకపోగా కార్మికులపై తప్పుడు ఫిర్యాదులు ఇస్తున్నారన్నారు. కార్మికులపై ఇచ్చిన తప్పుడు పోలీస్ కంప్లైంట్ వెనక్కి తీసుకోవాలని, బ్లాక్ చేసిన కార్మికుల ఐడిలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు బి లక్ష్మణరావు, గుంటూరు నగర (తూర్పు కమిటీ) ప్రధాన కార్యదర్శి కట్లగుంట శ్రీనివాసరావు, జొమాటో కార్మికులు రణధీర్, శశికుమార్, వెంకట్, నరసింహారావు, వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

Mahindra FINANCE
నమోదిత కార్యాలయం : గేట్‌వే భవనం, అపోలో బందర్, ముంబై-400 001.
కార్పొరేట్ కార్యాలయం : బి వింగ్, 3వ అంతస్తు, అగస్త్య కార్పొరేట్ పార్క్, పిరమల్ అమితి భవనం, సుందర్ బాగ్ లేన్, కమని జంక్షన్, కుర్లా, పశ్చిమ ముంబై-400 070.

(రూల్ 8(6)తో చదువుతూ రూల్ 9(1) క్రింద) స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)తో చదువుతూ రూల్ 9(1) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ("సర్ఫాసీ యాక్ట్") క్రింద బ్యాంక్‌కు ఛార్జ్‌చేయబడిన స్థిర అసెట్ యొక్క అమ్మకం కొరకు ఇ వేలం విక్రయ నోటీసు.
సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, మహీంద్ర అండ్ మహీంద్ర ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ("సెక్యూర్డ్ క్రెడిటర్/ఎన్‌బిఎఫ్‌సి") కు తనఖా పెట్టబడిన/ఛార్జ్‌చేయబడి క్రింద పేర్కొనబడిన స్థిరాస్తులను ఇక్కడ క్రింద వివరించిన రూల్స్‌తో చదువుతూ సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద బ్యాంక్ యొక్క అధీకృత అదికారి ద్వారా స్వాధీనం చేసుకోవడమైనది. బ్యాంక్ యొక్క వడ్డీ ప్లస్ బకాయిల **రికవరీ కొరకు పేర్కొన్న తేదీలలో** "ఎక్కడ ఉన్నది అక్కడే", "ఉన్నది ఉన్నట్లుగా" "ఏమైనా ఉంది" మరియు "రీసోర్స్ లేకుండా ప్రాతిపదికన" దిగువ ఇ-వేలం షెడ్యూల్ ప్రకారం బిడ్‌లను ఆహ్వానించడం ద్వారా నిబంధనలలోని రూల్స్ 8 మరియు 9 క్రింద ఇక్కడ వివరించబడింది :

పార్టీలు, బకాయిలు మరియు ఆస్తి యొక్క సంక్షిప్త వివరణ

రుణగ్రహీతలు/ తనఖాదారుల పేరు	డిమాండ్ మొత్తం, డిమాండ్ నోటీసు తేది మరియు స్వాదీనతా నోటీసు తేది	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	డాక్యుమెంట్లతో పాటు బిడ్ల రసీదు కొరకు చివరి తేది	ఇ-వేలం తేది మరియు సమయం	ఆర్‌పి, ఇఎమ్‌డి మరియు బిఐఎ	అధీకృత అధికారి పేరు, సంప్రదించాల్సిన నం. మరియు ఇ మెయిల్ ఐడి
మెసెర్స్.శ్రీ సాయి సింహాద్రి టైర్స్ (రుణగ్రహీత), శ్రీ.ఇప్పల హరి కిరణ్ రెడ్డి (సహ రుణగ్రహీత 1) శ్రీ. ఇప్పల చిన్నవెంకట రెడ్డి (సహ రుణగ్రహీత 2), శ్రీ. ఇప్పల హరి కిరణ్ రెడ్డి (తనఖాదారులు)	డిమాండ్ మొత్తం : రూ.22,58,058.42/- (ఇరవై రెండు లక్షల యాభై ఎనిమిది వేల యాభై ఎనిమిది రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే) 20 సెప్టెంబరు, 2021 నాటికి 13(2) డిమాండ్ నోటీసు తేది : 18.11.2021 స్వాధీనతా తేది : 08.03.2022	09.06.2025 to 13.06.2025 Between 11:00 AM to 5:00 PM	19.06.2025	ఇ వేలం తేది : 20.06.2025 ఇ వేలం సమయం : ఉ.11.00 గం. నుండి సా.05.00 గం.	రిజర్వు ధర : 20,00,000/- (ఇరవై లక్షల రూపాయలు మాత్రమే) ధరావత్తు : 2,00,000/- (రెండు లక్షల రూపాయలు మాత్రమే) బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం : రూ.10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)	శ్రీ.అజయ్ ఎస్ ఆర్ +91 9645105696 ajayan.sr@mahindrafinance.com. శ్రీ.వి.ఎస్.సాయి గణేష్ వెలమూరి, +918712299319. sai.velamuri@mahindrafinance.com. శ్రీ.తిరుప్తి పర్వాడి +91 9158356607. trupti.parvadi@mahindrafinance.com. శ్రీ. వారద్ భర్నుకె +91 8097185044. varad.bharnuke@mahindrafinance.com.

ఆస్తి వివరాలు : అంశం నం.1 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి ఉపజిల్లా, సత్తెనపల్లి మున్సిపల్ ఏరియా, సత్తెనపల్లి గ్రామం వద్ద ఉన్న స్థలం మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ డో.నం.38/1, తూర్పు వైపు ప్లాట్ నం.97 మరియు ప్లాట్ నం.96 కొలిచే ఏరియా 440 చ.గ.లు. **మరియు హద్దులు : తూర్పు** : ప్లాట్ నం.95 తో ప్లాన్- 72'-0, **పడమర :** దొరేడియా తిరుపతిరావుకు విక్రేత ద్వారా అమ్మబడిన ప్లాట్ నం.97 సైట్- 72, **దక్షిణం :** 30 అ.లు. వెడల్పు రోడ్డు 55'-0, **ఉత్తరం :** ప్లాన్ ప్రకారం ప్లాట్ నం.98- 55'-0.
అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు, దయచేసి అందించిన లింక్ **https://www.mahindrafinance.com/sme-loans/auction-notices** లేదా అధీకృత అధికారులు/సంప్రదించాల్సిన వ్యక్తులు : శ్రీ.బాలాజీ మన్నూర్, మొబైల్ నం.7977701080, ఇ మెయిల్ ఐడి : **Mannur.govindarajan@c1india.com.** వద్ద సంప్రదించగలరు.
తేది : 30.05.2025
ప్రదేశం : గుంటూరు, ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి
మహీంద్ర అండ్ మహీంద్ర ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL ప్రొటెక్టింగ్ ఇన్వెస్టింగ్ ఫైనాన్స్ అడ్వైసింగ్
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: ఇండియన్ రేయాన్ కాంపౌండు, వెరవల్, గుజరాత్-362266.
కార్పొరేట్ ఆఫీసు: 3వ అంతస్తు, 40-1-52సి, కెబిసిఎల్ బిల్డింగ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురుగా, బెంజ్ సర్కిల్ ఎంజి రోడ్ దగ్గర, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010.

అనుబంధం-4
స్వాధీనత ప్రకటన
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) చూడండి)

[illegible]

ప్రదేశం: విజయవాడ, తేది: 28.05.2025
LAN : ABFLVJWLAP0000056096 & ABFLVJWLAP0000102943
సం/- అధీకృత అధికారి (ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్) (మొబైల్: 9686701466)

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
రికవరీ సెక్షన్, గురునానక్ కాలనీ, విజయవాడ. ఫోన్: 0866-2468600

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ/శ్రీమతి కోలా అనురాధ** (ఇక మీదట "ఋణగ్రహీత"గా రిఫర్ చేయబడును) **మరియు శ్రీ మడక వెంకట సత్యసాయి ప్రసాద్** (ఇక మీదట "హామీదారు"గా రిఫర్ చేయబడును) వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.23,92,191/- (అక్షరాల ఇరవై మూడు లక్షల తొంభై రెండు వేల నూట తొంభై ఒక్క రూపాయలు మాత్రమే)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **18.03.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**
ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **28.05.2025 తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్ , గుడివాడ బ్రాంచ్** వారికి **అకౌంట్ నెంబర్ 0895619006344** క్రింద **తేది.13.05.2025** నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ.23,89,859.95** + వడ్డీ మరియు ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.
సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
ఐటమ్-I: కృష్ణా జిల్లా, గుడివాడ యస్ఆర్ఒ, వలివర్తిపాడు గ్రామం, ఆర్.యస్. నెం. 290/1 & 290/2 లోని **8973.50 చ॥గ॥ లేదా 7502.74 చ॥మీ॥ల స్థలం. హద్దులు: తూర్పు:** మోడిరాజు లక్ష్మీనారాయణ మరియు ఇతరుల యొక్క భూమి, **దక్షిణం:** దిద్దుపూడి మాధవరావు యొక్క స్థలం, **పడమర:** సర్వే నెంబర్ 289 యొక్క భూమి, **ఉత్తరం:** 40 అ॥ల వెడల్పు మాస్టర్ ప్లాన్ రోడ్డు. పై హద్దుల మధ్య 8973.50 చ॥గ॥ లేదా 7502.74 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఉమ్మడి వాటా 35 చ॥గ॥ లేదా 29.26 చ॥మీ॥ల స్థలం మాత్రమే.
ఐటమ్ – II: "గణేష్ గ్రాండ్ అపార్ట్‌మెంట్" బ్లాక్ ఎ నందు మొదటి అంతస్తులో 850 చ॥అ॥ ప్లింత్ ఏరియా, 222 చ॥అ॥ ఉమ్మడి ప్రాంతం, 100 చ॥అ॥ పార్కింగ్ ఏరియాతో **ఫ్లాట్ నెం. 8 (A208).** హద్దులు: **తూర్పు:** శూన్యాకాశం, **దక్షిణం:** శూన్యాకాశం, **పడమర:** ఉమ్మడి వరండా, **ఉత్తరం:** శూన్యాకాశం.
టైటిల్ హోల్డర్: శ్రీ/శ్రీమతి కోలా అనురాధ, తండ్రి: కోటేశ్వరరావు.
తేది: 28.05.2025, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

బహిరంగ ప్రకటన

ICICI Bank | శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

కింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర సం:	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారుల పేర్లు (లోన్ అకౌంట్ నెంబరు) మరియు చిరునామా	అమలు చేయబడిన సెక్యూర్డ్ అసెట్స్ చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	చెన్నోజు మురళీధర్/ చెన్నోజు శ్రీలక్ష్మి/ నం.8-3-169/ఇ/1 2-3 యశోద ప్యారడైజ్ ఫ్లాట్ నం.304 రాజీవ్ నగర్ లేన్ విజయ బ్యాంక్ కు ఎదురు రాజీవ్ నగర్ హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ యూసఫ్‌గూడ-500045/ TBBNG00006345389	షెడ్యూల్ 'ఎ' ఆస్తి : (ఆ ప్రాజెక్ట్ డెవలప్డ్ స్థలం వివరణ) : బృహత్ బెంగళూరు మహానగర పాలిక రికార్డులలో, బెంగళూరు, జక్కూరు మున్సిపల్ వార్డు నం.5, అగ్రహార గాస్టికెం పనహల్లి, ప్రస్తుత బేరింగ్ మున్సిపల్ నం.210/ఎస్‌వై.నం.8 మరియు తేది : 10.01.2012, బేరింగ్ నం.ఎఎల్ఎన్ (ఎన్ఎవై) ఎస్ఆర్ 155/2011-12, బెంగళూరు జిల్లా ప్రత్యేక డిప్యూటీ కమిషనర్ ఆదేశాన్ని ప్రకారం వ్యవసాయేతర నివాస ఉపయోగం కోసం సక్రమంగా మార్చబడింది, బెంగళూరు ఉత్తరం తాలూక, ఎలహంక హొబ్లీ, గస్టికెంపనహల్లి గ్రామంలో ఉన్న ఎస్‌వై.నం.8లో ఆస్తి మొత్తం కొలత 07 ఎ.లు. 20 గుం.లు. (తక్కువ విస్తీర్ణం బెంగళూరు అభివృద్ధి అథారిటీకి వదిలి వేయబడింది) మరియు హద్దులు : తూర్పు : బేరింగ్ ఎస్‌వై.నం.8 ఆస్తి మిగిలిన భాగం మరియు రోడ్డు, పడమర : ఎలహంక మరియు ఎలహంక అమనికెరె గ్రామం సరిహద్దు, ఉత్తరం : బేరింగ్ ఎస్‌వై.నం.1 ఆస్తి మరియు దక్షిణం : బేరింగ్ ఎస్‌వై.నం.7 ఆస్తి. షెడ్యూల్ 'బి' ఆస్తి : (స్థలం అవిభక్త వాటా వివరణ) : షెడ్యూల్ 'ఎ' ఆస్తిలో అవిభక్త వాటా 336.890 చ.అ.లు., హక్కు, టైటిల్, వడ్డీ, మరియు 'ఎ' షెడ్యూల్ ఆస్తిలో స్థలం ఓనర్ షిప్. షెడ్యూల్ 'సి' అపార్టుమెంట్ : (అపార్టుమెంట్ వివరణ) : షెడ్యూల్ 'ఎ' ఆస్తిలోని 'బ్రెన్ నార్తెన్ లైట్స్' ప్రాజెక్ట్‌లో బ్లాక్/వింగ్-ఎఫ్ యొక్క నాలుగవ అంతస్తులో మొత్తం ఆ రెసిడెన్షియల్ అపార్టుమెంట్ బేరింగ్ నం.ఎఫ్-402 మరియు అపార్టుమెంట్ కొలత 584 చ.అ.లు. కార్పెట్ ఏరియా మరియు 17 చ.అ.లు. ప్రత్యేక బాల్కానీ మరియు 189 చ.అ.లు. ఈ మార్గాలుగా సాధారణ ఏరియాలో దామాషా వాటా, లాబీలు, లిఫ్టులు, మెట్లకేసులు మరియు ఇతర ఉపయోగకర సాధారణ ఏరియాలు మరియు సుమారు సూపర్ బిల్ట్ అప్ ఏరియా మొత్తం కొలత 790 చ.అ.లు. లోవెర్/అప్పర్ బేస్మెంట్ అంతస్తులో ఒక కవర్‌చేయబడిన కార్ పార్కింగ్ స్థలాన్ని ఉపయోగించుకునే హక్కుతో మరియు అపార్టుమెంట్ హద్దులు : తూర్పు : బ్రెన్ నార్తెన్ లైట్స్‌లోని బ్లాక్/వింగ్-ఎఫ్‌లో ఓపెన్ స్పేస్ నుండి ఓపెన్, పడమర : బ్రెన్ నార్తెన్ లైట్స్‌లోని బ్లాక్/వింగ్-ఎఫ్ యొక్క నాలుగవ అంతస్తులో ఎంట్రన్స్ లాబీ, ఉత్తరం : బ్రెన్ నార్తెన్ లైట్స్‌లోని బ్లాక్/వింగ్-ఎఫ్ యొక్క నాలుగవ అంతస్తులో అపార్టుమెంట్ నం.ఎఫ్-401, దక్షిణం : బ్రెన్ నార్తెన్ లైట్స్‌లోని బ్లాక్/వింగ్-ఎఫ్ లో ఓపెన్ స్పేస్ నుండి ఓపెన్.	05.04.2025 Rs. 34,84,594.00/-	03/02/2025

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.
తేది : 30 మే, 2025, ప్రదేశం : విజయవాడ
అధికృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

బావి కథ



పూర్వం మగధ రాజ్యంలో ఓ పెద్ద బావి ఉంది. అది ఎంత పెద్దదంటే ఆ రాజ్యంలో ప్రజలందరికీ ఉపయోగపడేది. ఆ బావిలో నీరు తియ్యగా అమృతంలా ఉండేవి. అవి తాగిన వారు ఎలాంటి అనారోగ్యం లేకుండా ఉత్సాహంగా ఉండేవారు. కొన్ని సంవత్సరాల తర్వాత ఆ బావిలో నీరు నల్లగా మారాయి. బావిలో నుండి పొగలు వచ్చాయి. రోజు రాత్రి ఏవో భయంకరమైన శబ్దాలు వినిపించాయి. రాజ్యంలో ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. చర్మంపైన మచ్చలు, పొక్కులు వచ్చాయి. ఈ వింత రోగం వైద్యులకు, రాజుకు, మంత్రులకు అంతుచిక్కడం లేదు. కొన్ని రోజుల తర్వాత రాజు ఒక నిర్ణయం తీసుకున్నాడు. 'ఈ వింత రోగానికి కారణం తెలుసుకున్నారంటే వాళ్లకి వెయ్యి నాణేలు ఇస్తా'నన్నాడు.

ఆ రాజ్యం పక్కన పాంచాల రాజ్యం ఉంది. ఆ రాజ్యంలో ఒక యువకుడు మగధ రాజ్యం రాజు పెట్టిన మాటలు విన్నాడు. ఆ రాత్రికి అక్కడికి వచ్చి ఆ బావి దగ్గర పడుకున్నాడు. అర్ధరాత్రి దాటిన తరువాత ఆ బావిలో నుంచి భయంకరమైన శబ్దాలు వినిపించాయి. అప్పుడు ఆ యువకుడు బావితో మాట్లాడడం మొదలుపెట్టాడు. 'ఎందుకు ఇలా శబ్దాలు చేస్తున్నావు?' అని అడిగాడు. అప్పుడు ఆ బావి 'మీరే కదా! నన్ను కలుషితం చేస్తున్నారు. చెత్తంతా నాలో నింపుతున్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలతో నన్ను కలుషితం చేశారు. ఆ బాధ భరించలేక నేను శబ్దాలు చేస్తున్నాను' అన్నది.

అప్పుడు ఆ యువకుడు గ్రామస్తులకు ఈ విషయం చెప్పి అందులో చెత్తను తీసేయించాడు. గ్రామస్తులకు వర్షపు నీరుని ఇంకుడు గుంతలు ద్వారా ఎలా భద్రపరుచుకోవాలో నేర్పించాడు. కొన్ని రోజుల తర్వాత ఎప్పటి లాగే ఆ బావి తీయని నీరుతో నిండుగా కళకళలాడింది.

- జి.హేమలత,
6వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
రాజగోపాల్ పేట.

నాన్న కష్టం



రామాపురం గ్రామంలో సర్వప్ప, రాజు అనే దంపతులు ఉన్నారు. వారికి హర్ష, వర్ధ అనే ఇద్దరు కొడుకులు ఉన్నారు. వాళ్లది చాలా నిరుపేద కుటుంబం. గ్రామంలో పనికి సరిపడా కూలీ దొరకక రాజు పట్టణానికి వలస వెళ్లాడు. అక్కడ ఓ హోటల్‌లో పని దొరికింది.

రాజు ఎంత కష్టపడినా తగినన్ని డబ్బులు వచ్చేవి కావు. ఒక చిన్న గదిలో ఉంటూ రోజూ హోటల్‌కి వెళ్లేవాడు. ఆ గదిలో వాన పడితే నీళ్లు లోపలికి వచ్చేవి. అన్ని కష్టాలు పడుతున్నా ఎప్పుడూ గ్రామానికి తిరిగి వెళ్లిపోదామని రాజు అనుకోలేదు. ఎందుకంటే హర్ష, వర్ధని బాగా చదివించాలని రాజు కోరిక.

హర్షకి ఇవేమీ పట్టేవి కావు. నాన్న పట్టణంలో పడుతున్న కష్టం అతనికి తెలియదు. నాన్న పంపిన డబ్బులని దుబారాగా ఖర్చుపెట్టేవాడు. ఒకరోజు తన స్నేహితులతో కలిసి పట్టణం వెళ్లాడు. అక్కడ సినిమా చూసి ఇంటికి తిరుగు ముఖం పట్టాడు. అప్పుడు ఫ్రెండ్స్ అందరూ బాగా ఆకలిగా ఉందని పక్కనే ఉన్న హోటల్‌కి వెళ్లారు.

ఆ హోటల్‌లోనే హర్ష వాళ్ల నాన్న పనిచేస్తున్నాడు. అప్పుడు హర్షకి నాన్న కష్టం తెలుస్తుంది. రాజు దగ్గరికి వెళ్లి క్షమించమని అడుగుతాడు. 'ఇక నుండి బాగా చదువుకుంటాన'ని చెప్పి ఇంటికి వచ్చాడు. ఆ రోజు నుండి హర్ష పూర్తిగా మారిపోయాడు. బాగా చదువుకున్నాడు. తమ్ముడు వర్ధని కూడా ఎంతో బాధ్యతగా చదివించాడు.

- జి. హర్షవర్ధన్,
9వ తరగతి,
జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,
కొండపాక,
99494 58879.

బొమ్మల కొలువు

చేపూరు జై శ్రీ హర్ష,
8వ తరగతి,
నవోదయ, ఒంగోలు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com 83329 25496

JEEVANA

జీవన the family

జీవన సౌరభం

రేపటి భవిష్యత్తు మరెక్కడో లేదు.
రోజువారీ దినచర్యలోనే ఉంది.

మాయమైపోయిన చిరునవ్వు

చిరునవ్వులు చిందిస్తూ, నవ్వుతూ నవ్విస్తూ గంతులు వేసే బాల్యం యాకిన్ హమ్మద్‌ది. 11 ఏళ్ల ఈ గాజా చిన్నారి కొన్ని రోజుల క్రితం అంటే మే మధ్యలో ఓ వీడియో తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. అందులో శరణార్థ శిబిరంలో నిరాశ్రయులకు బట్టలు, ఆహారం పంచుతూ, వారిలో జోష్ నింపే మాటలు మాట్లాడింది. ఇన్‌ఫ్లుయన్సర్‌గా ఇంత చిన్న వయసులోనే లక్షలాది మంది ఫాలోవర్లని సంపాదించుకున్న ప్రతిభ యాకిన్ సొంతం. 'గాజా యంగెస్ట్ ఇన్‌ఫ్లుయన్సర్' అని ఆమె ఫాలోవర్లు తనని పిలుచుకుంటారు. తరచూ తన ఇన్‌స్టా ఖాతాలో ఏదో ఒక వీడియో పోస్ట్ చేసే యాకిన్ ఒక వారం రోజుల నుండి ఏ వీడియో పోస్ట్ చేయలేదు. మే 23 రాత్రి సమయంలో ఇజ్రాయిల్ అల్ బరకా ప్రాంతంలో చేసిన దాడిలో పిల్లలతో సహా కొన్ని కుటుంబాలు చనిపోయారు. ఆ మృతుల్లో చిన్నారి యాకిన్ కూడా ఉన్నట్లు ఇటీవల ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

నిరాశనిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్న తన ప్రజల పట్ల ఎంతో సానుభూతి, అంతకుమించి సాయం చేసే గుణమున్న ఈ ముక్కుపచ్చలారని చిన్నారి అర్ధంతరంగా చనిపోయింది. తన వారిలో ధైర్యం నింపడమే తన లక్ష్యమంటూ ఓ వీడియోలో యాకిన్ ఇలా చెప్పింది. 'యుద్ధ భయం ఈ పిల్లల్లో ఉండకూడదనే నేను ఇక్కడ వీరితో ఈ ఆటలు ఆడిస్తాను. కాసేపైనా వాళ్లు నవ్వుతూ, తుళ్లుతూ గడుపుతారు. ఆ ఆనందం వాళ్లకి శాశ్వతం కాక పోవచ్చు. కానీ ఈ క్షణం సంతోషంతో వాళ్లు వేసే గంతులు 'మాపై ఎంత తీవ్రస్థాయిలో దాడి చేసినా మేము ఆశని కోల్పోము' అన్న సందేశం ఇస్తుంది. ఇదే గాజా స్వరూపం. కనుమరుగైపోతున్న చిరునవ్వులు చిందిస్తూనే మాయమైపోతున్నాం' అంటూ నిండైన ఆత్మవిశ్వాసం ఉన్న ఈ పసిపిల్ల శరీరం ఇజ్రాయిల్ బాంబు దాడిలో కకావికలమైపోయింది.

యాకిన్ ఇన్‌స్టా చూస్తే అందులో వీడియోలన్నీ శరణార్థ శిబిరాల్లో ఆహారం, బట్టలు సరఫరా చేస్తున్నవే ఉంటాయి. పిల్లలతో డ్యాన్సులు వేస్తూ వాళ్లలో హుషారు నింపే యాకిన్ ఆ పిల్లల నవ్వులు చూసి ఎంతలా మురిసిపోయిందో కనిపిస్తుంది. ఓ వీడియోలో ఇటుకలతో పొయ్యి ఏర్పాటు చేసుకుని వంట చేసుకుంటున్న యాకిన్ ఇలా అంటుంది. 'వాళ్లు మాకు గ్యాస్ కనెక్షన్ ఆపేశారు. అయితేనేం మేమే స్వయంగా గ్యాస్ తయారు చేసుకున్నాం' అంటున్నప్పుడు ఇంత చిన్న పిల్లలో ఓ పోరాట యోధురాలిని చూస్తాం.

నిర్బంధాలు, ఆంక్షల మధ్య జర్నలిస్టులు వెళ్లలేని ప్రాంతాలను యాకిన్ తన వీడియోల్లో రికార్డు చేసింది. ఎన్నో చేదు నిజాలని బయటపెట్టింది. ఆమె పోస్టుల్లో ఎక్కడా రాజకీయాలు, ఏవైన భావజాలం కనిపించదు. అవన్నీ వాస్తవాన్ని చూపిస్తాయి. శిబిరాల్లో నిలిపివేసిన సహాయాలను ప్రతిఘటిస్తాయి. అంత నైరాశ్యంలో శిథిలాల మధ్య గడుపుతున్న చిన్నారులతో నవ్వులు చిందింపచేసిన యాకిన్ చిన్నారి మానవత్వ హృదయం కనిపిస్తుంది.

ఐదుగురు తోబుట్టువుల్లో చిన్నది యాకిన్. 2013లో పుట్టింది. డెయిర్ అల్ బాల్హాలో నివసించేది. 2023 అక్టోబరు నుండి అంటే ఇజ్రాయిల్ గాజాపై దాడులు చేయడం ప్రారంభించిన నాటినుండి తన అన్న మహ్మద్‌తో కలిసి శిబిరాల్లో తలదాచుకున్న శరణార్థులకు సేవలు చేసేందుకు వచ్చింది. రంజాన్ రోజు ఇఫ్తార్ విందుని ఏర్పాటు చేసి యాకిన్ ఓ వీడియోలో ఇలా అంది. 'అనాథలైన నా ప్రజల్లో ఓ చిన్న ఆశని కలిగించేందుకే ఈ ప్రయత్నం'. మరో వీడియోలో శిబిరాల్లో ఉన్న పిల్లలకు పాఠాలు చెబుతూ కనిపిస్తుంది. 'మా కడుపులు ఖాళీగా ఉన్నా.. మేము విద్యని అభ్యసిస్తూనే ఉంటాం. ఈ సందేశం ప్రపంచానికి చేరవేయడమే నా లక్ష్యం' అంటుంది. అలా ఎన్నో వీడియోలు యాకిన్ ఇన్‌స్టాలో మనకు కనిపిస్తాయి. అవన్నీ ఎంతో ప్రభావవంతమైనవి. అంతకుమించి మానవత్వం మూర్తిభవించినవి. గాజాకి ఇజ్రాయిల్ నీటి సరఫరాని నిలిపివేసినప్పుడు బావులు నిర్మించేందుకు సిద్ధమవుతున్న యాకిన్ వీడియోని వేలాది మంది కొన్ని లక్షలసార్లు వీక్షించారు.

ఇంతటి ఆశావాద దృక్పథం ఉన్న ఆ చిన్నారి మరణవార్త తెలియగానే ఆమె ఫాలోవర్లు అంతా ఒక్కసారిగా నిర్ఘాంతపోయారు. తను ఇక కనిపించదన్న చేదు నిజాన్ని జీర్ణించుకోలేకపోయారు. ఇప్పుడు తన ఇన్‌స్టా ఖాతాలో ఏ కొత్త పోస్టు లేదు.. కానీ యాకిన్‌కి సంఘీభావంగా లక్షల సందేశాలు తన ఇన్‌బాక్స్‌లో నిండిపోతున్నాయి. 'తను లేదు.. కానీ తను ప్రభావితం చేసిన మానవత్వ స్ఫూర్తి అలాగే ఉంది' అని గాజా ఫొటో జర్నలిస్టు మహ్మద్ బస్సమ్ చేసిన పోస్టు ఆమె మృతికి ఘన నివాళి.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
రికవరీ సెక్షన్, గురునానక్ కాలనీ,
విజయవాడ. ఫోన్: 0866-2468600

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీతలు: శ్రీ పొల్లా ఆంజనేయులు మరియు శ్రీమతి పొల్లా సంధ్య** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.19,47,022/- (అక్షరాల పంతొమ్మిది లక్షలు నలభై ఏడు వేల ఇరవై రెండు రూపాయలు మాత్రమే)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ **తేది 10.03.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **28.05.2025 తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, విజయవాడ బకింగ్‌హామ్‌పేట బ్రాంచ్** వారికి **తేది.08.05.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.19,76,600.88** + వడ్డీ మరియు ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

ఎన్‌టీఆర్ జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, కానూరు మున్సిపాలిటీ, ఆర్.ఎస్. నెం. 2/8, మొత్తం 344.66 చ॥గ॥ లేదా 288.17 చ॥మీ॥ల విస్తీర్ణంలో అనిర్దేశపు మరియు అవిభాజ్యపు వాటా 35 చ॥గ॥ లేదా 29.26 చ॥మీ॥ స్థలం. **హద్దులు: తూర్పు:** 33' వెడల్పు పంచాయితీ బజారు, **దక్షిణం:** వివిఎస్ మల్లికార్జునరావు ఆస్తి, **పడమర:** బి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** వి. రత్తమ్మ ఆస్తి.
పైన తెలిపిన స్థలంలో నిర్మించిన అపార్ట్‌మెంట్ ''లక్ష్మి రెసిడెన్సీ'', గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా 912 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని), 40 చ॥అ॥ పార్కింగ్ ఏరియా కలిగిన **ఫ్లాట్ నెం. జిఎఫ్-1. హద్దులు: తూర్పు:** పార్కింగ్, **దక్షిణం:** వివిఎస్ మల్లికార్జునరావు ఆస్తి, **పడమర:** బి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** వి. రత్తమ్మ ఆస్తి.

తేది: 28.05.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పారిశ్రామికోత్పత్తి వెలవెల

- ఏప్రిల్‌లో 2.7 శాతానికి పరిమితం
- ఎనిమిది నెలల కనిష్టానికి పతనం
- తయారీ, మైనింగ్, విద్యుత్ రంగాల పేలవం

న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ సన్నగిల్లుతోంది. ప్రజల ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, వ్యయాలు పెరగడంతో ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తి భారీగా పడిపోతోంది. ముఖ్యంగా తయారీ, విద్యుత్, మైనింగ్ రంగాలు పడకేయడంతో ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) వృద్ధి 2.7 శాతానికి పతనమయ్యింది. ఇది ఎనిమిది నెలల కనిష్ట స్థాయి కావడం ఆందోళనకరం. గతేడాది ఇదే నెలలో ఐఐపి వృద్ధి 5.2 శాతంగా చోటు చేసుకుంది. దీంతో పోల్చితే దాదాపు సగం మేర పతనమయ్యిందని శుక్రవారం కేంద్ర గణంకాల శాఖ (ఎన్‌ఎస్ఒ) విడుదల చేసిన అధికారిక గణంకాలు స్పష్టం చేస్తోన్నాయి. ఎన్‌ఎస్ఒ రిపోర్ట్ ప్రకారం.. గడిచిన నెలలో తయారీ రంగం వృద్ధి 3.4 శాతానికి పరిమితమయ్యింది. ఈ రంగం 2024 ఇదే నెలలో 4.2 శాతం పెరుగుదలను సాధించింది. ఇదే సమయంలో గనుల రంగం 6.8 శాతం వృద్ధిని సాధించగా.. గడిచిన నెలలో 0.2 శాతానికి క్షీణించింది. మరోవైపు విద్యుత్ రంగం ఉత్పత్తి 1 శాతం మాత్రమే పెరిగింది. గతేడాది ఇదే నెలలో విద్యుత్ రంగం ఏకంగా 10.2 శాతం వృద్ధిని కనబర్చింది. 2025 ఏప్రిల్‌లో మిషనరీ, వాహనాలు, ఫ్యాక్టరీ, ముడి సరుకులు తదితర మూలధన వస్తువుల విభాగం మాత్రం 20.3 శాతం వృద్ధిని కనబర్చింది. ఇది ఇంతక్రితం ఏడాది ఇదే నెలలో 2.8 శాతంగా ఉంది.

గడిచిన నెలలో కాస్మోటిక్స్, ఆహారం, పానియాలు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ గూడ్స్ ఉత్పత్తి 1.7 శాతానికి పడిపోయింది. ఇలాంటి సాధారణ అవసరాలకు ఉపయోగించే వస్తువులను కూడా ప్రజలు కొనలేని స్థితికి తగ్గిపోతున్నారని స్పష్టం అవుతోంది. 2024 ఇదే నెలలో కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి వృద్ధి 2.5 శాతంగా ఉంది. ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 8.5 శాతంగా ఉండగా.. 2025 ఏప్రిల్‌లో 4 శాతానికి పడిపోయింది. గడిచిన ఫిబ్రవరిలో ముడి చమురు, బొగ్గు, ఇనుము, వ్యవసాయ ఉత్పత్తులు తదితర వాటికి సంబంధించిన ప్రాథమిక వస్తువుల ఉత్పత్తి వృద్ధి 0.4 శాతానికి పడిపోయింది. ఇది అంతకుముందు ఏడాది ఫిబ్రవరిలో 7 శాతంగా నమోదయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి గీటురాయిగా భావించే పారిశ్రామికోత్పత్తి సూచీ పడిపోవడం.. మరోవైపు అమెరికా వాణిజ్య టారిఫ్ ప్రతికూల పరిణామాలు ఉపాధి, ఆదాయాలను దెబ్బతీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

వల్లభనేని వంశీకి ముందస్తు బెయిల్

ప్రజాశక్తి-అమరావతి

అక్రమ మైనింగ్ జరిగిందంటూ గన్నవరం పోలీసులు నమోదు చేసిన కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. 'రూ.20 వేలతో రెండు పూచీకత్తులు సమర్పించాలి. చార్జిషీట్ దాఖలు చేసేంత వరకు ప్రతి రెండో శనివారం దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలి' అని షరతులు విధిస్తూ జస్టిస్ నూనెపల్లి హరినాథ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. బాపులపాడు, గన్నవరం, విజయవాడ గ్రామీణ మండలాల పరిధిలో వల్లభనేని వంశీ, ఆయన అనుచరులు అక్రమంగా మైనింగ్ జరిపి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించారని కృష్ణా జిల్లా గనులశాఖ అధికారి ఈ నెల 15న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అర్ధరాత్రి ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేశారని సీనియర్ అడ్వకేట్ ఎస్ శ్రీరామ్ అన్నారు. పోలీసుల తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు ప్రతివాదన చేస్తూ, అరెస్టు గురించి పిటిషనర్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కింది కోర్టు జారీ చేసిన పీటీ వారెంట్‌ను అమలు చేయబోమని ఎజి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అనంతరం హైకోర్టు వంశీకి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

ఎంపి మిథున్‌రెడ్డి కేసులో సిఐడికి నోటీసులు

ప్రజాశక్తి-అమరావతి

మద్యం కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ రాజంపేట ఎంపి పివి మిథున్‌రెడ్డి దాఖలు చేసిన కేసులో సిఐడికి హైకోర్టు నోటీసులిచ్చింది. సమగ్ర వివరాలతో జూన్ 5 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను జూన్ 12కు వాయిదా వేస్తూ జస్టిస్ నూనెపల్లి హరినాథ్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. మిథున్‌రెడ్డి పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆధారాలను పరిశీలించకుండానే పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిందని మిథున్‌రెడ్డి సుప్రీంకోర్టులో వాదించారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరిగి విచారణ చేసి తగిన ఉత్తర్వులు జారీ చేయాలని హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. అన్ని ఆధారాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం వెలువరించాలంది. ఆయన తిరిగి హైకోర్టులో దాఖలు చేసిన వ్యాజ్యం తరపున టి నిరంజన్‌రెడ్డి వాదించారు. సిఐడి తరపున సిద్ధార్థ లూథ్రా ప్రతివాదన చేశారు.

ప్రతి జిల్లాలో ఒక మోడల్ గ్రామం

- సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రతి జిల్లాలో ఒక గ్రామాన్ని సోలార్ రూఫ్‌టాప్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలని విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశించారు. విజయవాడ'లోని క్యాంపు కార్యాలయం నుంచి డిస్కంల సిఎమ్‌డిలు, నెడ్‌క్యాప్ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ చివరి నాటికి డిస్కంలు, నెడ్‌క్యాప్ కలిపి మొత్తం 3 లక్షల సోలార్ రూఫ్‌టాప్ కనెక్షన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో రాష్ట్రాన్ని ముందంజలో నిలిపే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి రాష్ట్రంలో 20 లక్షల రూఫ్‌టాప్ సోలార్ కనెక్షన్ల ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఒక్కో డిస్కం 75 వేల కనెక్షన్లు, నెడ్‌క్యాప్ మరో 75 వేల కనెక్షన్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ రూపొందించి తక్షణమే పంపాలని ఆదేశించారు. వారంలో ఒకరోజు ఈ పథకం పురోగతిపై సమీక్షిస్తానని తెలిపారు. పిఎం సూర్యఘర్ పథకం ప్రకారం ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులకు 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ యూనిట్లు ఉచితంగా ఏర్పాటు చేయాలని, బిసిలకు కేంద్రం నుంచి రూ.60 వేలు, రాష్ట్రం నుంచి రూ.20 వేలు చొప్పున సబ్సిడీ అందిస్తామన్నారు. ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ పథకం కోసం ఇప్పటి వరకూ 12.12 లక్షల దరఖాస్తులు అందాయని, ఇపిడిసిఎల్ పరిధిలో 85,711, సిపిడిసిఎల్‌లో 5.34 లక్షలు, ఎస్‌పిడిసిఎల్‌లో 5.92 లక్షలు దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఇప్పటి వరకూ ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాలు 5.87 లక్షలు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. నిర్ణీత సమయానికంటే ముందే లక్ష్యాన్ని సాధించే దిశగా డిస్కంలు కృషి చేయాలని సిఎస్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిస్కంల సిఎమ్‌డిలు పృథ్వీతేజ్, పి పుల్లారెడ్డి, కె సంతోషరావు, నెడ్‌క్యాప్ సిఎమ్‌డి కమలాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

9న రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఆందోళన

- ఎపిడబ్ల్యుజెఎఫ్ కార్యవర్గ సమావేశం తీర్మానం, నూతన వెబ్‌సైట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

జర్నలిస్టులకు సంబంధించిన రెండు కీలక చట్టాలను కేంద్రం రద్దు చేయడాన్ని నిరసిస్తూ జూన్ 9న రాష్ట్ర వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు ఆందోళన చేపట్టనున్నట్టు ఎపి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకటరావు, ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు తెలిపారు. విశాఖలోని ఎయు ప్లాటినం జూబ్లీ హాల్‌లో ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం తాజాగా 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని, అందులో వర్కింగ్ జర్నలిస్టుల చట్టం-1955, వేతనాల చెల్లింపుల చట్టం- 1958 ఉన్నాయన్నారు. వాటిని తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై జూన్ 9న నిర్వహించే ఆందోళనలో జర్నలిస్టులంతా పాల్గొనాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొస్తున్నా నేటికీ కొత్త అక్రిడిటేషన్లను మంజూరు చేయలేదని, జర్నలిస్టులు ఇళ్ల స్థలాలకు నోచుకోలేదని తెలిపారు. 11 రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చేసిన తీర్మానాలను త్వరలోనే సిఎం చంద్రబాబుకు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు, మంత్రి నారా లోకేష్‌కు నివేదిస్తామన్నారు. జర్నలిస్టులపై దాడుల నిరోధానికి ప్రత్యేక చట్టం చేయాలని, జర్నలిస్టులకు పత్రికా స్వేచ్ఛ కల్పించాలని తీర్మానాలు చేసినట్టు వెల్లడించారు. సమావేశంలో ఫెడరేషన్‌కు సంబంధించిన నూతన వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు.

టిడిపి తోరణాలు తొలగించిన వైసిపి నేతలపై కేసు

- పులివెందుల మున్సిపల్ చైర్మన్‌తో సహా 15 మందిపై నమోదు
- పోలీసుల అదుపులో 13 మంది

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మహానాడు కోసం పులివెందుల పట్టణంలో టిడిపి శ్రేణులు కట్టిన తోరణాల తొలగింపు సంఘటన పలు ఆసక్తికర మలుపులు తిరుగుతోంది. పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, వైసిపి పట్టణ అధ్యక్షులు గంగాధర్‌రెడ్డి, నూరుబాషా, రసూల్, కౌన్సిలర్ కిషోర్, కో-ఆప్షన్ సభ్యుడు చంద్రమౌళితో పాటు మరో తొమ్మిది మందిపై పులివెందుల పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు పులివెందుల సిఐ చాన్‌బాష తెలిపారు. దీంతో బుధవారం సాయంత్రం 13 మంది వైసిపి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న ఎంపి అవినాష్ హుటాహుటినా పోలీసుస్టేషన్‌కు వెళ్లి తమ వాళ్లను ఎందుకు అరెస్టు చేశారని డిఎస్‌పి, సిఐలను ప్రశ్నించారు. టిడిపి తోరణాలను, జెండాలను తొలగించడంతో పాటు కాళ్లతో తొక్కడం జరిగిందని వచ్చిన ఫిర్యాదు మేరకు అరెస్టు చేశామని, దీనిపై విచారణ చేస్తున్నామని, తరువాతే ఏమి కేసు అనేది చెబుతామని పోలీసు అధికారులు ఆయనకు సమాధానమిచ్చారు. దీంతో ఎంపి వెనుదిరిగారు. అదుపులోకి తీసుకున్న వారిని రాత్రికి రాత్రి వేముల పోలీసు స్టేషన్‌కు తరలించారు. అదుపులోకి తీసుకున్న వారికి గురువారం రాత్రి పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి జమ్మలమడుగు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank — **శాఖా కార్యాలయం :** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	శ్రీ పూర్ణ సాయి వెంకట కొమ్మునీ- కాషన్స్, పనిదపు శ్రీహరి, పనిదపు శ్రీదేవి మరియు పనిదపు శ్రీహరి/ప్రొప్రైటర్. పనిదపు శ్రీహరి ద్వారా ప్రాతినిధ్యం, నం.23/252, ఆర్‌విఎస్ హై స్కూల్ రోడ్డు చిలకలూరిపేట గుంటూరు- 522616/ 280505500168	(లోన్ డాక్యుమెంట్/ ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం ఉపజిల్లా, తాడేపల్లి మున్సిపాలిటీ వద్ద సైట్ పరిధి 94.1/2 చ.గ.లు. మరియు ఆర్‌సిసి దాబా ఇల్లు వార్డు నం.9లో ఉన్న బేరింగ్ డో.నం.5-8-13/1 క్రింది విధమైన సరిహద్దుల పరిధిలో ఉన్న సైట్ పరిధి 94.1/2 చ.గ.లు. మరియు ఆర్‌సిసి దాబా ఇంటి (కొలిచే ఏరియా 94.1/2 చ.గ.లు. హద్దులు : ఉత్తరం : గోడె మరియమ్మ సైట్ 23.3/4 అ.లు., దక్షిణం : మున్సిపల్ రోడ్డు 36.3/4 అ.లు., తూర్పు : షమ్మీ రత్నాబాయి సైట్ 34.0 అ.లు., పడమర : రోడ్డు 33.1/2 అ.లు. లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 26 మే, 2025	January 13,2025 Rs. 16,99,653.54/-	గుంటూరు మరియు పశ్చిమ గోదావరి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 30 మే, 2025
ప్రదేశం : గుంటూరు మరియు పశ్చిమ గోదావరి

అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

Piramal Finance

పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్
సిఐఎన్ : L65910MH1984PLC032639
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి భవనం, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400070-టి+91 22 3802 4000
శాఖా కార్యాలయం : డో.నం.7-1-615, 616 మరియు 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016. తెలంగాణ
సంప్రదించాల్సిన వ్యక్తి : 1. రమణారావు-9849271633, 2. రోహన్ సావంత్-9833143013.

ఇ-వేలం విక్రయ నోటీసు - తాజా అమ్మకం

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటి ఇంట్రస్ట్ యాక్ట్, 2022 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద రుణగ్రహీత/ల నుండి బకాయిల రికవరీ కొరకు స్వాధీనం చేసుకోవడం జరిగినది. **'ఎక్కడ ఉందో అక్కడే", "ఆధారం ఏమిటి" మరియు "ఏది ఉందో అదే"** ప్రాతిపదికన స్థిరాస్తి కొనుగోలు ఏదైతే భౌతిక స్వాధీనంచేసుకొన్న దిగువసంతకందారు ద్వారా ఆఫర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

లోన్ కోడ్/శాఖ/ రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా- ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్ మొత్తం (ఇఎమ్‌డి) 10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (27.05.2025)
లోన్ కోడ్ నం.: 02400006561 విజయవాడ (శాఖ), రవి కుమార్ వెంకట తోట (రుణగ్రహీత) సౌజన్య తోట (సహ రుణగ్రహీత 1)	తేది : 30.04.2021, రూ.40,63,156/- (నలభై లక్షల అరవై మూడు వేల ఒక వందా యాభై ఆరు రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-520010, విజయవాడ (తూర్పు), గుణదల సబ్ రిజిస్ట్రీ, ప్రసాదంపాడు గ్రామం, ప్రసాదంపాడు గ్రామ పంచాయతీ యొక్క ఆర్.ఎస్.నం.77/1బి, ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న విస్తీర్ణం : 'సాంబ శివ ఎన్‌క్లేవ్' పేరుతో రెసిడెన్షియల్ భవనం యొక్క మూడవ అంతస్తులో మొత్తం ఆ ఫ్లాట్ నం.టిఎఫ్-1 (మూడు పడకగదుల రూము) తో పాటు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 30 చ.గ.లు. ఉత్తరం : మెట్లకేస్ మరియు కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై.	రూ. 34,90,000/- (ముప్పై నాలుగు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)	రూ. 3,49,000/- (మూడు లక్షల నలభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)	రూ. 69,54,225/- (అరవై తొమ్మిది లక్షల యాభై నాలుగు వేల రెండు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం.: 10600001161 గుంటూరు (శాఖ), జయరామిరెడ్డి ములుకూరి (రుణగ్రహీత) ముత్తన కవిత (సహ రుణగ్రహీత 1) అంజిరెడ్డి గుడిబండి (హామీదారులు 4)	తేది : 26.04.2022, రూ.21,77,370/- (ఇరవై ఒక్కు లక్షల డెభై ఏడు వేల మూడు వందల డెభై రూపాయలు మాత్రమే)	గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపాలిటీ మరియు గుంటూరు గ్రామం, తిరుమల గార్డెన్ వద్ద ఉన్న 'నారాయణాద్రి' పేరుతో రెసిడెన్షియల్ బ్లాక్, బ్లాక్-ఎఫ్, మూడవ అంతస్తులోని ఆ మొత్తం సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నం.401 తో డో.నం.లు. 579, 578/1ఎ, 568/1ఎ, 567-ఎ లో అవిభక్త వాటా 50 చ.గ.లు. మరియు హద్దులు : ఉత్తరం : ఓపెన్ టుస్కై మరియు లిఫ్ట్, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : కామన్ కారిడార్ మరియు మెట్లకేస్, పడమర : ఓపెన్ టుస్కై.	రూ. 17,10,000/- (పదిహేడు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)	రూ. 1,71,000/- (ఒక లక్షా డెభై ఒక్క వేల రూపాయలు మాత్రమే)	రూ. 36,14,313/- (ముప్పై ఆరు లక్షల పద్నాలుగు వేల మూడు వందల పదమూడు రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది : 03.07.2025, ఉ॥11.00 గం.ల నుండి మ॥1.00గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది : 02.07.2025, సా॥ 4.00గం.లకు ముందు.
అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి అందించిన లింక్ www.piramalfinance.com/e-Auction.html లేదా మా ఇ మెయిల్ piramal.auction@piramal.com ను చూడవచ్చును.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు సర్ఫాసీ యాక్ట్ క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకపు ప్రకటన

పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును ఇందుమూలంగా పేర్కొనుట ఏమనగా, వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతో పూర్తిగా సెక్షన్ 13(2)లో పేర్కొన్నట్లుగా మొత్తాలను చెల్లించవలెను, విఫలం చెందిన ఏదైతే ఆస్తిని వేలం/అమ్మకం జరుపబడుతుంది మరియు మిగతా బకాయిలను రుణగ్రహీత/హామీదారు నుండి వడ్డీ మరియు ఖర్చులతో రికవర్ చేయబడుతుంది.
రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు దయచేసి గమనించ వలసింది ఏమనగా ఇక్కడ షెడ్యూల్ చేయబడిన వేలం ఏ కారణం చేతనైనా విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రైవేట్ ఒప్పందం ద్వారా దాని భద్రతను అమలు చేయవచ్చు.

తేది : 30.05.2025, ప్రదేశం : ఏ.పి. — సం/- (అధీకృత అధికారి), పిరమల్ క్యాపిటల్ మరియు హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సుప్రీంకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తుల నియామకం

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులను నియమించినట్లు న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ గురువారం ఎక్స్‌లో ప్రకటించారు. కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. అంజరియా, గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విజయ్ బిష్ణోయ్, బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్‌లను సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని కొలీజియం సోమవారం సిఫారసు చేసింది. భారత రాజ్యాంగం ఇచ్చిన అధికారాలను వినియోగించుకుని, భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)తో సంప్రదించిన తర్వాత .. వారిని సుప్రీంకోర్టు జడ్జిలుగా రాష్ట్రపతి ద్రౌపదిముర్ము నియమించారని పేర్కొన్నారు. మాజీ సిజెఐ సంజీవ్ ఖన్నా, జడ్జీలు అభయ్ ఎస్.ఓకా, హృషికేశ్ రాయల్ పదవీ విరమణ చేయడంతో సుప్రీంకోర్టులో ఖాళీగా ఉన్న మూడు స్థానాలకు వారి పేర్లను కొలిజియం సిఫారసు చేసింది.

నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు

- ప్రజారోగ్య వేదిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ప్రజారోగ్య వేదిక రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి రమణయ్య, టి కామేశ్వరరావు గురువారం లేఖ రాశారు. నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను 66 ఏళ్లకు ప్రైవేటు సంస్థలకు లీజుకు ఇచ్చే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని వస్తున్న కథనాలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ఈ నిర్ణయం ప్రజారోగ్యానికి విఘాతం కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో 'ప్రజారోగ్యం'పై వేదిక నిర్వహించిన సదస్సులు, రౌండ్ టేబుల్ సమావేశాల్లో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో 99 శాతం ప్రజలు విద్య, వైద్యం ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాలల భవనాల పనులను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేస్తామని కూటమి పార్టీలు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలన్నారు. కోవిడ్ సమయంలో ప్రైవేటు ఆస్పత్రులు కేవలం లాభార్జనే ధ్యేయంగా పని చేశాయని చెప్పారు. ప్రజలకు ఉపశమనం కలిగించడంలో ప్రైవేటు వైద్యం పూర్తిగా వైఫల్యం చెందడం నుంచి పాఠాలు నేర్చుకుని, ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాల ప్రకారం ఆరోగ్య బడ్జెట్‌ను జిడిపిలో 6 శాతానికి పెంచి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో ప్రభుత్వానిది ప్రధాన వాటాగా ఉండాలని సూచించారు. వైద్యారోగ్య రంగం ప్రభుత్వ ఆధీనంలో ఉంటే ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని తెలిపారు. ప్రైవేటు వైద్య రంగానికి జవాబుదారీతనం, సామాజిక బాధ్యత ఉండవని స్పష్టం చేశారు. ప్రైవేటు వైద్య కళాశాలల్లో సీట్లు అమ్మకం పేద, మధ్యతరగతి మెరిట్ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందన్నారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేనందున పిపిపి విధానం అమలు చేస్తామనడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య హక్కును కాపాడే దిశగా సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

జస్టిస్ యశ్వంత్ వర్మపై
కేంద్రం అభిశంసన తీర్మానం!

- వచ్చే పార్లమెంటు సమావేశాల్లో తీసుకొచ్చే అవకాశం
- స్వాగతించిన అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్

న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనను ఎదుర్కొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయనను పదవి నుంచి తొలగించే ప్రక్రియ చేపట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్టుగా సమాచారం. వచ్చే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కేంద్రం జస్టిస్ వర్మకు వ్యతిరేకంగా అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నదని తెలుస్తున్నది. సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యులతో నియమించిన కమిటీ నివేదిక ఆధారంగానే ఆయనపై ఈ చర్యకు దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మార్చి 14న రాత్రి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో అగ్ని ప్రమాదం తర్వాత పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కాలిన స్థితిలో కనిపించటం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చలకు దారితీసింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా మార్చి 22న ఈ ఘటనపై ముగ్గురు న్యాయమూర్తులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించారు. ఈ కేసులో దర్యాప్తును ప్రారంభించిన కమిటీ... నగదు ఎక్కడి నుంచి వచ్చిందన్న విషయాన్ని తెలపటంలో జస్టిస్ వర్మ విఫలమయ్యారని తేల్చింది. ఈ ఘటనపై విచారణ జరిపిన కమిటీ జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలు నిజమేనంటూ నివేదికను సమర్పించింది. ఆయనను అభిశంసించవచ్చని పేర్కొన్నది. ఆ నివేదిక ప్రకారమే.. ఈనెల 9న సంజీవ్ ఖన్నా.. జస్టిస్ యశ్వంత్‌వర్మను అభిశంసించి.. పదవి నుంచి తొలగించాలని భారత రాష్ట్రపతి, ప్రధానులకు సిఫారసు చేశారు. అభిశంసన మార్గదర్శకాల ప్రకారం.. లోక్‌సభ, రాజ్యసభల్లో ఈ ప్రతిపాదనను పెడతారు. ఈ తీర్మానం ముందుకు సాగాలంటే...50 మంది రాజ్యసభ సభ్యులు, 100 మంది లోక్‌సభ సభ్యులు మద్దతు ఇవ్వాల్సి ఉంటుంది. ఇది ఆమోదం పొందాలంటే.. ఉభయ సభలలో మూడింటా రెండు వంతుల మెజారిటీ తప్పనిసరి. ఇందుకు అనేక పార్టీల సపోర్ట్ ఉండాల్సిన అవసరం ఏర్పడింది.

ఒకవేళ పార్లమెంటులో ఈ అభిశంసన తీర్మానం వచ్చి.. ఆమోదం పొందితే.. జస్టిస్ వర్మ తన పదవికి దూరమవుతారు. అదే జరిగితే.. ఇలా అభిశంసన ద్వారా వేటుకు గురయిన మొదటి న్యాయమూర్తి ఆయనే కావచ్చని తెలుస్తున్నది. కాలిన నోట్ల కట్టలు వెలుగు చూసిన తరువాత అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేయాన్ని అక్కడి బార్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకించింది. అయితే.. వర్మకు ఎలాంటి జ్యుడిషియల్ డ్యూటీలూ కేటాయించలేదు.

న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుంది : అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్

జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానాన్ని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ సమర్థించింది. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ తివారీ మాట్లాడారు. "ఈ చర్య (అభిశంసన) అనేది న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెరిగేలా చేస్తుంది. న్యాయమూర్తులే అవినీతిపరులైతే, కోర్టుపై ప్రజలకు నమ్మకం పోతుంది. అవినీతిపరులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవటం తప్పనిసరి. ఇది జస్టిస్ యశ్వంత్ వర్మకు సంబంధించింది మాత్రమే కాదు.. కోర్టు ఉనికి, ప్రజల నమ్మకం, ప్రజాస్వామ్యానికి సంబంధించింది. న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోతే, ప్రజాస్వామ్యం ముగుస్తుంది" అని ఆయన అన్నారు. అభిశంసనకు మద్దతుగా ఓటు వేయాలని ప్రతిపక్ష పార్టీలను కోరారు.

వంశీకి ఆయుష్‌లో వైద్యం

- పోలీసులకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి వైద్య సాయం అందించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వాస్పత్రిలో కాకుండా ప్రైవేటు ఆస్పత్రిలో వైద్య సాయం అందించాలని పోలీసులకు ఆదేశించింది. విజయవాడ, ఆయుష్ ఆస్పత్రిలో వంశీకి వైద్య సాయం అందించాలని పేర్కొంది. వంశీ ఆరోగ్య పరిస్థితిపై వచ్చే గురువారం నివేదిక ఇవ్వాలని ఆయుష్ ఆస్పత్రి డైరెక్టర్‌ను ఆదేశించింది. వైద్యం అందించకుండా ఇబ్బందులు పెడుతున్నారని పోలీసులు, జైలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆస్పత్రిలో వంశీతోపాటు ఆయన భార్య లేదా కుటుంబ సభ్యులు ఉండేందుకు అనుమతినిచ్చింది. విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తూ జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు గురువారం ఆదేశాలిచ్చారు. బాపులపాడు మండల పరిధిలో నకిలీ నివాస పట్టాల మంజూరుకు చెందిన కేసును హనుమాన్ జంక్షన్ పోలీసులు నమోదు చేశారు. ఈ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని వంశీ పిటిషన్ దాఖలు చేశారు. వసతులు లేని ఆస్పత్రుల చుట్టూ తిప్పుతున్నారని వంశీ తరపున సీనియర్ న్యాయవాది ఎస్ శ్రీరామ్ వాదించారు. తీవ్ర అనారోగ్య పరిస్థితులున్నా పోలీసులు, జైలు అధికారులు తగిన వైద్య సాయం అందించడం లేదన్నారు. గతంలో చంద్రబాబు, అచ్చెన్నాయుడుకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఇదే హైకోర్టు అనుమతినిచ్చిందన్నారు. పోలీసుల తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు ప్రతివాదన చేస్తూ, వంశీకి తీవ్రమైన అనారోగ్య సమస్యలు లేవన్నారు. కార్పొరేట్ వైద్యం అవసరం లేదన్నారు.

అంతర్జాతీయ సర్వీసులు ప్రవేశపెట్టాలి

- ఇండిగో సంస్థను కోరిన ఎపి ఛాంబర్స్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడ నుండి నేరుగా అంతర్జాతీయ సర్వీసులు ప్రారంభించాలని ఇండియా సంస్థ ప్రతినిధులను ఎపి ఛాంబర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు కోరారు. ఇండిగో సంస్థ దక్షిణ భారత అసోసియేట్ డైరెక్టర్ సౌరబ్ సచ్‌దేవా నేతృత్వంలోని బృందం ఎంపి ఛాంబర్స్ ప్రతినిధులతో గురువారం సమావేశమైంది. ఈ సందర్భంగా విజయవాడ నుండి ఇతర ప్రాంతాలకు ఉన్న వ్యాపార అవకాశాలను బృందానికి భాస్కరరావు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయవాడ నుండి మరిన్ని అంతర్జాతీయ విమానాలు ఏర్పాటు చేయాలని కోరారు. విజయవాడ పరిసర ప్రాంతాల నుండే ఐదు లక్షల మంది విద్యార్థులు వివిధ దేశాలకు వెళుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మధ్యతరగతి సంపన్న వ్యాపార వర్గాల వారు విజయవాడ పరిసరాల్లో నివశిస్తున్నారని పేర్కొన్నారు. దుబాయ్, సింగపూర్ ఇతర గమ్యస్థానాలకు మరిన్ని అంతర్జాతీయ సర్వీసులు ఏర్పాటు చేసేందుకు అనువైన వ్యాపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కరోనాకు ముందు విజయవాడ నుండి సింగపూర్ విమానం 80 శాతం ఆక్యుపెన్సీతో నడిచిందని తెలిపారు. అమరావతి రాజధానితోపాటు, ఈ ప్రాంతంలో వ్యాపార కార్యకలాపాలు పుంజుకున్నాయని, దీంతో మరిన్ని అంతర్జాతీయ విమాన సర్వీసులకు డిమాండు పెరిగిందని వివరించారు. ఇటీవల కాలంలో విజయవాడ ఎయిర్‌పోర్టు నుండి వెళ్లే ప్రయాణికుల సంఖ్య 30 వేల నుండి 40 వేలకు చేరిందని, విమానాలన్నీ 80 శాతం లోడ్ ఫ్యాక్టర్‌తో నడుస్తున్నాయని చెప్పారు. అంతర్జాతీయ విమానయాన సంస్థలతో ఇండిగోకు కోడ్ షేరింగ్ ఒప్పందాలు ఉన్నాయని, దీనికి వీలుగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ చర్చల్లో ఇండిగో అసోసియేట్ డైరెక్టర్ బివిబి ఛారి, సేల్స్ మేనేజర్ మోహిత్ కృష్ణ పాల్గొన్నారు.

ఎమ్‌డియు వ్యవస్థను కొనసాగించాలి : సిఐటియు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజా పంపిణీ వ్యవస్థలో మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ (ఎండియు)లను జూన్ ఒకటి నుంచి నిలిపివేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఎమ్‌డియు ఆపరేటర్లు, అసిస్టెంట్లను కొనసాగించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో 9,260 ఎమ్‌డియు వాహనాల నుంచి కోట్లాది మంది లబ్ధిదారులకు ఇంటికే సరుకులు చేరవేస్తున్నారని, ఈ వాహనాలపై ఆధారపడి ఆపరేటర్లు, అసిస్టెంట్లు 18,520 మంది ఉన్నారని తెలిపారు. ఒక్కో వాహనం రూ.5.75 లక్షలకు బ్యాంకు నుంచి ప్రభుత్వం ఆపరేటర్లకు రుణం ఇప్పించిందని, ప్రతి నెలా ఆపరేటర్లు 3 వేలు ఇఎంఐ చెల్లిస్తున్నట్లు చెప్పారు. వీరి సేవలతో లబ్ధిదారులు రేషన్ డిపోల వద్ద పడిగాపులు పడాల్సిన అవరం లేకుండా ఉందన్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఉపాధి కోల్పోకుండా వారికి ఈ ఎమ్‌డియు వ్యవస్థ తోడ్పడిందన్నారు. వృద్ధులు, వికలాంగులకు, ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు ఈ వ్యవస్థతో ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇటువంటి వ్యవస్థను రద్దు చేసి డీలర్ల వ్యవస్థను పునరుద్ధరిస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించడంతో 18,520 మంది, వారి కుటుంబాలు వీధులపాలయ్యే ప్రమాదం ఏర్పడిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎమ్‌డియు వ్యవస్థను కొనసాగించాలని, ఆపరేటర్లు, అసిస్టెంట్‌లను కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఉపాధి రక్షణ కోసం వీరు నిర్వహిస్తున్న ఆందోళన, పోరాటాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని పేర్కొన్నారు. ధర్నా చౌక్‌లో ఎమ్‌డియు ఆపరేటర్ల నిరసన శిబిరాన్ని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు గురువారం సందర్శించి మద్దతు తెలిపారు. ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే ఎవర్నీ ఉద్యోగాల నుంచి తొలగించబోమని చెప్పిన చంద్రబాబు హామీ నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముందస్తుగా ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ఎమ్‌డియు ఆపరేటర్లను, అసిస్టెంట్లను తొలగించడం దారుణమని పేర్కొన్నారు.

వృద్ధి 6.5 శాతమే..

(మొదటిపేజీ తరువాయి)

మొత్తం పసిడి 879.58 టన్నులకు చేరింది. ఇంతక్రితం ఏడాది 822.10 టన్నులుగా ఉంది. విలువ పరంగా 2024 మార్చి ముగింపు నాటికి రూ.2,74,714 కోట్ల విలువ చేసే బంగారం ఉండగా.. 2025 మార్చి 31నాటికి 57 శాతం పెరుగుదలతో రూ.4,31,625 కోట్లకు పెరిగింది. అంతర్జాతీయంగా బంగారం ధరల పెరుగుదల, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గడమే ఇందుకు కారణం. మొత్తం విదేశీ మారక నిల్వలు 5.95 శాతం పెరిగి రూ.57.12 లక్షల కోట్లకు చేరుకున్నాయి.

పెరిగిన నకిలీ నోట్లు

2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు నోట్ల ముద్రణ వ్యయం వార్షిక ప్రాతిపదికన దాదాపు 25 శాతం పెరిగి రూ.6,373 కోట్లకు చేరకుంది. ఇంతక్రితం ఏడాది 2023-24లో ఇది రూ.5,101 కోట్లుగా ఉంది. రూ.500 బ్యాంకు నోట్ల వాటా 86 శాతంగా ఉంది. నకిలీ నోట్లకు సంబంధించి 2024-25లో బ్యాంకింగ్ రంగంలో మొత్తం కరెన్సీలో నకిలీ నోట్లు 4.7 శాతం ఉన్నట్లు ఆర్‌బిఐ నివేదిక పేర్కొంది. గత సంవత్సరంతో పోలిస్తే రూ.200, రూ.500 డినామినేషన్ల నకిలీ నోట్లు వరుసగా 13.9 శాతం, 37.3 శాతం పెరిగాయి. 2024-25లో రూ.500 నకిలీ నోట్లు 1.18 లక్షలు పట్టుబడ్డాయి. అంతకుముందు ఏడాది ఈ సంఖ్య 85,711 నోట్లుగానే ఉంది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.100 నకిలీ నోట్లు 51,069ని గుర్తించి, పట్టుకున్నారు.

సజ్జల కుటుంబానికి ఊరట

ప్రజాశక్తి-అమరావతి

కడప జిల్లా, సీకేదిన్నె మండలంలో వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి సోదరుల కుటుంబ సభ్యుల భూమి 63.72 ఎకరాలను స్వాధీనం చేసుకుంటూ ఆ జిల్లా కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు స్టే విధించింది. కలెక్టర్ ఉత్తర్వులకు ముందున్న పరిస్థితిని కొనసాగించాలంది. యథాతథస్థితి (స్టేటస్ కో)ని కొనసాగించాలని జస్టిస్ నూనెపల్లి హరినాథ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సీకేదిన్నె మండల పరిధిలో పలు సర్వే నెంబర్లలోని 201.17 ఎకరాల భూమిలో అధికారులు జోక్యం చేసుకోకుండా ఉత్తర్వులివ్వాలంటూ సజ్జల సోదరుల కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించారు. 63.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంటూ కలెక్టర్ జారీ చేసిన ప్రొసీడింగ్స్ రద్దు చేయాలని కూడా కోరారు. సజ్జల దివాకర్‌రెడ్డి కుమారుడు సజ్జల సందీప్ రెడ్డి, భార్య భగీరథి, మరో సోదరుడు సజ్జల జనార్ధన్‌రెడ్డి, ఆయన భార్య విజయకుమారి, అల్లుడు వై.సత్య సందీప్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్షతో భూమిని స్వాధీనం చేసుకున్నారని పిటిషనర్, ఇప్పటికే భూముల్ని స్వాధీనం చేసుకున్నామని ప్రభుత్వం వాదించాయి. విచారణ వాయిదా పడింది.

2న ఉక్రెయిన్‌తో తదుపరి దఫా చర్చలు

- ప్రతిపాదించిన రష్యా

మాస్కో : ఉక్రెయిన్‌తో తదుపరి దఫా శాంతి చర్చలు జూన్ 2న ఇస్తాంబుల్‌లో జరుగుతాయని రష్యా ప్రతిపాదించింది. ఈ మేరకు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ ఒక ప్రకటన చేశారు. ఉక్రెయిన్‌తో తదుపరి చర్చలు వాటికన్ లేదా జెనీవా వేదికగా జరగవచ్చుంటూ వార్తలు వెలువడిన నేపథ్యంలో గతంలో చర్చలు జరిగిన ఇస్తాంబుల్‌కే రష్యా ప్రాధాన్యతనిచ్చింది. ఈ సందర్భంగా పుతిన్ సహాయకులు వ్లాదిమిర్ మెదిన్‌స్కీ నేతృత్వంలో రష్యా ప్రతినిధి బృందం, సమస్య పరిష్కారానికి సంబంధించిన మెమోరాండంను ఉక్రెయిన్‌కు అందించడానికి సిద్ధంగా వున్నట్లు స్థానిక మీడియా తెలిపింది. ఉద్రిక్తతలకు మూలాలను కనుగొని వాటిని పరిష్కరించుకోవడంపై తమ వైఖరిని వివరిస్తూ రష్యా ఈ మెమోరాండంను రూపొందించిందని లావ్‌రోవ్ తెలిపారు. ముందుగా అంగీకరించిన విధంగా రష్యా సకాలంలో సంబంధిత మెమోరాండాన్ని రూపొందించిందని, అందులో తమ వివరణ అంతా తెలియజేశామని చెప్పారు. ఇరు పక్షాలు వెయ్యి మంది యుద్ధ ఖైదీలను మార్పిడి చేసుకునేందుకు, కాల్పుల విరమణ కోసం తమ డిమాండ్లతో కూడిన మెమోరాండం సిద్ధం చేయడానికి అంగీకరించాయి.

'బాయ్‌కాట్ కాశ్మీర్'ను ఆపండి!

- కేంద్రానికి జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా వుందని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చెప్పారు. పహల్గాంలో కేబినెట్ సమావేశం నిర్వహించిన మరుసటి రోజు బుధవారం ఆయన మరో పర్యాటక ప్రాంతమైన గుల్మార్గ్‌లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. 'బాయ్‌కాట్ కాశ్మీర్' ప్రచారాన్ని నిలువరించడానికి కేంద్రం కూడా రంగంలోకి దిగాలని ఆయన కోరారు. పహల్గాం ఉగ్ర దాడిని కాశ్మీర్ ప్రజలు ముక్తకంఠంతో ఖండించారని, అయినా వారు శిక్షకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పహల్గాం ఉగ్రదాడితో భయపడిన ప్రజలు జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక ప్రాంతాలకు రావడానికి వెనుకాడుతుండడంతో పర్యాటకంపైనే ప్రధానంగా ఆధారపడిన ప్రజలకు జీవనోపాధి ఇబ్బందవుతోందని ఆయన అన్నారు. అందుకే ఇలాంటి దాడులు మరోసారి జరగబోవని రాష్ట్ర ప్రభుత్వం, రాజ్‌భవన్, కేంద్రం ఉమ్మడిగా ప్రజలకు హామీనివ్వాలని ఆయన కోరారు. పర్యాటకులకు జమ్ముకాశ్మీర్ రాష్ట్రం ఆతిథ్యమివ్వడానికి సిద్ధంగా వుందనే సందేశం ప్రజల్లోకి వెళ్లాలన్నారు. సమీక్షా సమావేశానంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పహల్గాం దాడి తర్వాత అంతా స్తంభించిందన్నారు. అందుకే తాము ఈ సమావేశాలు నిర్వహించామని, కనీసం ప్రచారం జరగాలన్న ప్రయత్నాలివని అబ్దుల్లా పేర్కొన్నారు.

నవతెలంగాణ ఎడిటర్‌గా రాంపల్లి రమేష్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నవతెలంగాణ దినపత్రిక నూతన సంపాదకుడిగా రాంపల్లి రమేష్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని మోటూరి హనుమంతరావు భవన్‌లో చీఫ్ జనరల్ మేనేజర్ పి ప్రభాకర్ అధ్యక్షతన పత్రిక విస్తృతస్థాయి సమావేశం గురువారం జరిగింది. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, మాజీ ఎడిటర్ ఆర్ సుధాభాస్కర్, జనరల్ మేనేజర్లు లింగారెడ్డి, రఘు, ఎ వెంకటేశ్, బుక్‌హౌజ్ ఎడిటర్ కె ఆనందాచారి, బోర్డు సభ్యులు వేణుమాదవ్, సలీమ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పత్రికకు సంపాదకుడిగా సేవలందించిన సుధాభాస్కర్ ఆరోగ్య కారణాల రీత్యా రిలీవ్ అవుతున్నారని చెప్పారు. ఆయన స్థానంలో ఇన్‌చార్జ్ ఎడిటర్‌గా ఉన్న రాంపల్లి రమేష్ నూతన ఎడిటర్‌గా నియమితులయ్యారని వివరించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నవతెలంగాణ ధృక్కోణంలో వార్తలు, కథనాలు పాఠకులకు అందించేందుకు ఐక్యంగా కృషి చేద్దామన్నారు. విలేకర్లు, సిబ్బంది అందరం కలిసికట్టుగా ఆ లక్ష్యాన్ని సాదిద్దామంటూ విజ్ఞప్తి చేశారు.

భారత ప్రభుత్వం
పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ
విజయవాడలోని ఉప కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయం, చెన్నై
గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ - 520010, ఆంధ్రప్రదేశ్.
ఇమెయిల్: iro.vijayawada-mefcc@gov.in
ప్రాంతీయ కార్యాలయం, చెన్నై

सत्यमेव जयते

Nature Protects if She is Protected

ఆన్‌లైన్ ప్రతిపాదన నం.: FP/AP/ROAD/446298/2023 తేదీ: 02/05/2025

ది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,
పర్యావరణం,అటవీ, సైన్స్ & టెక్నాలజీ శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గది సంఖ్య 268, 1వ అంతస్తు, 4వ బ్లాక్,
ఆంధ్రప్రదేశ్ సచివాలయం. వెలగపూడి, అమరావతి గుంటూరు జిల్లా-522503

విషయం: నంద్యాల్ జిల్లాలోని ప్రాజెక్ట్ టైగర్ అత్మకూర్ డివిజన్, రోల్లపాడు రేంజ్, రోల్లపాడు సెక్షన్, రోల్లపాడు బీట్ పరిధిలోని నందికోట్కూర్ మండలం, దామగట్ల గ్రామంలో, సర్వే నంబర్ 332 & 333 లోని 2.09 హెక్టార్ల అటవీ (RSR ప్రకారం రిజర్వ్ ఫారెస్ట్ గా వర్గీకరించబడిన భూమి) భూమిని NHAI, PIU కర్నూలు ప్రాజెక్ట్ డైరెక్టర్ కు ప్రాయోజితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో NH(O) క్రింద హైబ్రిడ్ అన్యుటీ మోడ్ పై అమలు చేయబడు కర్నూలు (ప్రస్తుతం NH-40 కిమీ 5.400 / డిజైన్ కిమీ 0.000) నుండి మండ్లెం (ప్రస్తుతం కిమీ 38.000 / డిజైన్ కిమీ 30.600) (PKG-1) వరకు పేవ్డ్ షోల్డర్స్ తో కూడిన 4-లేన్ రహదారిగా 30.600 కిమీ పొడవు రహదారి పునరుద్ధరణ మరియు అప్‌గ్రేడేషన్ కొరకు రూపొందించబడిన మళ్లింపు ప్రతిపాదన

సర్/మేడమ్,

వన్ (సంరక్షణ్ మరియు సంవర్ధన్) అధినియమం, 1980 లోని విభాగం '2' ప్రకారం ముందస్తు అనుమతి కోరుతూ FP/AP/ROAD/446298/2023 సంఖ్య గల 26-01-2024 న అందబడిన ఆన్‌లైన్ ప్రతిపాదన ఆధారంగా సూచిస్తున్నాను. ఈ ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ద్వారా 15/08/2024 న ఆన్‌లైన్‌లో "సూత్రప్రాయ" (స్టేజ్-I) అనుమతి మంజూరైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 17/04/2025 న "సూత్రప్రాయ" అనుమతిలో పేర్కొన్న షరతులకు అనుగుణంగా అనుసరణ నివేదిక సమర్పించి, చివరి అనుమతి మంజూరు చేయమని అభ్యర్థించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 17/04/2025 తేదీన ఆన్‌లైన్‌లో సమర్పించిన అనుసరణ నివేదికను జాగ్రత్తగా పరిగణనలోకి తీసుకున్న తరువాత, వన్ (సంరక్షణ్ మరియు సంవర్ధన్) అధినియమం, 1980 లోని విభాగం '2' కింద "చివరి అనుమతిని" మంజూరు చేయమని నేను సూచించబడ్డాను. ఈ అనుమతి నంద్యాల్ జిల్లాలోని ప్రాజెక్ట్ టైగర్ అత్మకూర్ డివిజన్, రోల్లపాడు రేంజ్, రోల్లపాడు సెక్షన్, రోల్లపాడు బీట్ పరిధిలోని నందికోట్కూర్ మండలం, దామగట్ల గ్రామంలో, సర్వే నంబర్ 332 & 333 లోని 2.09 హెక్టార్ల అటవీ (RSR ప్రకారం రిజర్వ్ ఫారెస్ట్ గా వర్గీకరించబడిన భూమి) భూమిని NHAI, PIU కర్నూలు ప్రాజెక్ట్ డైరెక్టర్ కు ప్రాయోజితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో NH(O) క్రింద హైబ్రిడ్ అన్యుటీ మోడ్ పై అమలు చేయబడు కర్నూలు (ప్రస్తుతం NH-40 కిమీ 5.400 / డిజైన్ కిమీ 0.000) నుండి మండ్లెం (ప్రస్తుతం కిమీ 38.000 / డిజైన్ కిమీ 30.600) (PKG-1) వరకు పేవ్డ్ షోల్డర్స్ తో కూడిన 4-లేన్ రహదారిగా 30.600 కిమీ పొడవు రహదారి పునరుద్ధరణ మరియు అప్‌గ్రేడేషన్ కొరకు మళ్లింపు ప్రతిపాదన ఈ క్రింది షరతులకు లోబడి మంజూరు చేయబడింది:

సాధారణ షరతులు

క్ర.సం	షరతులు
1.1	మళ్లించిన అటవీ భూమి యొక్క చట్టపరమైన స్థితి మారరాదు.
1.2	ప్రస్తుత నిబంధనల ప్రకారం నికర ప్రస్తుత విలువను (NPV) అప్పటికి అమలులో ఉన్న రేటుతో చెల్లించే సమయంలో, వినియోగదారు సంస్థ అవసరమైతే భారత సుప్రీంకోర్టు తుదినిర్ణయం ప్రకారం తదనుగుణమై నిర్ణయించిన రేటు వద్ద అదనపు NPV మొత్తాన్ని చెల్లించేందుకు అంగీకార పత్రాన్ని సమర్పించాలి.
1.3	అటవీ భూమిలో లేబర్ క్యాంపు ఏర్పాటు చేయరాదు
1.4	సమీపంలోని అటవీ ప్రాంతాలపై ఎటువంటి నష్టం మరియు ఒత్తిడిని నివారించడానికి, సైట్‌లో పనిచేసే కార్మికులు మరియు సిబ్బందికి వినియోగదారు సంస్థ ఇంధనాలను అందించాలి.
1.5	అటవీ భూమిని ప్రతిపాదనలో పేర్కొన్నది కాకుండా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదు
1.6	కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా ప్రతిపాదన యొక్క లేఅవుట్ ప్లాన్ మార్చరాదు.
1.7	మళ్లించడానికి ప్రతిపాదించబడిన అటవీ భూమిని ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా ఏ ఇతర ఏజెన్సీకి, శాఖకు లేదా వ్యక్తికి బదిలీ చేయరాదు.
1.8	ప్రక్కనే ఉన్న వృక్షజాలం మరియు జంతుజాలానికి ఎటువంటి నష్టం జరగరాదు
1.9	ప్రాజెక్ట్ పనిని అమలు చేయడానికి నిర్మాణ సామగ్రిని రవాణా చేయడానికి అటవీ ప్రాంతం లోపల అదనపు లేదా కొత్త మార్గాలు నిర్మించరాదు.
1.10	ప్రాజెక్ట్ కోసం వినియోగించబడిన మొత్తం అటవీ ప్రాంతం 2.09 హెక్టార్లకు మించకూడదు.
1.11	సంబంధిత డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, పరిసర ప్రాంతంలోని అడవిపై ఎటువంటి దుష్ప్రభావం చూపకుండా పర్యవేక్షించి అవసరమైన ఉపశమన చర్యలు తీసుకుంటారు.
1.12	వినియోగదారు సంస్థ ప్రతి సంవత్సరం మార్చి చివరి నాటికి పైన పేర్కొన్న షరతులకు సంబంధించి వార్షిక స్వీయ-సమ్మతి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ప్రాంతీయ కార్యాలయానికి సమర్పించాలి.
1.13	వినియోగదారు సంస్థ ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన అన్ని చట్టాలు, నియమాలు, నిబంధనలు, మార్గదర్శకాలు, గౌరవనీయమైన కోర్ట్ ఆర్డర్ (లు) మరియు NGT ఆర్డర్ (ల) యొక్క అన్ని నిబంధనలకు లోబడి ఉండాలి, ఏదైనా ఉంటే, ప్రస్తుతానికి అమలులో ఉంది.
1.14	అటవీ హక్కుల చట్టం, 2006 ప్రకారం వాన్ (సంరక్షణ్ మరియు సంవర్ధన్) అధినియం, 1980 కింద జారీ చేయబడిన నియమాలు/మార్గదర్శకాల ప్రకారం కట్టుబడి ఉండాల్సిన షరతులు ఖచ్చితంగా పాటించవలెను .
1.15	రక్షణ మరియు అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు నిర్దేశించే ఏదైనా ఇతర షరతులను పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ అటవీ మరియు వన్యప్రాణుల సంరక్షణ.
1.16	ఈ షరతుల్లో దేనినైనా ఉల్లంఘిస్తే వాన్ (సంరక్షన్ ఏవం సంవర్దన్) అధినియం, 1980 ఉల్లంఘనగా పరిగణించబడుతుంది మరియు సంబంధిత చట్టం, నియమాలు మరియు మార్గదర్శకాల ప్రకారం సూచించిన విధంగా చర్య తీసుకోబడుతుంది.

ప్రామాణిక షరతులు

క్ర.సం	షరతులు
2.1	వినియోగదారు సంస్థ వాలును స్థిరంగా ఉంచడానికి అవసరాన్ని బట్టి రిటైనింగ్ వాల్స్, బ్రెస్ట్ వాల్స్ మరియు డ్రైనేజీని అందిస్తుంది.
2.2	రోడ్డు వెడల్పు వెలుపల ఓవర్ బర్డెన్ వేయకూడదు. భూమి కోతలలో ఉత్పన్నమయ్యే చెత్తను నిర్దేశించిన డంపింగ్ ప్రదేశాలలో పారవేస్తారు మరియు ఎట్టి పరిస్థితుల్లోనూ బురద/శిధిలాలు కొండ వాలులపైకి వెళ్లడానికి అనుమతించబడవు.
2.3	IRC స్పెసిఫికేషన్ ప్రకారం, 7-10 సంవత్సరాల నిర్వహణతో, ప్రాజెక్ట్ వ్యయంతో రోడ్డుకు ఇరువైపులా మరియు మధ్య అంచున స్ట్రిప్ ప్లాంటేషన్‌ను పెంచడానికి వినియోగదారు ఏజెన్సీ ఏర్పాట్లు చేస్తుంది. IRC-SP-21-2009 (ల్యాండ్‌స్కేపింగ్ & చెట్ల పెంపకంపై మార్గదర్శకాలు) ప్రకారం, చివరి క్లియరెన్స్‌కు ముందు రహదారికి ఇరువైపులా, తాజా 2-3 వరుసల పొడవైన భ్రమణ స్వదేశీ చెట్లను అందించే డిజైన్‌ను వినియోగదారు ఏజెన్సీ సమర్పించాలి.
2.4	వినియోగదారు సంస్థ రాష్ట్ర అటవీ శాఖతో సంప్రదించి ప్రాజెక్ట్ వ్యయంతో సమగ్ర నేల సంరక్షణ చర్యలను చేపడుతుంది.

నిర్దిష్ట షరతులు

క్ర.సం	షరతులు
3.1	పథకం ప్రకారం ముస్లమడుగు సెక్షన్‌లోని ఆత్మకూర్ రేంజ్, ఆత్మకూర్ రేంజ్‌లోని గుమ్మడాపురం బీట్‌కు చెందిన గువ్వలకుంట్ల - బి ఆర్ఎఫ్‌లోని కాంప్ నెం 828లో గుర్తించబడిన క్షీణించిన అటవీ భూమిలో 4.18 హెక్టార్లలో (గుర్తించిన 5.03 హెక్టార్లలో) నష్టపరిహార అడవుల పెంపకాన్ని (సిఎ) పెంచాలి. రాష్ట్ర అటవీ శాఖ ద్వారా. రాష్ట్ర అటవీ శాఖ ప్రతిపాదించిన విధంగా CA పథకం అమలు ఖర్చు వినియోగదారు ఏజెన్సీ నుండి గ్రహించబడుతుంది.

యువర్స్ ఫెయిత్ ఫుల్లీ
బాలాజీ కరి
అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ (సెంట్రల్), IRO

LAURUS Labs
Chemistry for Better Living

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్
CIN: L24239AP2005PLC047518
రిజిష్టర్డు ఆఫీసు: లారస్ ఎన్‌క్లేవ్, ప్లాట్ ఆఫీసు 01, ఇ, బోనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా-531021 ఆంధ్రప్రదేశ్.
కార్పొరేట్ ఆఫీసు: 2వ అంతస్తు, సెరీన్ చాంబర్స్, రోడ్ నెం.7, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ.
ఫోన్: +91 40 3980 4333; **ఫ్యాక్స్:** +91 40 3980 4320
ఇమెయిల్: secretarial@lauruslabs.com; **వెబ్‌సైట్:** www.lauruslabs.com

ప్రకటన

కంపెనీల చట్టం, 2013 మరియు దాని కింద రూపొందించిన నియమాల ప్రకారం, కంపెనీలు తమ వార్షిక సర్వసభ్య సమావేశాలను (ఏజిఎంలు) వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి) లేదా ఇతర ఆడియో విజువల్ మాధ్యమాల (ఓఏవిఎం) ద్వారా నిర్వహించుకోవడానికి మరియు ఏజిఎం నోటీసు మరియు వార్షిక నివేదికను ఎలక్ట్రానిక్‌గా పంపడానికి వీలు కల్పిస్తూ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఏ) మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) జారీ చేసిన సర్క్యులర్‌లతో చదువుతూ, కంపెనీ యొక్క 20వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) గురువారం జూన్ 26, 2025 మ.03.00 గంటలకు ఎంసిఏ మరియు సెబీ యొక్క సర్క్యులర్‌లకు అనుగుణంగా వీసి ద్వారా జరగనుందని ఇందుమూలంగా **ప్రకటన** ఇవ్వబడింది.

పైన పేర్కొన్న ఏజిఎం కోసం, ఎంసిఏ మరియు సెబీ యొక్క సర్క్యులర్‌ల ప్రకారం ఏజిఎం నోటీసు మరియు వార్షిక నివేదిక వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద నమోదు చేసుకున్న సభ్యుల ఇ-మెయిల్ అడ్రస్‌లకు ఎలక్ట్రానిక్‌గా పంపబడతాయి.

ఈ విషయంలో, అన్ని కమ్యూనికేషన్ల కోసం ఇ-మెయిల్ ఐడిలు వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్లతో నమోదు చేయబడని సభ్యులు వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్లతో వారి ఇ-మెయిల్ ఐడిలను నమోదు చేసుకోవాలని ఇందుమూలంగా అభ్యర్థించడమైనది.

ఏజిఎం నోటీసు మరియు వార్షిక నివేదిక కంపెనీ వెబ్‌సైట్: www.lauruslabs.com లో కూడా అందుబాటులో ఉంటాయి మరియు వీటిని స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్స్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్: www.bseindia.com మరియు www.nseindia.com నుండి కూడా పొందవచ్చును.

కంపెనీ సమావేశపు సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యంతో పాటు ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని కూడా అందిస్తోంది. వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్లతో తమ ఇ-మెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకోని సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా లేదా సమావేశపు సమయంలో అందించిన ఇ-ఓటింగ్ సౌకర్యం ద్వారా కూడా ఓటు వేయవచ్చు మరియు సమావేశపు సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ కోసం వివరణాత్మక విధానం ఏజిఎం నోటీసులో ఇవ్వబడును.

డివిడెండ్లు:

డివిడెండ్ మొత్తాన్ని వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో వారి బ్యాంక్ ఖాతాలకు నేరుగా స్వీకరించడానికి వాటాదారులు తమ బ్యాంక్ ఖాతా వివరాలను నమోదు చేసుకోవాలని / నవీకరించాలని కూడా అభ్యర్థించడమైనది.

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ తరపున
సం/-
జి.వెంకటేశ్వర్ రెడ్డి
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: మే 29, 2025

NBHC
Adding Value to Commodities

బహిరంగ ప్రకటన

మా క్లయింట్స్, అసోసియేట్స్ & స్టాక్‌హోల్డర్స్ మరియు సర్వజనులతో మా ఇటీవలి సమాచారంకు కొనసాగింపులో, ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది ఏమనగా, 2022లో 203, ఆకృతి స్టార్,ఎంఐడిసి సెంట్రల్ రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400 093 వద్ద ఉన్న చోటు నుండి, మా హెడ్ ఆఫీసు: 5వ అంతస్తు, రిచా 9, ప్లాట్ నం.56, రోడ్ నం.17, ఎంఐడిసి, అంధేరి (ఈస్ట్), ముంబయి-400 093 వద్దకు మార్చబడినది.

అన్ని సంప్రదింపులు సదరు చిరునామా వద్ద కొనసాగుతాయి. ఈ అప్‌డేట్ పై మీరు దృష్టిపెట్టినందుకు మేము అభినందిస్తున్నాము.
నేషనల్ బల్క్ హ్యాండ్లింగ్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎన్‌బిహెచ్‌సి)
Email: info@nbhcindia.com |
Tel: 022 4510 1000

కడపలో మహానాడు చివరి రోజు

నాగలి చిహ్నంతో చంద్రబాబు

బహిరంగ సభకు హాజరైన కార్యకర్తలు, నాయకులు

యువత కేరింతలు

సైకిల్‌పై తరలి వచ్చిన యువకులు

ప్రసంగిస్తున్న లోకేష్

చంద్రబాబు, అశోక్ గజపతిరాజు అభివాదం

రైతును అభినందిస్తూ...

పసుపు సైకిల్‌తో కార్యకర్తలు

ఎన్‌టిఆర్‌కు నివాళి

లోకేష్‌తో దేవినేని ఉమ, నాయకులు..

సభలో మాట్లాడుతున్న అనిత

చంద్రబాబు, లోకేష్ సమాలోచన

గోరంట్ల బుచ్చియ్య చౌదరి ప్రసంగం

లోకేష్‌తో జెసి ప్రభాకర్ రెడ్డి

లోకేష్‌తో అచ్చెన్నాయుడు, పెమ్మసాని ముచ్చట్లు

బస్సెక్కిన యువకులు

పోలీసుల తీరు సమాజానికే ప్రమాదకరం

- బాధితులకు పలువురు పరామర్శ
- హైకోర్టు సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేయాలి : కెవిపిఎస్
- సిఐలను వారంలోగా సస్పెండ్ చేయకుంటే చలో తెనాలి : మాజీ ఎంపి హర్షకుమార్

ప్రజాశక్తి - తెనాలి, మంగళగిరి (గుంటూరు జిల్లా), ఒంగోలు సిటీ

గంజాయి మామూళ్ల కోసం దళిత, మైనారిటీ యువకులపై పోలీసులు అత్యంత కిరాతకంగా వ్యవహరించారని, ఈ ఘాతుకానికి పాల్పడిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్, దళిత, పౌరహక్కుల నేతలు డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా తెనాలి, మంగళగిరిలో బాధితుల కుటుంబాలను ఆయా సంఘాల నేతలు గురువారం పరామర్శించారు. మంగళగిరి పట్టణంలోని టిప్పర్ల బజార్‌లో షేక్ బాబూలాల్ కుటుంబాన్ని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బారావు పరామర్శించి మాట్లాడారు. తెనాలి ఐతానగర్‌లో జరిగిన ఘటనను హైకోర్టు సుమోటాగా తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఏ కేసులోనైనా నిందితులకు శిక్షలు అమలు చేసే అధికారం కోర్టు పరిధిలో అంశమని, దానిని ఉల్లంఘించి పోలీసులు లాఠీలతో నిందితులపై దాడి చేయడం మానవ హక్కుల ఉల్లంఘనేనని తెలిపారు. ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. తెనాలిలో బాధిత కుటుంబాలను అమలాపురం మాజీ ఎంపి హర్షకుమార్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్ పరామర్శించి మాట్లాడారు. నడిరోడ్డుపై టూ టౌన్ సిఐ రాముల నాయక్, త్రీ టౌన్ సిఐ ఎస్ సురేష్‌బాబు అత్యంత పాశవికంగా దళిత యువకులపై లాఠీలతో దాడి చేయడం దేశం యావత్తూ చూసిందన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, వారం రోజుల్లోగా చర్యలు తీసుకోకుంటే 'చలో తెనాలి'కి పిలుపునిస్తామని ప్రకటించారు. హైకోర్టు న్యాయవాది భీమారావు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమన్నారాయణ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ ఘటన వెనుక బలమైన కారణాలు ఉన్నాయని, వాటన్నిటిని సమీక్షించి బాధితులకు న్యాయం జరిగేలా వ్యవహరిస్తామని తెలిపారు.

మంగళగిరిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న అండ్ర మాల్యాద్రి

పోలీసుల దాష్టీకాన్ని నిరసిస్తూ దళిత సంఘాల ధర్నా

తెనాలిలో ఖాకీల దాష్టీకాన్ని నిరసిస్తూ ప్రకాశం జిల్లా ఒంగోలులోని ప్రకాశం భవన్ వద్ద దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి నాయకులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ.. దళిత యువకులను నడిరోడ్డుపై అత్యంత పాశవికంగా హింసించిన పోలీసులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి.. అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న అఘాయిత్యాలపై టిడిపి కూటమి ప్రభుత్వం స్పందించడంలేదన్నారు. దళిత యువకులను తీవ్రంగా కొట్టిన పోలీసులను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో కెవిపిఎస్, ఎంఆర్‌పిఎస్, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

'గద్దర్' అవార్డులు ప్రకటన

తెలంగాణ ప్రభుత్వం గురువారం 'గద్దర్' అవార్డులను ప్రకటించింది. 'పుష్ప2' సినిమాలో నటించిన అల్లు అర్జున్ ఉత్తమ కథానాయకుడిగా, '35 చిన్న కథ కాదు' సినిమాకు గాను నివేధా థామస్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. ఇక ప్రథమ ఉత్తమ చిత్రంగా 'కల్కి', రెండో ఉత్తమ చిత్రంగా 'పొట్టేల్', మూడవ ఉత్తమ చిత్రంగా 'లక్కీ భాస్కర్' ఎంపికయ్యాయి. ఉత్తమ దర్శకుడిగా నాగ్ అశ్విన్ (కల్కి), ఉత్తమ సహాయ నటులుగా ఎస్‌జె సూర్య, శరణ్య ప్రదీప్, ఉత్తమ కమెడియన్లుగా వెన్నెల కిశోర్, సత్య ఎంపికయ్యారు. జ్యూరీ విభాగంలో దుల్కర్ సల్మాన్, అనన్య నాగళ్ల అవార్డు అందుకోనున్నారు.

ఆగస్టు 27న 'మాస్ జాతర'



రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. తాజాగా నిర్మాతలు చిత్ర విడుదల తేదీని ప్రకటించారు. ఈ చిత్రం వినాయక చవితి కానుకగా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విధు అయ్యన్న కెమెరామ్యాన్‌గా వ్యవహరిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా ఉన్నారు.

ఎనిమిదేళ్ల తర్వాత ఫైనల్‌కు బెంగళూరు

- హడలెత్తించిన హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ
- క్వాలిఫయర్-1లో పంజాబ్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపు

ఛండీగఢ్: నిర్ణయాత్మక క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. తొలుత హేజిల్‌వుడ్(3/21), యశ్ దయాల్(2/26), భువనేశ్వర్(1/17)కి తోడు స్పిన్నర్ సుయాశ్ శర్మ(3/17) రాణించడంతో పంజాబ్ కింగ్స్‌ను కేవలం 101 పరుగులకే ఆలౌట్ చేసిన బెంగ ళూరు.. ఆ లక్ష్యాన్ని 10ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 106పరుగులు చేసి ఘన విజయం సాధించింది. సాల్ట్(56నాటౌట్) అర్ధసెంచరీకి తోడు కోహ్లి(12), అగర్వాల్(19), పటీధర్(15నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సుయాశ్ శర్మకు దక్కింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్‌పై బెంగళూరు బౌలర్లు సంపూర్ణ ఆధిపత్యం చెలాయించారు. దాంతో, ఈ సీజన్‌లో రెచ్చిపోయి ఆడుతున్న పంజాబ్ హిట్టర్లు వరసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఈ సీజన్ భీకర ఫామ్‌లో ఉన్న పంజాబ్ ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య(5)ను ఔట్ చేసిన యశ్ దయాల్ ఆర్సీబీకి తొలి బ్రేకిచ్చాడు. ఆ తర్వాత డేంజరస్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్(18)ను భువనేశ్వర్ పెవిలియన్ పంపాడు. ఆ షాక్ నుంచి తేరు కునేలోపే హేజిల్‌వుడ్ తన పేస్ పవర్ చూపిస్తూ.. శ్రేయస్ అయ్యర్(2)ను ఔట్ చేశాడు. అంతే.. 30 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయిన వేళ.. జోష్ ఇంగ్లిస్(0) ధనాధన్ ఆడే ప్రయత్నం చేశాడు. కానీ, హేజిల్‌వుడ్ అతడిని ఊరించే బంతితో పెవిలియన్ పంపాడు. దీంతో పవర్ ప్లే 6ఓవర్లు ముగిసేసరికి పంజాబ్ కింగ్స్ 4 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. 50కే ఐదు వికెట్లు పడిన పంజాబ్‌ను మార్కస్ స్టోయినిస్ (26).. ఆఖర్లో అజ్మతుల్లా ఒమర్జాయ్(18) ఆదుకున్నారు.

ఐపిఎల్ ఎలిమినేటర్‌లో నేడు
గుజరాత్ జెయింట్స్ x ముంబయి ఇండియన్స్
వేదిక: ఛండీగఢ్; రాత్రి 7.30గం॥లకు

స్కోర్‌బోర్డు...

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: ప్రియాన్ష్ ఆర్యా (సి)కృనాల్ (బి)యశ్ దయాల్ 7, ప్రభ్‌సిమ్రన్ (సి)జితేశ్ శర్మ (బి)భువనేశ్వర్ 18, ఇంగ్లిస్ (సి)భువనేశ్వర్ (బి)హేజిల్ వుడ్ 4, శ్రేయస్ అయ్యర్ (సి)జితేశ్ శర్మ (బి)హేజిల్‌వుడ్ 2, యథేరా (బి)యశ్ దయాల్ 8, స్టొయినీస్ (బి)సుయాశ్ శర్మ 26, శశాంక్ సింగ్ (బి)సుయాశ్ శర్మ 3, ముషీర్ ఖాన్ (ఎల్‌బి)సుయాశ్ శర్మ 0, అజ్మతుల్లా (సి)జితేశ్ శర్మ (బి)హేజిల్‌వుడ్ 18, హర్‌ప్రీత్ బ్రార్ (బి)రొమారియో షెఫర్డ్ 4, జేమీసన్ (నాటౌట్) 0, అదనం 11. (14.1ఓవర్లలో ఆలౌట్) 101 పరుగులు. **వికెట్ల పతనం:** 1/9, 2/27, 3/30, 4/38, 5/50, 6/60, 7/60, 8/78, 9/97, 10/101 **బౌలింగ్:** భువనేశ్వర్ 2-0-17-1, యశ్ దయాల్ 4-0-26-2, హేజిల్‌వుడ్ 3.1-0-21-3, సుయాశ్ 3-0-17-3, కృనాల్ 1-0-10-0, షెఫర్డ్ 1-0-5-1.

బెంగళూరు ఇన్నింగ్స్: సాల్ట్ (నాటౌట్) 56, కోహ్లి (సి)ఇంగ్లిస్ (బి)జేమీసన్ 12, మయాంక్ అగర్వాల్ (సి)శ్రేయస్ (బి)ముషీర్ ఖాన్ 19, రజత్ పటీధర్ (నాటౌట్) 13, అదనం 4. (10 ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 106పరుగులు. **వికెట్ల పతనం:** 1/30, 2/84 **బౌలింగ్:** ఆర్ష్‌దీప్ 2-0-20-0, జేమీసన్ 3-1-27-1, అజ్మతుల్లా 1-0-10-0, హర్‌ప్రీత్ 2-0-18-0, ముషీర్ 2-0-27-1.

100మీ. హార్డిల్స్‌లో జ్యోతి యర్రాజికి పసిడి

- మహిళల 4×400మీ. రిలే, అవినాశ్ సెబ్లేకు కూడా..

గుమీ(దక్షిణకొరియా): ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్స్‌లో భారత అథ్లెట్లు మూడోరోజు పతకాల పంట పండించారు. ఏకంగా మూడు స్వర్ణాలతో సహా మరో రెండేసి రజత, కాంస్యాలను చేజిక్కించుకున్నారు. 100మీ. హార్డిల్స్ విభాగంలో జ్యోతి యర్రాజి 12.96సెకన్లలో గమ్యానికి చేరి కొత్త మీట్ రికార్డు నెలకొల్పి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. 3వేల మీ. స్టీపుల్ ఛేస్‌లో అవినాశ్ సెబ్లే స్వర్ణం సాధించి 36ఏళ్ల తర్వాత ఈ విభాగంలో భారత్‌కు బంగారు పతకాన్ని అందించాడు. అలాగే మహిళల 4×400మీ. రిలే బృందం జిస్నా, రుతుల్, కుంజ, శుభలతో కూడిన భారతజట్టు 3నిమిషాల 34:18సెకన్లలో గమ్యానికి చేరి బంగారు పతకాన్ని చేజక్కించుకున్నారు. అంతకుముందు పురుషుల 4×400 మీ. రిలే జట్టు రజత పతకం సాధించగా.. లాంగ్ జంప్‌లో అన్రిచ్ సాజన్ (6.33 మీ.), షైలీ సింగ్(6.30మీ.) రజత, కాంస్య పతకం సాధించాడు. ఇక 10వేల మీ. రిలే పరుగులో డైసే విజేత నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకోగా..

ప్రవీణ్ చిత్ర వేల్ ట్రిపుల్ జంప్‌లో 16.90 మీ. దూకి భారత్‌కు మరో రజతం అందించాడు.

జ్యోతికి సిఎం అభినందనలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

26వ ఆసియా అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో స్వర్ణం గెలిచిన మహిళా హార్డిలర్ జ్యోతి యర్రాజికి సిఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భవిష్యత్తులో ఆమె రాష్ట్రం గర్వపడేలా విజయాలు కొనసాగించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

మూడోరౌండ్‌కు సిన్నర్, జ్వెరేవ్

- డి-మినార్, రుబ్లేవ్, మెన్సిక్ ఔట్..

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో సంచనాలు నమోదయ్యాయి. టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్, 3వ సీడ్ జ్వెరేవ్ మూడోరౌండ్‌లోకి దూసుకెళ్లగా.. 9వ సీడ్ డి-మినార్(ఆస్ట్రేలియా), 19వ సీడ్ మెన్సిక్(చెక్), 26వ సీడ్ డావిడోరిచ్(స్పెయిన్) రెండోరౌండ్ దాటలేకపోయారు. సిన్నర్ 6-3, 6-0, 6-4తో ఫ్రాన్స్‌కు చెందిన గ్యాస్కెట్‌ను చిత్తుచేయగా.. జ్వెరేవ్ 3-6తో తొలిసెట్ కోల్పోయినా.. ఆ తర్వాత 6-1, 6-2, 6-3తో డి-జంగ్(నెదర్లాండ్స్)పై మిగిలిన మూడు సెట్లను చేజిక్కించుకొని మూడోరౌండ్‌కు చేరాడు. ఇక డి-మినార్(ఆస్ట్రేలియా) 6-2, 6-2, 4-6, 3-6, 2-6తో బబ్లిక్(కజకిస్తాన్) చేతిలో, మెన్సిక్ 6-2, 6-1, 4-6, 3-6, 3-6తో రోఛా(పోర్చుగల్) చేతిలో పోరాడి ఓడారు. ఇక 26వ సీడ్ డావిడోవిచ్(స్పెయిన్) 2-6, 6-3, 1-6, 2-6తో అన్‌సీడెడ్ లెహెక్కా(చెక్) చేతిలో పరాజయాన్ని చవిచూశాడు. ఇక 14వ సీడ్ ఫీల్స్(ఫ్రాన్స్) 7-6(7-3), 7-6(7-4), 2-6, 0-6, 6-4తో మునార్(స్పెయిన్)పై చెమటోడ్చి విజయం సాధించాడు.

గాఫ్, పెగూలా జోరు...

మహిళల సింగిల్స్‌లో అమెరికా సంచలనాలు, 2వ సీడ్ కోకా గాఫ్, 3వ సీడ్ పెగూలా ప్రత్యర్థులపై సునాయాసంగా గెలిచారు. గాఫ్ 6-2, 6-4తో వాలెంటోవా(చెక్)పై, పెగూలా 6-3, 7-6(7-3)తో ఎ.లీ సహచర క్రీడాకారిణిపై గెలిచి మూడోరౌండ్‌కు చేరారు. 15వ సీడ్ క్రేజికోవా 0-6, 3-6తో కుడ్మెంటోవా(రష్యా) చేతిలో ఓటమిపాలైంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68